RNI.No.TELTEL/2000/00272

ASHISH MEDIA SERVICES (AMS)
You can download news from our 'AMS News Agency'
Logon to our website and registar.
www.ashishmediaservices.blogspot.com
Contant No. :9247698676

Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

రిపోర్టర్లు కావలెను...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.
- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్
సెల్: 9247698676

సంపుటి : 28 || సంచిక :90 || హైదరాబాద్ || బుధవారం, మే 07, 2025 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12

# రైట్.. రైట్

- తెలంగాణలో ఆర్టీసీ సమ్మె వాయిదా..
- ఆర్టీసీ జేఏసీతో ప్రభుత్వ చర్చలు సఫలం
- సమ్మెను తాత్కాలికంగా మాత్రమే వాయిదా వేస్తున్నాం
- సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్‌లో సమ్మె చేయక తప్పదు
- ఆర్టీసీ కార్మికులంతా సమన్వయంగా ఉండాలి
- మరోసారి సమ్మె చేయడానికి సిద్ధంగా ఉండాలి



హైదరాబాద్

తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె విరమించారు. ప్రభుత్వ ప్రతినిధులతో జరిపిన చర్చలతో వారు సంతృప్తి చెందారు. సమ్మె యోచన విరమించుకుంటున్నట్లుగా ప్రకటించారు. ఇతర ఉద్యోగులు కూడా ప్రభుత్వంపై సమరమేనని ప్రకటించడంతో వారితో చర్చలు జరిపేందుకు ముగ్గురు ఐఏఎస్ అధికారులతో ఓ కమిటీని నిమించారు.ఆర్టీసీ ఉద్యోగులు ఏడో తేదీ నుంచి అంటే బుధవారం నుచి సమ్మెకు వెళ్లాలన అనుకున్నారు. తేదీ దగ్గర పడటంతో ప్రభుత్వం వారి డిమాండ్లకు ఏ మాత్రం సానుకూలంగా వ్యవహరించకపోగా కఠినంగా వ్యవహరించింది. తెలంగాణ ఆర్టీసీ జేఏసీతో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. మే7వ తేదీ, బుధవారం ఆర్టీసీ జేఏసీ సమ్మెకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం వారితో చర్చలు జరిపింది. ఈ మేరకు జరిపిన చర్చలు సఫలం కావడంతో ఆర్టీసీ జేఏసీ.. తమ సమ్మెను వాయిదా వేసుకుంది. సమ్మెను తాత్కాలికంగా మాత్రమే వాయిదా వేస్తున్నామని ఆర్టీసీ జేఏసీ ప్రకటించింది. సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్‌లో సమ్మె చేయక తప్పదని హెచ్చరించింది. సమ్మెను తాత్కాలికంగా మాత్రమే వాయిదా వేస్తున్నామని, ఆర్టీసీ కార్మికులంతా సమన్వయంగా

## రోడ్డు ప్రమాద బాధితులకు కేంద్రం కొత్త పథకం



- రూ.1.5 లక్షల వరకూ ఉచిత వైద్యం
- దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స పథకాన్ని ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ
- బాధితుడు ప్రమాదం జరిగిన తేదీ నుంచి ఏడు రోజుల వరకు ఏదైనా గుర్తింపు పొందిన ఆసుపత్రిలో గరిష్ఠంగా రూ.1.5 లక్షల వరకు నగదు రహిత చికిత్స పొందవచ్చు.
- ఈ పథకానికి 'క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ ఆఫ్ రోడ్ యాక్సిడెంట్ విక్టిమ్స్ స్కీం-2025' గా కేంద్ర ప్రభుత్వం నామకరణం

## సోలార్ విద్యుత్ మాకు కుదించకండి



- కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషితో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- సోలార్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం సహకరించాలి
- గతంలో కుదుర్చుకున్న 4వేల మెగావాట్ల విద్యుత్ ఒప్పందాన్ని కొనసాగించాలని



## పాత బంకర్లను పునురుద్ధరిస్తున్న ఇండియన్ ఆర్మీ

- పాక్ ఉగ్రవాదులను వెంటాడి వేటాడుతామంటూ భారత్ భీషణ ప్రతిజ్ఞ చేయడంతో యుద్ధ మేఘాలు
- అంతర్జాతీయ సరిహద్దుల వెంబడి దశాబ్దాల నాటి పాత బంకర్లను పునరుద్ధరించే పనులను ఇండియన్ ఆర్మీ చేపట్టింది
- కంచుకోట లాంటి ఈ బంకర్లను 1965, 1971 యుద్ధ సమయాల్లో ఆర్మీ వినియోగంలోకి తెచ్చింది.



## అందుకే కశ్మీర్ ట్రిప్‌ను ప్రధాని మోదీ రద్దు చేసుకున్నారు

- ఉగ్రదాడులు జరిగే ప్రమాదం ఉందని ఇంటెలిజెన్స్ సమాచారం ఇచ్చినా, పెహల్గామ్‌లో ఎందుకు అదనపు భద్రతను పెంచలేదు
- దాడులు చేసే అవకాశం ఉన్నట్లు ఇంటెలిజెన్స్ శాఖ నివేదిక ఇవ్వడం వల్లే ప్రధాని మోదీ తన పర్యటన రద్దు
- పెహల్గామ్ దాడి ఘటనలో ప్రజలు ప్రాణాలు కోల్పోయారు
- కాంగ్రెస పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే

## సీఎం రేవంత్‌రెడ్డి మాటలతో తెలంగాణ పరువు పోయింది



- తెలంగాణ రాష్ట్రం దివాలా తీసిందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం సిగ్గు చేటు
- కాంగ్రెస్ మీద ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది
- భవిష్యత్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు భయపడుతున్నారు
- కేంద్రమంత్రి, కరీంనగర్ బీజేపీ ఎంపీ బండి సంజయ్ కుమార్

రాజన్న సిరిసిల్ల

సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్రమంత్రి, కరీంనగర్ బీజేపీ ఎంపీ బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్ చేశారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో బండి సంజయ్ పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం దివాలా తీసిందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం సిగ్గు చేటన్నారు. కాంగ్రెస్ మీద ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని అన్నారు. ప్రభుత్వం చివరి దాక ఉంటుందా అని ప్రజల్లో చర్చ మొదలైందని బండి సంజయ్ కుమార్ చెప్పారు. భవిష్యత్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

## హైదరాబాద్‌లో 439 ఎకరాల్లో కొత్త ఐటీ పార్క్

- ఏ ప్రాంతంలో వస్తుందో తెలుసా?
- గోపన్‌పల్లిలోని 439.15 ఎకరాల భూములపై ప్రభుత్వానికి సమాచారం
- ప్రతిపాదిత ఐటీపార్క్‌కు గోపన్‌పల్లి-తెల్లాపూర్ అవుటర్ రింగ్ రోడ్డు, గోపన్‌పల్లి విప్రో సంస్థ, తెల్లాపూర్‌లు సమాన దూరంలో ఉన్నాయి
- అమెరికన్ కాన్సులేట్ కార్యాలయం ప్రారంభమవుతుంది
- ఈ రెండు కారణాలతో ఈ భూములు తెరపైకి వచ్చాయి



హైదరాబాద్

హైదరాబాద్ ఐటీ కారిడార్‌లో కొత్తగా ఐటీ పార్క్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. కంచ గచ్చిబౌలి భూములకు రెండు కిలోమీటర్ల దూరంలో అమెరికన్? కాన్సులేట్‌కు సమీపంలో నిర్మించాలని ఉన్నతాధికారులు కొద్దినెలల క్రితం నిర్ణయించారు. గోపన్‌పల్లి తండా పరిసరాల్లోని సర్కారీ, ప్రైవేటు, నిషేధిత జాబితాల్లోని భూముల వివరాలను పంపాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. దీంతో శేరిలింగంపల్లి మండల తహసీల్దారును ఆదేశించగా ఆయన ఆ వివరాలను మార్చి నెలలో సమర్పించారు. హైదరాబాద్ గోపన్‌పల్లిలోని సర్వే నంబర్లు 127 నుంచి 173 వరకు ఉన్న భూములు, 263 నుంచి 286 వరకు ఉన్న 439.15 ఎకరాల భూముల .



## నేడు కేంద్ర కేబినేట్ కీలక సమావేశం

- ఆ సమావేశంలో సరిహద్దుల్లో భద్రతా పరిస్థితులతో పాటు పలు విషయాలపై చర్చించనున్నారు
- ఇప్పటికే జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో ప్రధాని మోదీ 48 గంటల్లోనే రెండుసార్లు భేటీ అయిన విషయం తెలిసిందే.
- ఈ కేబినేట్ మీటింగ్‌పై అందరిలో ఆసక్తి

## యుద్ధానికి సిద్ధమా?

- భారత్, పాకిస్థాన్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్త వాతావరణం
- ఈ రెండు దేశాల మధ్య యుద్ధం తప్పదనే వార్తలు వైరల్
- యుద్ధం చేయాలంటే భారీగా నిధులు కలిగి ఉండాలి
- అది కూడా బిలియన్లు, ట్రిలియన్లలో నగదు ఉండాలి
- ఈ యుద్ధం తర్వాత ఏ దేశమైనా మళ్లీ తిరిగి కోలుకోవాలంటే చాలా ఏళ్లు పడుతుంది.



# సంపాదకీయం

## యుద్ధాల నుండి అభివృద్ధికి..

వియత్నాం పేరు వినగానే, ఒక గొప్ప పోరాట చరిత్ర మన కళ్ల ముందు మెదులుతుంది. ప్రపంచంలో ఎన్నో యుద్ధాలు చూసిన, ఎంతో సహనాన్ని, త్యాగాన్ని నిలబెట్టుకున్న దేశం వియత్నాం. ఇటీవలే హోచిమిన్ సిటీలో జరిగిన వియత్నాం పునరేకీకరణ యాభయ్యవ వార్షికోత్సవ కార్యక్రమానికి వియత్నాం ప్రభుత్వ ఆహ్వానంపై హాజరై వచ్చాను. అక్కడి అనుభవాలు, చరిత్ర, ప్రజల చైతన్యం నన్ను ఎంతో ప్రభావితం చేశాయి. వియత్నాం కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి థులామ్ ను మన భారతీయ సంప్రదాయం ప్రకారం సత్కరించే అవకాశం కలిగింది. వలసల నుండి విజయవంతమైన ప్రజా పాలన దిశగా.. వియత్నాం చరిత్ర అనేది వలస పాలనలపై తిరుగుబాటు, స్వతంత్ర ఉద్యమాల విజయం, ప్రజా కేంద్రిత పాలన వికాసాన్ని చూపిస్తుంది. ఫ్రెంచ్ వలస పాలన నుంచి విముక్తి పొందిన తర్వాత కొరియా, అమెరికాలతో మానవ చరిత్రలో అత్యంత ఘోరమైన యుద్ధాలను ఎదుర్కొంది. అమెరికాతో యుద్ధంలో 30 లక్షల మంది చనిపోయారు. 20 లక్షల మంది గాయపడ్డారు. మూడు లక్షల మంది కనిపించకుండా పోయారు. అధునాతన యుద్ధ సామాగ్రి వున్న అమెరికాతో తలపడి 59 వేల మంది అమెరికన్ సైనికులను హతమార్చింది. ఇది వారి పోరాట శక్తికి నిదర్శనం. హోచిమిన్ సిటీలోనికు కు చి జిల్లాలో, సుమారు 250 కిలోమీటర్లకు పైగా విస్తరించిన భూగర్భ సొరంగాలు మానవ శక్తి ఎంత దృఢంగా ఉండగలదో చూపిస్తున్నాయి. ఇవి గెరిల్లా యుద్ధ కేంద్రాలుగా, ఆయుధ నిల్వలుగా, ఆసుపత్రులుగా, వంట గదులుగా, పొలిటికల్ మీటింగ్ రూం లాగా యుద్ధ కాలంలో ఉపయోగించేవారు. 1940లో మొదట ఫ్రెంచ్ వలస పాలనకు ప్రతిఘటనగా తవ్విన టన్నెళ్లు, అమెరికాతో యుద్ధంలో మరింతగా పెంచి ఉపయోగించారు. యుద్ధాలే కాదు, రసాయనాల పీడ కూడా యుద్ధంలో అమెరికా 'ఏజెంట్ ఆరంజ్' లాంటి రసాయనాలు వాడి వియత్నాంను గెలవాలనుకుంది. అయినా వియత్నాం వీరులు వాటిని ఎదుర్కొన్నారు. వీటి వల్ల 30 లక్షల మిలియన్ల మంది ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడింది. క్యాన్సర్, జనన లోపాలు, శారీరక వైకల్యాలు యుద్ధం ముగిసిన తర్వాత పుట్టిన తరాలపై కూడా ప్రభావం చూపించాయి. 1986లో ప్రారంభించిన "డోయ్ మోయ్" ఆర్థిక సంస్కరణల ద్వారా, వియత్నాం కేంద్ర ప్రణాళిక విధానాల నుంచి మార్కెట్ ఆధారిత విధానాల వైపు సాగింది. అయితే, ప్రజల అవసరాలే కేంద్రబిందువుగా కొనసాగాయి. ఫలితంగా పేదరికం 70 శాతం నుంచి 1.9 శాతానికి తగ్గింది. విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంలో వియత్నాం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం కొత్త పుంతలు తొక్కి విజయవంతం కాగలిగింది. 1975 యుద్ధం తర్వాత వియత్నాం తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంది. 1980 నాటికి 70 శాతం ప్రజలు పేదరికంలో జీవించేవారు. అటువంటి పరిస్థితిలో 1986లో 'డోరు మోరు' పేరుతో వియత్నాం కమ్యూనిస్టు పార్టీ ఆర్థిక సంస్కరణలు ప్రారంభించింది. ఫలితంగా పేదరికం 70 శాతం నుంచి 1.9 శాతానికి తగ్గింది. విదేశీ పెట్టుబడులకు అవకాశాలు ఇచ్చినప్పటికీ ప్రజల ప్రయోజనాలే కేంద్రంగా ఉంటున్నాయి. 1990 తర్వాత వియత్నాం జిడిపి ఏటా 6 శాతానికి పైగా పెరుగుతూనే ఉంది. 2024లో వియత్నాం జిడిపి 476.3 బిలియన్ డాలర్లుగా నమోదైంది. ఇది 2023లోని 5.05 శాతం వృద్ధితో పోలిస్తే 7.09 శాతం వృద్ధిని సూచిస్తుంది. ఎగుమతులు 14.3 శాతం పెరిగి 405.53 బిలియన్ డాలర్లకు చేరాయి, ఇది దేశ ఆర్థిక వృద్ధికి ముఖ్య కారణం. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 9.4 శాతం పెరిగి 25.35 బిలియన్ డాలర్లకు చేరాయి. ఇది దేశ ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేసింది. ఇదంతా కమ్యూనిస్టు పాలనలో వియత్నాం సాధించిన అభివృద్ధి. వియత్నాంలో సైన్యానికి, యువతకు ప్రాధ్యాన్యత ఇస్తున్నట్లు కనబడింది. అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన ఉత్తర, దక్షిణ వియత్నాంల ఏకీకరణ యాభయ్యవ వార్షికోత్సవంలో ఆర్మీ మేజర్ జనరల్ చాన్ నాక్ థు, యువత తరఫున ఒక యువతి మాట్లాడారు. వియత్నాం విజయం సైనిక పరమైనదేగాక, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా విజయవంతమైన ప్రయోగం. ప్రజల చిత్తశుద్ధి, నాయకత్వ నిబద్ధత, గణనీయమైన యువత పాత్ర, భాగస్వామ్య పాలన వంటి అంశాలు, భారత్ వంటి దేశాలు నేర్చుకోవాల్సిన అంశాలు. పారదర్శకతతో కూడిన కమ్యూనిజం ప్రజల మద్దతుతో ఎలా విజయవంతం అవుతుందనడానికి వియత్నాం ఉదాహరణ. అంతిమంగా చెప్పాల్సిందేమంటే విజయం అనేది సాధన కాదు, అది ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవడమే. ఈ ఉత్సవాలకు స్పెయిన్ నుండి వచ్చిన మహిళా ప్రతినిధి నా పక్కనే కూర్చుని వున్నపుడు 'ఇక్కడ ప్రతిపక్షం లేకుండా ప్రజల అసంతృప్తి వంటివి ఎలా ఉండవా?' అన్న చర్చ వచ్చింది. దానికి ఆమె తానే సమాధానమిస్తూ, 'ప్రజలను పాలనలో భాగస్వాములుగా చేసి వారికి అవసరమైనవి సమకూర్చగలిగితే వారిలో అసంతృప్తికి చోటుండదు. బహుళ పార్టీ వ్యవస్థతో వాళ్లకు పనీ లేదు' అని పేర్కొన్నారు. ఇది వియత్నాం విజయ రహస్యానికి అద్భుతమైన వ్యాఖ్యానం.

# క్రీడలతో మానసిక చురుకుదనం..

మెదడు చురుకుగా పని చేయడానికి శారీరక ఆరోగ్యమే పునాది. శారీరక ఆరోగ్య సిద్ధికి ఏకైక మార్గం మైదాన క్రీడలు లేదా అథ్లెటిక్స్ క్రీడలు మాత్రమే అని తెలుసుకోవాలి. అందువల్లనే "సౌండ్ మైండ్ ఇన్ సౌండ్ బాడీ" అనే నినాదం వింటున్నాం. పాఠశాల స్థాయి నుండి విశ్వవిద్యాలయ స్థాయి వరకు విద్యార్థినీవిద్యార్థులు, యువత దృష్టిని క్రీడల వైపు ఆకర్షించడంతో పాటు అత్యున్నత ప్రతిభ కనబర్చిన అథ్లెట్లను సన్మానించడం, అథ్లెటిక్ పోటీలు నిర్వహించం, అవగాహన పర్చడం లాంటి కార్యక్రమాల నిర్వహణకు ప్రతి ఏటా 07 మే రోజున "ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవం" నిర్వహించడం ఆనవాయితీగా మారింది. 1996లో ఇంటర్నేషనల్ అమాచూర్ అథ్లెటిక్ ఫెడరేషన్ ప్రారంభించిన ప్రపంచ అథ్లెటిక్స్ దినం వేదికగా పిల్లలు, యువతను క్రీడామైదానాల వైపు ఆకర్షించడమే ప్రధాన ధ్యేయంగా నేటికీ కొనసాగుతున్నది. చురుకైన మెదడుతో విద్యలో ఉన్నతి, మైదాన క్రీడలతో శారీరక ఆరోగ్యం కలుగుతుందని తెలుసుకొని నేటి పిల్లలు, యువత విద్య–అథ్లెటిక్స్‌ను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగితే పరిపూర్ణ వ్యక్తిత్వం కలిగిన రేపటి పౌరులుగా నిలబడతారు. అథ్లెటిక్స్ క్రీడల్లో పరుగు, నడక, ఎగరడం, దునకడం, విసరడం, ఈదడం ఆధారిత పలు క్రీడలు వస్తాయి. అథ్లెటిక్స్‌లో పాల్గొనే పిల్లలు, యువ క్రీడాకారులకు దేహదారుఢ్యం, శారీరక చురుకుదనం, శరీర అవయవాల సమన్వయం, జట్టు స్ఫూర్తి, టీమ్ స్పిరిట్, గెలుపోటములను సమానంగా తీసుకునే తత్వం, సోదరభావం, వ్యక్తిత్వ వికాసం, సామాజిక గుర్తింపు, సోషల్ స్కిల్స్, ఉద్యోగ ఉపాధుల కల్పన, ఆత్మవిశ్వాసం పెరగడం, ధైర్యంగా జీవితాన్ని విజయం వైపు నడవడం లాంటి అనేక ప్రయోజనాలు కలుగుతాయి. క్రీడలకు దేశ సరిహద్దులు, భాషాబేధాలు, జాతి మత లింగ వివక్షలు లాంటివి ఉండవు. అథ్లెటిక్స్ ఓ విశ్వ భాష. ఇవి సరిహద్దులను చెరిపేస్తాయి. అందరికీ ఏకం చేస్తాయి. ప్రపంచ శాంతికి ఊతం ఇస్తాయి. పోటీతత్వాన్ని పెంచుతాయి. నిజాయితీగా ప్రవర్తించడం, ఓటమిని నవ్వుతూ ఒప్పుకోవడం, రేపటి గెలుపుకు పట్టుదల పెంచుకోవడం క్రీడాకారులకే స్వంతం. క్రీడల ద్వారా క్రమశిక్షణ, పట్టుదల, విపరీత పరిస్థితులను తట్టుకునే సామర్థ్యం లాంటి అతి ముఖ్యమైన వ్యక్తిగత ఎదుగుదలకు సంబంధించిన ప్రయోజనాలు కలుగుతాయని తల్లితండ్రులు గమనించాలి.

2025 ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవ శుభవేళ తల్లితండ్రులు, విద్యాలయ యాజమాన్యాలు కొన్ని కఠిన నిర్ణయాలను తీసుకొని అమలుకు నడుం బిగిద్దాం. నేటి అత్యాధునిక డిజిటల్ ఏఐ యుగపు పిల్లలు, యువత అంతా కలిసి ఐక్యతతో మార్కులు, ర్యాంకులు, వీడియో గేమ్స్, స్మార్ట్‌ఫోన్ మాధ్యమాల వెంట పరుగెత్తుతూనే ఉన్నారు. అమ్మనాన్నలతోనే మాట్లాడే కాసింత సమయం దొరకనంత బిజీగా ఉన్న పిల్లలకు మైదాన క్రీడల గూర్చి ఆలోచించే క్షణం తీరిక దొరకడం లేదు. ప్రేమగా అయ్యవ్వ వడ్డించిన భోజనాన్ని కడుపు నిండా తినడం, ఫ్యాన్ల కింద కాలం గడపడం, శారీరక కదలికలకు ఆస్కారం ఇవ్వకపోవడం, స్థూలకాయులుగా కుటుంబాలకు, దేశానికి భారం కావడం జరుగుతోంది. మన పిల్లలు మైదాన క్రీడల్లో పాల్గొనే విధంగా వారిని ప్రోత్సహిద్దాం. విద్యాలయాల్లో క్రీడా మైదానాలు పిల్లలతో కలకలలాడాలి. సరైన మైదానాలు లేని పాఠశాలలకు అనుమతులు ఇవ్వకూడదు. పాఠ్య ప్రణాళికలో క్రీడలకు ప్రాధాన్యం పెంచాలి. తూతూ మంత్రంగా కొన్ని యాజమాన్యాలు పిఈటిలను నియమించి చేతులు దులుపుకుంటూ, వారిని ఇతర విధులకు వాడుకోవడం ఆక్షేపణీయం. ప్రపంచ అథ్లెటిక్స్ దినం వేదికగా క్రీడా పోటీలు, అథ్లెట్లను సన్మానించడం, మారథాన్స్, ర్యాలీలు, ట్రాక్ అండ్ ఫీల్డ్ పోటీలు, అవగాహన కార్యక్రమాలు, సామాజిక మాధ్యమ ప్రచారాలు లాంటి పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోంది. శరీర కదలికలే రేపటి ఆరోగ్య గుళికలు. క్రీడలకు దూరమైంతే బరువెక్కి దేశానికే భారం అవుతాం. కాలంతో పాటు వేగంగా కదులుదాం, అనుకున్న లక్ష్యాలను సునాయాసంగా ఛేదిద్దాం.

# బ్రిటిషర్లకి విప్లవ బాణం అల్లూరి

విప్లవ వీరుడు అల్లూరి సీతా రామరాజు గురించి తెలియని వారుండరు. మన్యం ప్రజల కోసం అలుపెరగని పోరాటం చేసి, వారి కోసం ప్రాణ త్యాగం చేసిన అమరుడైన అల్లూరి, అక్కడి ప్రజలకు దైవ సమానుడై, భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడుగా, మన్యం వీరుడుగా, అగ్గి పిడుగుగా ప్రసిద్ధి గాంచిన పోరాట యోధుడు సీతారామరాజు. మన్యం ప్రజల హక్కుల కోసం, స్వాతంత్ర్యం కోసం పోరాడి 27 ఏళ్ల చిన్న వయసులోనే ప్రాణ త్యాగం చేసిన విప్లవ జ్యోతి అల్లూరి. ఆయన ఒక మహోజ్వల శక్తి. ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు. కేవలం 27 ఏళ్ళ వయసులోనే నిరక్షరా స్యులు, నిరుపేదలు, అమాయకులు అయిన అనుచరు లతో, చాలా పరిమిత వనరులతో బ్రిటీషు సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొన్నాడు. రెండేళ్ల పాటు బ్రిటిషర్లకు కంటిమీద కునుకులేకుండా చేసిన సీతారామరాజు.. తనను నమ్ముకు న్న ప్రజల కోసం ప్రాణత్యాగం చేశాడు. సీతారామరాజు జన్మదినం 1897 జూలై 4.. హేవళంబి నామ సంవత్సరం, ఆషాఢ మాసం, శుద్ధ పంచమి – 23 ఘడియల 30 విఘడియలు. (సాయంకాల 4 గంటలకు) మఖా నక్షత్రయుక్త వృశ్చిక లగ్నం. వారి స్వగ్రామం ఇప్పటి పశ్చిమ గోదావరి జిల్లాలోని మోగల్లు ,అయినా విజయనగరం దగ్గరి పాండ్రంగిలో తాతగారైన (మాతామహుడు) మందలపాటి శ్రీరామరాజు ఇంట రాజు జన్మించాడు. అయితే పెరిగింది మాత్రం పశ్చిమ గోదావరి జిల్లా మోగల్లులో. రామరాజు తండ్రి వెంకట రామరాజు, తల్లి సూర్యనారాయణమ్మ. 9వ తరగతి వరకు చదివిన అల్లూరి.. సంస్కృతం, జోతిష్యశాస్త్రం, జాతక శాస్త్రం, విలువిద్య, గుర్రపు స్వారీలో ప్రావీణ్యం పొందారు. 1917లో విశాఖపట్నం జిల్లా క్రిష్ణదేవీపేట ద్వారా మన్యంలోకి అడుగుపెట్టారు. రాజు కుటుంబం 1918 వరకు తునిలోనే ఉంది. ఆ కాలంలోనే చుట్టుపక్కలగల కొండలు, అడవులలో తిరుగుతూ, గిరిజనుల జీవన విధానాన్ని గమనిస్తూ ఉండేవాడు. ధారకొండ, కృష్ణదేవీ పేట మొదలైన ప్రాంతాలు ఈ సమయంలో చూసాడు. వత్స వాయి నీలాద్రిరాజు వద్ద జ్యోతి ష్యం, వాస్తు శాస్త్రం, హఠ యోగం, కవిత్వం నేర్చుకున్నాడు. సూరి అబ్బయ్యశాస్త్రి వద్ద సంస్కృతం, ఆయుర్వేదం నేర్చుకున్నాడు. మన్యం ప్రజల దీన స్థితిగతులను పరిశీలించి, బ్రిటిష్ అధికారుల నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా విప్లవానికి సిద్ధం కావాలని మన్యం ప్రజలను పురిగొల్పాడు. చిన్నప్పటినుండి సీతారామరాజులో దైవ భక్తి, నాయకత్వ లక్షణాలు, దాన గుణం అధికంగా ఉండేవి. నిత్యం దైవ పూజ చేసేవాడు. తుని సమీపంలో పెదతల్లి ఉన్న గోపాల పట్టణంలో సీతమ్మ కొండపై రామలింగేశ్వరాలయంలో కొంత కాలం తపస్సు చేశాడు. 1916 ఏప్రిల్ 26 న ఉత్తర భారతదేశ యాత్రకు బయలు దేరాడు. బెంగాలులో సురేంద్రనాథ బెనర్జీ వద్ద అతిథిగా కొన్నాళ్ళు ఉన్నాడు. తరువాత లక్నోలో జరిగిన కాంగ్రెసు మహాసభకు హాజరయ్యాడు. కాశీలో కొంతకాలం ఉండి సంస్కృత భాషను అధ్యయనం చేశాడు. ఈ యాత్రలో ఇంకా బరోడా, ఉజ్జయిని, అమృత్ సర్, హరిద్వార్, బదరీనాథ్, బ్రహ్మకపాలం మొదలైన ప్రదేశాలు చూసాడు. బ్రహ్మ కపాలంలో సన్యాసదీక్ష స్వీకరించి, యోగిగా తిరిగి వచ్చాడు. ఈ యాత్రలో అనేక భాషలు, విద్యలు కూడా అభ్యసించాడు. గృహవైద్య గ్రంథము, అశ్వ శాస్త్రము, గజ శాస్త్రము, మంత్ర పుష్పమాల, రసాయన ప్రక్రియలు వంటి విషయాల గ్రంథాలను స్వయంగా వ్రాసుకొని భద్రపరచు కొన్నాడు. అనేక యుద్ధ విద్యల్లోను, ఆయుర్వేద వైద్య విద్యలోను ప్రావీణ్యుడవటం చేత త్వరలోనే రాజు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు ఆరాధ్యుడయ్యాడు. మన్యం ప్రజల కష్టాలను నివారించడానికి ప్రయత్నించేవాడు. ముహూర్తాలు పెట్టడం, రక్షరేకులు కట్టడం, మూలికా వైద్యం, చిట్కా వైద్యం, రామాయణ భారత భాగవత కథలు వినిపించడం చేసేవాడు. భక్తి చూపేవారు. 1918 ప్రాంతంలో కొంగసింగిలో ఒక మోదుగ చెట్టు క్రింద మండల దీక్ష నిర్వహించాడు. ఇతనికి అతీంద్రియ శక్తులున్నాయని ప్రజలు భావించేవారు. బ్రిటిష్ ప్రభుత్వం మన్యం ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేసింది. ఆ రోజుల్లో ఏజన్సీ ప్రాంతంలోని ప్రజలు తెల్లదొరల చేతిలో అనేక దురాగతాలకు, దోపిడీలకు, అన్యాయాలకు గురయ్యేవారు. శ్రమదోపిడి, ఆస్తుల దోపిడి, స్త్రీల మానహరణం సర్వసాధారణంగా జరుగుతూ ఉండేవి. మన్యంలో గిరిజనుల జీవితం దుర్భరంగా ఉండేది. పోడు వ్యవసాయం చేసుకుంటూ, అటవీ ఉత్పత్తులను సేకరించి వాటిని అమ్ముకుని జీవించే వారిపై బ్రిటీషువారు ఘోరమైన దురాగతాలు చేసేవారు. రక్షిత అటవీప్రాంతం పేరుతో పోడు కొరకు చెట్లను కొట్టడాన్ని నిషేధించింది ప్రభుత్వం. గిరిజనులకు జీవనాధారం లేకుండా చేసింది. అటవీ ఉత్పత్తుల సేకరణలో కూడా అడ్డంకులు సృష్టించింది. మన్యం వాసుల కష్టాలను కడతేర్చటానికి, తెల్లదొరల దోపిడీని ఎదుర్కో వడానికి గిరిజనులకు అండగా నిలిచి పోరాటానికి సిద్ధ మైనాడు. చుట్టుపక్కల 30, 40 గ్రామాల ప్రజలకు రాజు నాయకుడయ్యాడు. గంటందొర, మల్లుదొర, మొట్టడం వీరయ్యదొర, కంకిపాటి ఎండు పడాలు, సంకోజి ముక్కడు, వేగిరాజు సత్యనారాయణ రాజు (అగ్గిరాజు), గోకిరి ఎర్రేసు, బొంకుల మోదిగాడు వంటి సాహస వీరులు 150 మంది దాకా ఆయన అజమాయిషీలో తయార య్యారట. పోలీసు స్టేషన్లపై దాడి చేసి ఆయుధాలు ఎత్తుకెళ్ళడంతో విప్లవం ప్రారంభమైంది. 1922 ఆగస్టు 19న మహారుద్రాభిషేకం చేసి చింతపల్లి పోలీసు దోపిడీకి నిశ్చయించుకొన్నారు. ఆగష్టు 22న మన్యం విప్లవం ఆరంభమైంది. చింతపల్లి, కృష్ణదేవు పేట, రాజవొమ్మంగి, అడ్డతీగల, రంపచోడవరం, తదితర పోలీస్ స్టేషన్ లను ముట్టడించి ఆయుధాలను తీసుకెళ్లారు. ప్రభుత్వం ప్రజలను పెడుతున్న కష్టాలను చూడలేని రాజు ప్రాణ త్యాగానికి సిద్ధపడ్డారు. 1924 మే 7న కొయ్యూరు గ్రామ సమీపంలో ఒక ఏటి వద్ద కూర్చొని, ఒక పశువుల కాపరి ద్వారా తనున్న చోటును పోలీసులకు కబురు పంపాడట. ఏటి ఒడ్డున స్నానం చేస్తూ ఉండగా పోలీసులు చుట్టుముట్టి రాజును బంధించారు. కొయ్యూరులో విడిది చేసి ఉన్న మేజర్ గుడాల్ వద్ద రాజును హాజరు పరిచారు. బందీగా ఉన్న అల్లూరి సీతారామ రాజును (ఒక చెట్టుకు కట్టివేసి) ఏ విచారణ లేకుండా గుడాల్ కాల్చి చంపాడు. తల్లికి కూడా రాజు మరణ వార్తను తెలియజేయలేదు. మే 8 న రాజు దేహాన్ని ఫొటో తీయించిన తరువాత దహనం చేసారు. అతని చితా భస్మాన్ని సమీపంలో ఉన్న వరాహ నదిలో కలిపారు. ఆ విధంగా కేవలం 27 ఏళ్ళ వయసులోనే అల్లూరి సీతారామరాజు అమరవీరు డయ్యాడు. రామరాజు చనిపోయే ముందు రూథర్ ఫర్డ్ తో సాగిన సంభాషణ ఆయన వ్యక్తిత్వానికి దర్పణం పడుతుంది... నీలాంటి వీరుడు మా దేశంలో పుట్టి ఉంటే అని రూథర్‌ఫర్డ్ అన్న సందర్భంలో...."రూథర్‌ఫర్డ్.. పొరపాటున కూడా అలా ఊహించవద్దు. ఇది నా మాతృభూమి. ఇక్కడి మట్టి పవిత్రం, నీరు పవిత్రం, గాలి పవిత్రం. నదులు, కొండలు సమస్తం పవిత్రం. ఈ జన్మకే కాదు.. వేయి జన్మలకైనా ఈ పుణ్యభూమిలోనే పుడతాను. నా ప్రజల సముచ్ఛ రణకే పాటుపడతాను". స్వరాజ్యం ఒకరిస్తే పుచ్చుకునే బిచ్చం కాదు. పోరాడి గెలుచుకునే హక్కు. రక్తమాంసాలు దారబోసి రక్షించుకోవాల్సిన వరం. నేను కోరేది సంపన్నులు, మేధావులు అనుభవించే స్వరాజ్యం కాదు. అట్టడుగున ఉన్న మనిషి కూడా స్వేచ్ఛా వాయువులు పీల్చే స్వరాజ్యం. ఎక్కడ భయానికి చావులేదో, ఎక్కడ ప్రతి మనిషి తల ఎత్తుకొని తిరగగలడో, ఎక్కడ ఒకరి కష్టాన్ని మరొకరు కొల్లగొట్టరో, ఏది ద్వేష అసూయలకు అతీతమైన సంఘమో అలాంటి సంఘాన్ని రామరాజ్యాన్ని నేను కోరు తున్నాను. నీ దుష్ట రాజ్యం నా జాతిని సర్వనాశనం చేసింది. ఆ కన్నీటి ప్రవాహాల్లో కరిగిన ఈ గుండె కరడుకట్టింది. మీ పాలనపై పగబట్టింది. రేగిన ఈ అగ్ని జ్వాల చల్లారదు. మీ అధికారం అంతమ య్యేంతవరకు, ఆఖరి తలప్రాణి ఈ గడ్డ వదలి పారిపోయేంత వరకు ఈ నిప్పుటేరులే, ఈ రక్త వర్షాలే, ఈ జీవన మరణ పోరాటమే..ఒక్క సీతారామరాజు చనిపోతే లక్షలాది సీతారామరాజులు ఉద్భవిస్తారు. ఒక్కొక్కడు ఒక్కొక్క విప్లవ వీరుడై విజృంభించి బ్రిటిష్ సామ్రాజ్యపు పునాదులు పెళ్లగిస్తారు. సీతారామరాజు ఒక వ్యక్తి కాదు.. సమూహశక్తి, సంగ్రామ భేరి, స్వాతంత్ర్య నినాదం.

# మనసు కవి ఆత్రేయ

1921 మే 7 న శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని సూళ్ళూరుపేట మండలంలో గల మంగళంపాడు గ్రామంలో ఆత్రేయ జన్మించారు. తండ్రి కృష్ణమాచార్యులు. తల్లి సీతమ్మ. చిన్నప్పటినుండి నాటకంలోని పద్యాలను రాగ యుక్తంగా చదివేవారు. సమాజంలో మధ్య తరగతి కుటుంబ సమస్యలను తీసుకుని మనోహరమైన నాటకాలుగా మలిచారు. 'ప్రవర్తన', 'ఎన్.జి.వో' నాటకాలు ఆంధ్ర నాటక కళా పరిషత్ అవార్డులను గెలుచు కున్నాయి. విశేషంగా రాష్ట్ర వ్యాప్తంగా వందల సంఖ్యలో ప్రదర్శనలు జరిగాయి. అలాగే 'కప్పలు' బాగా ప్రాచుర్యం పొందిన నాటకం. రాయలసీమ క్షామ పరిస్థితులను వివరించే 'మాయ' నాటకం, స్వాతంత్ర్యా నంతరం దేశంలో చెలరేగిన హిందూ ముస్లిం హింసాకండను 'ఈనాడు' అనే మూడంకాల నాటకం, విశ్వశాంతిని కాంక్షించే 'విశ్వశాంతి' నాటకాన్ని రచించారు. విశ్వశాంతి నాటకానికి కూడా రాష్ట్ర స్థాయి బహుమతి లభించింది. 'సామ్రాట్ అశోక', 'గౌతమ బుద్ధ', 'భయం' నాటకాలు కూడా వ్రాసారు. ఆత్రేయ పలు చలన చిత్రాలకు సంభాషణలు, పాటలు రాశారు. ఆయన పాటలలో ఎక్కువగా మనసుకు సంబంధించిన ప్రస్తావన ఉండటం వలన అతను మనసు కవి, మన సుకవి అయ్యారు. దీక్ష (1950) చిత్రానికి తొలిసారి గీత రచన, అదే సంవత్సరంలో విడుదలైన సంసారం చిత్రానికి తొలిసారి కథా రచన చేసారు. వాగ్దానం (1961) చిత్రాన్ని నిర్మించి, దర్శకత్వం కూడా చేసాడు. చిన్ని చిన్ని పదాలతో స్పష్టమైన భావాన్ని పలికించడంలో ఆత్రేయ ఘనాపాఠి. తెలుగు పాటను ఆస్వాదించే అందరి మనసులను దోచుకున్న ఈ మనసు కవి 1989, సెప్టెంబర్ 13 న ఈ లోకాన్ని వదిలి పోయారు. ఆత్రేయ తాత్విక ధోరణితో రాసిన సంభాషణలు జీవిత తత్వాన్ని గుట్టు విప్పుతాయి. జీవితాన్ని కాచి వడబోసిన నగ్నసత్యాలు. ప్రతి వ్యక్తి జీవితానికి మార్గ దర్శకాలు. "వెలుగు నీడలు" చిత్రంలో ఇటువంటి ఓ అద్భుత సంభాషణ తనదైన శైలిలో రాసి ఓ సన్నివేశానికి ఆత్రేయ జీవం పోసారు. సెంటిమెంటల్ అనే పదానికి భావగర్భితమైన, కరుణ రసముగల, శృంగార భావములుగల అర్థాలు న్నాయి. సినిమా పరిభాషలో సెంటిమెంటల్ డైలాగ్స్ అంటే పరస్పర ప్రేమను రాగాలను, ఆత్మీయానుబంధాలతో, కరుణ రస భరితంగా ఒకరికొకరు సంభాషించు కోవడం. సెంటిమెంటల్ డైలాగ్స్ రాయడంలో ఆత్రేయది అందెవేసిన చెయ్యి. ఆత్రేయకు లేడీస్ సెంటిమెంట్లు లేక పోయినా లేడీస్ సెంటిమెంట్ డైలాగ్స్ బాగా రాస్తారని చెప్పుకుంటారు. ఆత్రేయ గొప్ప వేదాంతి. ప్రతి విషయాన్ని వాస్తవిక దృష్టితో ఆలోచించి సంభాషణలను సమకూర్చాడు. "వేదాంతం, వైరాగ్యం ఒంట పడితే చాలా ప్రమాదం. వాటి జోలికిపోకుండా ఉంటే చాలా మంచిది. అవి మనిషిలోని కార్య దీక్షను, గట్టి విశ్వాసాలను దెబ్బతీస్తాయి" అని ఆత్రేయ అనే వారు. శృంగార రసం శృతి మించితే అశ్లీలం అవుతుంది. ఇటువంటి కొన్ని సన్నివేశాలకు రచయిత పచ్చిగా రాయక తప్పదు. నేను రాయను అని మడికట్టుకు కూర్చుంటే సినీ రచయితగా చిత్ర పరిశ్రమలో ఏ రచయితా నిలబడ లేడు. ఈ కారణమే ఆత్రేయను బూత్రేయ అని కూడా పేరు మూట గట్టుకునేలా చేసింది. 'దీక్ష' (1950) చిత్రానికి తొలిసారి అతను పాటలు రాశారు. "పోరా బాబు పో.." అంటూ సాగే పాట ప్రేక్షకులను, సినీ మేకర్స్‌ని బాగా ఆకట్టు కోవడం ఆత్రేయ పాటల్లోని మాధుర్యం ఏంటో సినిమా పరిశ్రమకు తెలిసింది. అదే ఏడాదిలో విడుదలైన 'సంసారం' చిత్రానికి తొలిసారి కథా రచన కూడా చేశారు. దీంతో దర్శక, నిర్మాతలంతా ఆత్రేయతో పాటలు రాయించేం దుకు క్యూ కట్టారు. 'అర్థాంగి' చిత్రంలో 'రాక రాక వచ్చావు చందమామా..', 'తోడి కోడళ్ళు' చిత్రంలో 'కారులో షికారుకెళ్లి...', 'శ్రీ వెంకటేశ్వర మహాత్మ్యం'లో 'శేషశైలవాసా శ్రీ వెంకటేషా...', 'మంచి మనసులు'ల్లో 'శిలలపై శిల్పాలు చెక్కినారు...', 'మూగ మనసులు' చిత్రంలో 'ముద్ద బంతి పువ్వులో...' 'డాక్టర్ చక్రవర్తి'లో 'నీవులేక వీణ ...', 'అంతస్తులు'లో 'తెల్ల చీర కట్టుకున్నది ఎవరి కోసము...', 'ప్రేమ్‌నగర్'లో 'నేను పుట్టాను ఈ లోకం మెచ్చింది. నేను ఏడ్చాను ఈ లోకం నవ్వింది. నేను నవ్వాను ఈ లోకం ఏడ్చింది...', 'మరోచరిత్ర'లో 'ఏ తీగ పువ్వునో ఏ కొమ్మ తేటినో...', 'ఇంద్ర ధనస్సు'లో 'నేనొక ప్రేమ పిపాసిని నీవొక ఆశ్రమ వాసివి...', 'అంతులేని కథ'లో 'కళ్ళల్లో ఉన్నదేదో కన్నులకు తెలుసు...', 'మరో చరిత్ర'లో 'విధి చేయు వింతలన్నీ...', 'ఇది కథ కాదు'లో 'సరిగమలు గలగలలు...','స్వాతిముత్యం'లో 'చిన్నారి పొన్నారి కిట్టయ్య...' తోపాటు 'తేనే మనసులు', 'ప్రైవేట్ మాస్టర్', 'బ్రహ్మచారి', 'మట్టిలో మాణిక్యం', 'బడి పంతులు', 'పాపం పసివాడు', 'భక్త తుకారం', 'బాబు', 'జ్యోతి', 'అందమైన అనుబంధం', 'గుప్పెడు మనసు', 'ఆకలి రాజ్యం', 'అభిలాష', 'కోకిలమ్మ', 'అభినందన', 'ప్రేమ' వంటి చిత్రాల్లో 400లకుపైగా పాటలు రాసి తెలుగు ప్రేక్షకుల మనసులో చెరగని ముద్ర వేసుకున్నారు. పాటలన్ని భావోద్వేగాల సమాహారంగా ఉండటంతో ఆత్రేయను 'మనసు కవి'గా ప్రేక్షకులు, అభిమానులు అభివర్ణించారు. ఎంతటి బరువైన భావాలనైనా అర్థవంతమైన తేలికైన పదాలతో పలికించడంతో ఆత్రేయ దిట్ట. మూడున్నర దశాబ్దాల సినీ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను చవిచూశారు. పాటల్లో తన అనుభవాలను పొదిగి, గుండె బరువును దించుకునే వారని ఆయన సన్నిహితులు పలు సందర్భాల్లో చెప్పారు.

రాయక నిర్మాతలనూ రాసి ప్రేక్షకులనూ ఏడిపిస్తాడని ఆయన పై ఓ ఛలోక్తి. కానీ ఆత్రేయ... రాస్తూ నేనెంత ఏడుస్తానో ఎందరికి తెలుసు అనేవారు. తెలుగు సినిమా పాటలను మామూలు వాడుక మాటల తోనే రాయగలిగిన ప్రతిభా శాలి ఆత్రేయ. ఉదాహరణకు, తేనె మనసులు సినిమాలో ఈ రెండు పాటలు "ఏవమ్మా నిన్నేనమ్మా ఏలా ఉన్నావు," "నీ ఎదుట నేను వారెదుట నీవు, మా ఎదుట ఓ మామా ఎప్పుడుంటావు." అలాగే ప్రేమనగర్ సినిమాలో "నేను పుట్టాను ఈలోకం మెచ్చింది,, నేను ఏడ్చాను ఈ లోకం నవ్వింది, నేను నవ్వాను ఈ లోకం ఏడ్చింది.

# విశ్వజనీయ విశ్వకవి రవీంద్రుడు

జాతీయ గీత సృష్టికర్త, నోబెల్ అవార్డు గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ విశ్వ కవిగా ప్రపంచ వ్యాపిత గుర్తింపు పొందారు. వంగదేశంలో 1861 మే 7వ తేదీన శారదాదేవీలకు పద్నాలుగవ సంతానంగా జన్మించిన రవీంద్రనాథ్ ఠాగూర్ చిన్నతనం నుంచే సాహిత్యంపై మక్కువ పెంచుకున్నారు. ఇతరులకు భిన్నంగా, రవీంద్రుని బాల్యం గడిచింది. ఆముదం దీపం ముందు పుస్తకం పట్టుకొని కూర్చొని ఆవలిస్తూ కునికిపాట్లు పడుతూ చదివేవారు. నిద్ర లేవగానే ఇంటి తోటలోకి పోయి, ప్రకృతి సౌందర్యాన్ని చూచి ఆనందించే వారు. కథలంటే చెవి కోసు కొనేవారు. సామాన్య దుస్తులతో, నిరాడంబరంగా పెరిగారు. బాల్యంలో ఇంట్లోనే నాలుగు గోడల మధ్య ఉండవలసి రావటంతో, ఆయనకు బయటి ప్రపంచం అద్భుతంగా తోచేది. ప్రపంచమొక రహస్యమనీ, ఆ రహస్యాన్ని తెలుసుకోవాలనీ కుతూహల పడేవారు. రవీంద్రుడు పాఠశాలలో చదవడానికి ఇష్టపడక, ఇంటివద్దనే క్రమశిక్షణతో ప్రతి ఉదయం వ్యాయామం చేసి, లెక్కలు చేసి, చరిత్ర, భూగోళ పాఠాలను, సాయంత్రం చిత్రలేఖనం, ఆటలు, ఇంగ్లీషు అభ్యసించేవారు. ఆదివారాలలో సంగీత పాఠాలు, భౌతిక శాస్త్రం ప్రయోగాలు, సంస్కృత వ్యాకరణం నేర్చుకొనేవారు. బొమ్మలున్న ఆంగ్ల నవలలను స్వయంగా చదివేవారు. కాళిదాసు, షేక్స్పియర్ రచనలు ఇష్టపడి చదివారు. భాషను క్షుణ్ణంగా అభ్యసించి మాతృభాష అభిమానం పెంచుకొన్నారు. ఉన్నత విద్య కోసం ఇంగ్లాండుకు వెళ్లిన రవీంద్రుడు ప్రొఫెసర్ మార్లే ఉపన్యాసాలు విని, ఆంగ్ల సాహిత్యంపై మరింత అభిరుచి పెంచుకున్నారు. సాహితీవేత్తల ప్రసంగాలు విని వారితో సంభాషించి నాటకాలు, సంగీత కచేరీలకు హాజరై, ఆంగ్ల సంస్కృతీ సంప్రదాయాలను ఆకళింప జేసుకున్నారు. అక్కడ తన అనుభవాలను స్నేహితుడు భారతికి లేఖలుగా రాసేవారు. ఇంగ్లండులో ఉండగానే "భగ్న హృదయం" అనే కావ్యాన్ని విశ్వకవి రచించారు. విర్గరేర్ స్వప్న బంగ, సంగీత ప్రభాత అనే భక్తి గీతాలను కూడా రాశారు. ఆయన రచనల్లో గీతాంజలి గొప్పది. బెంగాలీ భాషలో రచించిన భక్తి గీతాలను ''గీతాంజలి'' పేరుతో ఆంగ్లంలోకి అనువదించారు. అనంతరం దీన్ని అనేక ప్రపంచ భాషలలోకి తర్జుమా చేశారు. ప్రపంచ సాహిత్యంలో ఇది ఓ గొప్ప రచన. మానవుని కృంగదీసే నిరాశ నిస్పృహలు, సకల సృష్టిని ప్రేమభావంతో చూసి శ్రమ గొప్పదనాన్ని సూచించే మహత్తర సందేశం గీతాంజలిలోని ముఖ్యాంశం. ఈ రచనకే 1913 సాహిత్యంలో "నోబెల్ బహుమతి" లభించింది. "విశ్వకవి" అనే బిరుదును సాధించి పెట్టింది. నోబెల్ పొందిన తొలి భారతీయుడి గానే కాదు ఆసియాలోనే తొలి వ్యక్తిగా రికార్డులకు ఎక్కారు. రవీంద్రుడు బాల్యంలోనే అనేక పద్యాలు, వ్యాసాలు, విమర్శలు ప్రచురించారు. ఆయన రచించిన సంధ్యాగీత కావ్యాన్ని కవులందరూ మెచ్చుకొనేవారు. వందేమాతరం గీతాన్ని రచించిన బంకించంద్ర ఛటర్జీ కూడా రవీంద్రుని ప్రశంసించారు. రవీంద్రుడు కేవలం రచయితగానే కాదు, చిన్నారుల హృదయాలను వికసింపజేసే ప్రాచీన గురుకులాల తరహాలోనే "శాంతి నికేతన్"గా ప్రసిద్ధి గాంచిన "విశ్వభారతి విశ్వ విద్యాలయాన్ని" స్థాపించారు. అయిదుగురు విద్యార్థులతో ఆరంభించిన విశ్వభారతి క్రమంగా విస్తరించింది. ఉపాధ్యాయుల ఇళ్లలో విద్యార్థులు భోజనం చేసేవారు. ప్రాతఃకాలంలో నిద్ర లేచి కాలకృత్యాలు తీర్చుకొని, తమ గదులను తామే శు భ్రంచేసి స్నానం చేయడం, ప్రార్థనలు చేయడం, నియమిత వేళలలో నిద్ర పోవడం వారి దినచర్య. ఆరోగ్యం, పరిశుభ్రత, వాక్కు శుద్ధి, పెద్దలను, గురువులను గౌరవించడం ఇక్కడ నేర్పేవారు. 1919లో కళాభవన్ ను స్థాపించి విద్యార్థులకు విభిన్న కళలను నేర్పించేవారు. గ్రామాభ్యుదయమే, దేశాభ్యుదయమని భావించిన రవీంద్రుడు, "శ్రీనికేతాన్ని నెలకొల్పి, గ్రామ పునర్నిర్మాణానికి ఎంతో కృషి చేశారు. మొదట"వాల్మీకి ప్రతిభ" అనే నాటకాన్ని రచించిన విశ్వకవి,"తరువాత" అనే నాటకం రాశారు. రవీంద్రుడి కలం నుంచి జాలువారిన 'చిత్రాంగద నాటకం'' ఆయనకు మంచి పేరు తెచ్చింది. "ప్రకృతి... ప్రతీక" అనే నాటకంలో ప్రపంచాన్ని విడిచి పెట్టిన సన్యాసి కథను వర్ణించారు. రవీంద్రుడు "కచదేవయాని, విసర్జన, శరదోత్సవ్, ముక్తధార, నటర్పూజ" మొదలగు అనేక నాటకాలు రచించారు. మతాలు వేరైనా, పరస్పర స్నేహంతో కలసి మెలసి ఉండాలనే సాంఘిక ప్రయోజనం, సందేశ మిళితమైన 'గోరా' నవల రవీంద్రుని కీర్తిని మరింత ఇనుమడింప జేసింది. రవీంద్రుడు మొదటి నుండి జాతీయ భావాలు ఉన్నవారు. హిందీ మేళాలో దేశభక్తి గీతాలను పాడారు. పృథ్వీరాజ్ పరాజయం గురించి ప్రబోధాత్మక పద్యనాటకాన్ని రచించారు. బ్రిటీష్ ప్రభుత్వం తిలక్ ను నిర్బంధించి నపుడు, రవీంద్రుడు తీవ్రంగా విమర్శించారు. బెంగాల్ విభజన ప్రతిఘటనోద్యమంలో రవీంద్రుడు ప్రముఖ వహించారు. జాతీయ నిధికి విరాళాలు. వసూలు చేశారు. రవీంద్రనాథ ఠాగూర్ 1896లో – జరిగిన కలకత్తా కాంగ్రెస్ సదస్సులో మొట్టమొదటిగా బంకించంద్ర చటర్జీ రచించిన "వందేమాతరాన్ని ఆలపించారు". రవీంద్రుడు వ్రాసిన 'జనగణమణ 'ను జాతీయ గీతంగా ప్రకటించేముందు "వందేమాతరం "జనగణమన"లో దేనిని జాతీయ గీతంగా ప్రకటించాలని సుదీర్ఘ చర్చ, తర్జన భర్జనలు జరిగాయి. అంతిమంగా రవీంద్రుడి 'జనగణమన'దే పైచేయి అయింది. దీంతో రాజ్యాంగ సభ కమిటీ అధ్యక్షుడు బాబూ రాజేంద్ర ప్రసాద్ 1950 జనవరి 24న జనగణమన జాతీయ గీతంగా, వందేమాతరం జాతీయ గేయంగా ప్రకటించారు.

# సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా ఈశ్వరాంబ సంస్మరణ దినోత్సవం





శేర్లింగంపల్లి మే06వ్రుదయం ప్రతినిధి): శేర్లింగంపల్లి నియోజకవర్గం లోని గచ్చిబౌలి డివిజన్ జి పి ఆర్ ఎ క్వార్టర్స్ లో సత్యసాయి సేవా సమితి మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్తంగా సత్యసాయి బాబా మాతృమూర్తి ఈశ్వరాంబ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ నైతికత, మానవత, మరియు ఆధ్యాత్మిక విలువలు పెంపొందించడంతోపాటు మానవ సేవ ప్రాముఖ్యతను తెలియపరిచారు. ప్రతి ఒక్కరూ పొరుగువారికి సహాయ సహకారాలు అందించి మానవత్వాన్ని చాటుకోవాలని వారు సూచించారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడి బోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ సత్య సాయి బోధనలు ప్రతి ఒక్కరు ఆచరణ యోగ్యమని వారు తెలిపారు. ఆ పరమేశ్వరుని స్వరూపమైన సత్య సాయి బాబా మాతృమూర్తి ఈశ్వరాంబ సాక్షాత్తు భగవత్ స్వరూపమని ఆమెను స్వరించు కొని పూజించటం ఎంతో సంతోషించదగ్గర విషయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాల వికాస్ విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సృష్టిలో తల్లే ప్రథమ దైవమని తెలిపే ఆధ్యాత్మిక ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. మారుతున్న కాలానికి అనుగుణంగా మనుషులు మారిన తల్లి ప్రేమ ఎప్పటికీ మారని ఆమె ప్రేమలో కల్మషం అనేది ఉండదని పలువురు తెలియజేశారు. తదనంతరం ఈశ్వరాంబ చిత్రపటానికి హారతులు ఇచ్చి అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి రాష్ట్ర కోఆర్డినేటర్ హరినాథరెడ్డి, రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ సుబ్బారావు, డాక్టర్ బి సి రామన్న, డి కృష్ణారావు, మూర్తి, రాహుల్, శ్రీమతి రేవతి రెడ్డి, పద్మావతి ,శశికిరణ్, వెంకట్రావు ,భానుద్కర్ ప్రదీప్, శ్రీమతి గాయత్రి, ఉషారాణి, మరియు బాలవికాస్ విద్యార్థుల తల్లిదండ్రులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు.



రంగారెడ్డి జిల్లా మే06వ్రుదయం ప్రతినిధి): భూ భారతీ పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులో భాగంగా మంగళవారం కొందుర్గు మండలం ఉతరన్పల్లి, గ్రామంలో నిర్వహించిన సదస్సులో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి స్థానిక శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ తో కలిసి పాల్గొన్నారు. ం

ఈ సందర్భంగా కలెక్టర్ రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్ డెస్క్ తదితర వాటిని సందర్శించి, రైతుల నుండి అర్జీలు స్వీకరిస్తున్న తీరును పరిశీలించారు. సదస్సులో భేటీ అయ్యి, వారి సమస్యలను అడిగి తెలుసుకుని సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా భూభారతి విధివిధానాల గురించి, చట్టంలో పొందుపర్చిన అంశాలపై అవగాహన కల్పించారు. రెవెన్యూ అధికారులతో కూడిన బృందాలు అందుబాటులో ఉంటూ భూ సంబంధిత సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపిన మీదట నిర్ణీత గడువులోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం పైలెట్ ప్రాతిపదికన కొందుర్గు మండలంలో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు ముగిశాక, జిల్లాలోని మిగితా మండలాల్లో గల అన్ని రెవెన్యూ గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందన్నారు. రైతులు, ప్రజలు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సదస్సులో షాద్ నగర్ ఆర్డీఓ సరిత, సంబంధిత తహశీల్దార్లు, ఇతర అధికారులు, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# మాదన్నపేట లో ఓంకార్ శత జయంతి సభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ.

**ఎం సిపిఐ (యు) జిల్లా నాయకుడు కొత్తకొండ రాజమౌళి.**



నర్సంపేట వుదయం ప్రతినిధి మే 6. నర్సంపేట మండలంలోని మాదన్నపేట గ్రామంలో ఓంకార్ శతజయంతి వాల్పోస్టర్ను ఆవిష్కరణ చేసినారు. మే 12న మచ్చాపురం స్థూపం వద్ద జరిగే అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శత జయంతి సభకు ప్రజలు వేలాదిగా తరలి రావాలని ఎం సిపిఐ( యూ) జిల్లా నాయకుడు కొత్తకొండ రాజమౌళి పిలుపునిచ్చారు. అనంతరం రాజమౌళి మాట్లాడుతూ ఆనాడు నర్సంపేట ఎమ్మెల్యేగా ప్రజల ప్రతినిధిగా ఎన్నికైన ఓంకార్ ప్రజల్లోకి వెళ్లి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం అసెంబ్లీలో గలమెత్తాడని పాలకులకు కనువిప్పు కలిగే విధంగా సమస్యలను అధ్యయనం చేసి ప్రజల మనిషిగా గుర్తింపు పొందాడన్నారు. కానీ నేటి పాలకులు సమస్యలు తీర్చకుండా కొత్త సమస్యలను సృష్టిస్తూ పేదవాళ్లను మరింత పేదవాళ్లుగా తయారు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్య మానవుని కనీస అవసరాలను తీర్చకుండా తమ సొంత ప్రయోజనాల కోసం 'వ్యాపార లావాదేవీల కోసం పాకులాడుతూ కోట్లు సంపాదించుకుంటున్నారన్నారు. ఓంకార్ ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లడానికి ఈ సభ ఎంతగానో ఉపయోగపడుతుందని అందుకోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఈ సభలో ప్రముఖ కవులు గోరటి వెంకన్న, జయరాజు ప్రముఖ కవి, గాయకులు యోచన, ప్రజాకళాకారులు, వామపక్ష పార్టీల నాయకులు భారీ ఎత్తున హాజరవుతున్నారని ప్రజలు మేధావులు విద్యార్థులు ప్రజాసంఘాల నాయకులు వేలాదిగా తరలివచ్చి ఈ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కేశెట్టి సదానందం, అనుమాల రమేష్, కేశెట్టి శ్రీను, కొప్పుల సమ్మక్క , కర్నే సాంబయ్య ఆకుల రాజేందర్, కందికొండ సాంబయ్య ,వక్కల రాజమౌళి, కేశెట్టి పెద్ద సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కోలన్ హన్మంత్ రెడ్డి జన్మదిన వేడుకలు...



కుత్బుల్లాపూర్, మే 6,(వుదయం ప్రతినిధి),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నరెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షురాలు ఆర్ లక్ష్మి, యువజన నాయకులు బొంగునూరి కిశోర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, కార్పొరేషన్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళ కాంగ్రెస్ నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఐ ఎన్ టీ యు సి, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు అభిమానుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా గజ మాలతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# జయముఖి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**కామగాని దిలీప్ గౌడ్**



నల్లబెల్లి, మే 6(వుదయం ప్రతినిధి) నర్సంపేట మండలంలోని ముద్దంపురం గ్రామ శివారు జయముఖి ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో సుమారు 150 తాటిచెట్లను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని యువజన గోపా మండల అధ్యక్షుడు కామగాని దిలీప్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ...గౌడ సంఘానికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వారికి ఇష్టం వచ్చినట్లు దౌర్జన్యంగా 150 పైగా పెద్ద పెద్ద తాటి చెట్లు జెసిబిలు,కూలీల సహాయంతో నరికించి దగ్ధం చేయించారని దీంతో నిరుపేదలైన గౌడ కార్మికులు జీవనోపాధి కోల్పోవాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. తాడిచెట్లను అక్రమంగా ధ్వంసం చేసిన కళాశాల యాజమాన్యంపై అధికారులు చట్టరీత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వం ఎక్సైంజ్ శాఖ ఉన్నత అధికారులు స్పందించి తాటిచెట్ల దహనం పై విచారణ చేపట్టి బాద్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడంతోపాటు భాధిత గీత కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



బెల్లంపల్లి, మే6 (వుదయం ప్రతినిధి) కాంగ్రెస్ ప్రజా పాలనలో లబ్ధిదారులందరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఈసా అన్నారు. మంగళవారం తాండూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో లబ్దిదారులకు తహశీల్దార్ ఇమ్రాన్ ఖాన్ ఎంపిడిఓ శ్రీనివాస్ తో కలిసి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..అన్ని రంగాల్లో మహిళలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసీ బానయ్య మాజీ ఎంపీపీ శంకర్, యూత్ అధ్యక్షుడు విష్ణు కళ్యాణ్, నాయకులు శంకర్ గౌడ్, శంకర్, అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే సదుద్దేశంతో ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం లో వచ్చిన దరఖాస్తుల పై మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలతో కలిసి మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.




మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే06వ్రుదయం ప్రతినిధి): ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకం ద్వారా లబ్ధిచేకూరేలా దరఖాస్తులను పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. మండలాల వారీగా ఎన్నెన్ని దరఖాస్తులు వచ్చాయని వాటిలో పరిశీలించినవి ఎన్నని కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. పరిశీలనలో ఎలిజిబిలిటి ఉన్న దరఖాస్తులను బ్యాంకర్స్ లాగిన్ లోకి పంపాలని, ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయని అవసరమైన సర్టిఫికెట్ల కోసం అభ్యర్థులకు ఫోన్ చేసి తెప్పించుకొని బ్యాంకర్స్ లాగిన్ కి పంపాలని, పూర్తి అర్హత లేని దరఖాస్తులను పెండింగ్ లో పెట్టాలని, ఏవి కూడా రిజెక్టు చేయకూడదని కలెక్టరు తెలిపారు. బ్యాంకర్స్ తప్పనిసరిగా సిబిల్ స్కోర్ వెరిఫై చేయాలని సూచించారు. అయితే ఇందులో మొదటి,రెండవ కేటగిరిలకు సిబిల్ స్కోర్ అవసరం లేదని, 3, 4 కేటగిరిలలోని ధరఖాస్తులకు మాత్రం తప్పకుండా సిబిల్ స్కోర్ పరిశీలించాలన్నారు. ఒక మున్సిపాలిటివి వేరొక మున్సిపాలిటిలో కి, అదేవిధంగా ఒక వర్గానికి సంబంధించినవి వెరొక వర్గంలోకి దరఖాస్తు వచ్చి ఉంటే వాటిని వెంటనే సంబంధిత మున్సిపాలిటికి, సంబంధిత వర్గాలకు ఆన్ లైన్ లో పంపాలన్నారు. ఎంపికైన దరఖాస్తుల సెలెక్షన్ లిస్టులను వెంటవెంటనే పంపాలని అధికారులకు సూచించారు. వచ్చినవి, పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను మండలాల వారీగా కలెక్టరు పరిశీలించారు. ఈ ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలను కలెక్టరు దృష్టికి తీసుకురాగా, అవసరమైన సలహాలను సూచనలను కలెక్టరు అధికారులకు సూచించారు. దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించాలని, ధరఖాస్తుల ఎంపిక ప్రక్రియలో పూర్తి బాధ్యత అధికారలదేనని కలెక్టరు స్పష్టం చేసారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల పథకానికి వచ్చిన దరఖాస్తులను పంశీలించి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కలెక్టరు ఆదేశించారు. లబ్దిదారుల ఎంపిక ఎంతవరకు పూర్తయితే అంతవరకు ఏరోజుకారోజు లబ్దిదారుల జాబితాను ఆన్ లైన్ లో తనకు పంపాలని కలెక్టరు సూచించారు. ఈ సమావేశంలో జెడ్పిసిఈఓ కాంతమ్మ, డిఆర్డిఓ సాంబశివరావు, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి వినోద్ కుమార్, బిసి సంక్షేమ శాఖాధికారి విజయలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ఈడి బాబు మోసిస్, ఎల్డిఎం, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి, హౌజింగ్ఈడిరమణ మూర్తి, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మధిర పట్టణంలో అండర్ కేబుల్ ద్వారా విద్యుత్ సరఫరా పెఓ సమగ్ర సర్వే



మధిర మే06వ్రుదయం ప్రతినిధి): మధిర పట్టణంలో భూగర్భ కేబుల్ ద్వారా విద్యుత్ సరఫరా చేయుటకు ఆత్కూర్ రింగ్ రోడ్డు నుండి మధిర పట్టణంలోని నందిగామ బైపాస్ రోడ్డు వరకు మరియు ఆర్ వి కాంప్లెక్స్ నుండి బస్టాండ్ వరకు భూగర్భ కేబుల్ ఏర్పాటు చేసి అంతరాయాలు లేని నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసే విధంగా మరియు సుందరీ కరణ లో భాగంగా క్షేత్రస్థాయిలో ప్రతిపాదిత రోడ్లను సర్వే బృందం వారు కలియతిరిగి పరిశీలన చేశారు. తదుపరి మధిర సబ్ డివిజన్ ఆఫీసు నందు ఖమ్మం సర్కిల్ ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాసాచారి గారి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ వైరా డివిజన్ డిఈ శ్రీనివాసరావు, కన్స్ట్రక్షన్ డిఇ హీరాలాల్, ఆర్ అండ్ బి డిఈ శంకరరావు, మున్సిపల్ డిఈ నరేష్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏడిఈ లు అనురాధ, నాగమల్లేశ్వరరావు మధిర పట్టణ ఏఈ అనిల్ కుమార్ లతోపాటు సంబంధిత నిపుణులు పాల్గొన్నారు. వారం రోజుల్లో సమగ్ర సర్వే నిర్వహించి టీజీ ఎన్పీడీసీఎల్ కంపెనీకి తగు ప్రతిపాదనలు పంపనున్నట్లు ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాసా చారి గారు తెలిపారు.

## కొల్లాపూర్ లో రిటైర్డ్ ఎంఈఓ బాకురల్లి మృతి

కొల్లాపూర్, మే06వ్రుదయం ప్రతినిధి): కొల్లాపూర్ కు చెందిన రిటైర్డ్ ఎంఈఓ బాకురల్లి రాత్రి మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు ఎండి ఇక్బాల్, నరసింహారావు బాకురల్లి స్వగృహానికి వెళ్లి మృతదేహం పై పూలమాల ఉంచి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం..

భువనగిరి, మే 6(ఏ.ఎం.ఎస్): యాదాద్రి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ లో ఐకెపి సెంటర్ల ద్వారా ప్రభుత్వం రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని ధర్నా నిర్వహించారు. మార్కెట్ యార్డులకు వచ్చే లారీ ఓనర్లు రైతుల దగ్గర బస్తాకు 3రూపాయలు అదనంగా డిమాండ్ చేస్తున్నారని, వెంటనే సంబంధిత ప్రభుత్వ అధికారులు స్పందించి రైతులకు సత్వర న్యాయం చేయాలని బీఆర్ఎస్ మండల కమిటీ తెలిపారు.



రంగారెడ్డి జిల్లా మే06వ్రుదయం ప్రతినిధి): శ్రీ రంగాపూర్ లో దాతల సహకారంతో ప్రతిష్టాత్మంగా చేపట్టిన రక్షిత మంచినీటి పథకాన్ని మంగళవారం షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు మండలం శ్రీరంగాపూర్ లో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి ప్రారంభించడం జరిగింది. డిజిటల్ కార్డు తో నడిచే ఈ మంచినీటి పథకాన్ని ఏర్పాటు చేసినందుకు కలెక్టర్ నారాయణ రెడ్డి దాతలను అభినందించారు. లిరక్షిత మంచినీటి పథకం దాతలు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్, కొందుర్గు మండలం మాజీ సింగల్ విండో డైరెక్టర్ బిమిడి అశోక్ రెడ్డిలిఈ కార్యక్రమం లో షాద్ నగర్ ఆర్ డి ఓ సరిత, తహసీల్దార్ రమేష్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ప్రైవేటీకరణ ఆపాలి

ఆసిఫాబాద్, మే 6(ఏ.ఎం.ఎస్): రైల్వే ప్రైవేటీకరణ ఆపాలని, ఎక్స్ ప్రెస్ రైళ్లలో జనరల్ బోగీలను పెంచాలని ప్రయాణికులకు భద్రత కల్పించాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆల్ ఇండియా కమిటీ పిలుపునిచ్చారు. మంగళవారం కాగజ్నగర్ రైల్వే స్టేషన్ ముందు సీఐటీయు నాయకులు ధర్న కార్యక్రమం నిర్వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్ నాయకులు ముంజం ఆనంద్ కుమార్, ఏ చంద్రయ్య, ఈ శంకర్, ఈ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి..

## కబ్జాకు గురవుతున్న జర్నలిస్టు కాలనీ స్థలాన్ని కాపాడాలి

**జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్ కు వినతిపత్రం అందజేసిన బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు.**



బెల్లంపల్లి,మే6 (వుదయం ప్రతినిధి)అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారుకూరి సదానందం ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతి పత్రాన్ని అందజేశారు. మంగళవారం నాడు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసి బెల్లంపల్లి పట్టణంలోనీ కన్నాల హైవే ను అనుకొని ఉన్న జర్నలిస్టు కాలనీలో గత కొంతకాలంగా గుర్తు తెలియని వ్యక్తులు కబ్జా చేసిన స్థలాన్ని కాపాడా

లని సంబంధిత స్థలాన్ని దారిద్ర రేఖకు దిగువన ఉండి పాత్రికేయ వృత్తిని బెల్లంపల్లిలో కొనసాగిస్తున్న అర్హులైన జర్నలిస్టులకు కేటాయించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులకు చెందిన స్థలంలో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ఇటీవల సిమెంట్ పోల్స్ పాతి , కబ్జా చేసిన విషయంను స్థానిక రెవెన్యూ అధికారులకు విన్నవించిన ఫలితం కనిపించకపోవడంతో జిల్లా కలెక్టర్కు దృష్టికి క్ల బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులుదృష్టికి తీసుకువెళ్లడంతో జిల్లా కలెక్టర్ స్పందిస్తూ స్థానిక తహసిల్దార్ తో పూర్తిస్థాయిలో విచారణ జరిపించి ప్లాటినం చేసిన హద్దురాళ్ళ ను తొలగించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. సంబంధిత జర్నలిస్టు కాలనీలోని స్థలంను అర్హులైన జర్నలిస్టులకు కేటాయించి న్యాయం చేయాలని ఈ సందర్భంగా బెల్లంపల్లి జిల్లా కలెక్టర్కు విన్నవించగా స్పందించిన జిల్లా కలెక్టర్ ప్రభుత్వ నిర్ణయం మేరకు జర్నలిస్టులకు స్థలాలు కేటాయించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్ పాండే,ట్రెజరర్ కే నవీన్, ఉపాధ్యక్షుడు దండబోయిన భాస్కర్ కార్యవర్గసభ్యులు శ్రావణ్ కుమార్, సాగర్, రాకేష్ పాండే తదితరులు పాల్గొన్నారు.

## అధికమవుతున్న ఎండ తీవ్రతలు

ఆలేరు, మే06వ్రుదయం ప్రతినిధి): యాదాద్రి జిల్లా ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా మంగళవారం ఎండ తీవ్రతలు దంచి కొడుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచి 30 డిగ్రీల పైన ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

అవసరం ఉంటేనే తప్ప బయటికి వెళ్ళకూడదని వైద్యులు ప్రజలకు సూచిస్తున్నారు. రానున్న రోజుల్లో ఎండ తీవ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు. వృద్ధులు, చిన్న పిల్లలు బయటికి వెళ్ళకూడదని, ఎండ వేడి నుంచి రక్షించుకోవాలన్నారు.

## బాలాపూర్ పోలీస్ స్టేషన్ వద్ద బీజేపీ నేతల ఆందోళన

మహేశ్వరం, మే06వ్రుదయం ప్రతినిధి): బీజేపీ మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్ ఆధ్వర్యంలో బీజేపీ నేతలు బాలాపూర్ పోలీస్ స్టేషన్ వద్ద మంగళవారం ధర్నా చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో దాదాపు 20, 000 మంది రోహింగ్యాలు ఉన్నారని, వారిని వెంటనే వెనక్కి పంపాలని డిమాండ్ చేశారు. అక్రమంగా ఉంటున్న వారి వల్ల శాంతి భద్రతల ముప్పు ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ లను విడుదల చేయాలి.

## పరకాల ఎమ్మెల్యే కి వినతిపత్రం సమర్పించిన ఎస్ఎఫ్ఐ నాయకులు.



పరకాల మే 6 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కి విద్యార్థుల సమస్యలపై తక్షణమే స్పందించాలంటూ పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను మరియు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కళ్యాణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ లను విడుదల చేయాలని అదే విధంగా పరకాల పట్టణంలో ఎస్సీ బాయ్స్ సోషల్ వెల్ఫేర్ హాస్టల్ నిర్మించాలని పరకాల పట్టణంలో ఉన్న ఎస్ ఎం హెచ్ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని పరకాల పట్టణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల మౌలిక సదుపాయాలు కల్పించాలని విద్యార్థుల సమస్యలపై తక్షణమే పరిష్కారం చూపాలంటు పరకాల ఎమ్మెల్యే కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ సభ్యుడు మడికొండ ప్రశాంత్ పాల్గొన్నారు.

# అభివృద్ధి నిర్మాణ పనులు పూర్తి చేయడంలో ఆలస్యం చేస్తున్నందుకే మంత్రికి పాలాభిషేకాల.?

## మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



జయశంకర్ భూపాలపల్లి మే 06(వుదయం ప్రతినిధి) అభివృద్ధి నిర్మాణ పనులు పూర్తి చేయడంలో ఆలస్యం చేస్తున్నందుకే మంత్రి పాలాభిషేకాలు చేయించుకుంటున్నాడా అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు. జయశంకర్మ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం కిషన్రావుపల్లి గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మల్హర్ మండల ప్రజల చిరకాల స్వప్నం ఖమ్మంపల్లి బ్రిడ్జి నిర్మాణం చేసి మండల ప్రజలకు దూరభారం తగ్గించేలా రహదారుల సౌకర్యాలు కల్పించామన్నారు. కోల్ కారిడార్గా పేరున్న భూపాలపల్లికి నిత్యం మంథని నుంచి రాకపోకలు సాగుతున్న క్రమంలో ఖమ్మపల్లి, తాడిచర్ల, కిషన్రావుపల్లి మీదుగా భూపాలపల్లికి చేరేలా నిధులు మంజూరీ చేసి రహదారి నిర్మించామని, అయితే కిషన్రావుపల్లి నుంచి భూపాలపల్లి వరకు మధ్యలో ఫారెస్ట్ క్లియరెన్స్ రాక పనులు ఆగిపోయాయని తెలిపారు. అటు తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, మంథని ఎమ్మెల్యే మంత్రిగా అయినా ఇప్పటి వరకు ఈ రహదారిని పూర్తి చేయలేదన్నారు. సాధారణ ఎమ్మెల్యేలా కాకుండా మంత్రిగా ఉండి రోడ్డును పూర్తి చేయడంలో 16నెలలు గడిచిపోయాయని ఆయన విమర్శించారు. రెండు మాసాల క్రితం ఒక జీవో తీసుకువచ్చి నాలుగు కోట్ల రూపాయలు మంజూరీ చేశారని, దీంతో ఆ పార్టీశ్రేణులు మంత్రికి పాలాభిషేకాలు చేయడంతో పాటు ప్రతిపక్షపార్టీకి చెంపపెట్టు అంటూ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. మంత్రిగా ఫారెస్ట్ క్లియరెన్స్కు రెండు నెలలు పట్టినందుకు సిగ్గుపడాలే కానీ ప్రతిపక్షపార్టీలను ఎగతాలి చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ఒక్క మాటతో ఫారెస్ట్ క్లియరెన్స్ తీసుకువచ్చి పనులు పూర్తి చేయాల్సి ఉండగా అలా చేయకుండా ఈ ప్రాంత ప్రజలను చులకనగా చూస్తున్నాడని ఆయన అన్నారు. కేవలం ఎన్నికలు వస్తే డబ్బు సంచులతోవచ్చి ఓట్లను, నాయకులను కొనుగోలు చేసి అధికారంలోకి రావచ్చనే అహం మంథని ఎమ్మెల్యేదని ఆయన అన్నారు. 16నెలలుగా కిషన్రావుపల్లి రోడ్డు పూర్తి చేయకపోవడంతో ఈ ప్రాంత ప్రజలు నాగులమ్మ గుడి మీదుగా తిరిగి వెళ్తున్నారని, 22కిలోమీటర్ల దూర బారం పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 16నెలలో ఈ ప్రాంత ప్రజలపై ఎంత ఆర్థికబారం పడిందో ఆ మొత్తం మంత్రి చెల్లించాలని డిమాండ్ చేశారు. కిషన్రావుపల్లి రోడ్డు పూర్తి అయితే భూపాలపల్లికి అనుసంధానమై రాకపోకలు పెరిగి అభివృద్ధి చెందుతదనే ఆలోచన తాను ఆనాడే చేశానని, ఈ క్రమంలోనే తాను గ్రామాల అభివృద్ధి కోసం రోడ్లు వంతెనలు, బ్రిడ్జిల నిర్మాణాలు చేసినట్లు ఆయన వివరించారు. ఇప్పటికైనా కిషన్రావుపల్లిలాంటి గ్రామాల ప్రజలు ఆలోచన చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆరెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పుట్ట మధు అభిమానులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలకు పటిష్ఠ ఏర్పాట్లు చేయండి

## రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్ బాబు



జయశంకర్ భూపాలపల్లి మే 06(వుదయం ప్రతినిధి) భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద ప్రవహించే "అంతర్వాహిని" సరస్వతీ నదీ పుష్కరాలకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని జిల్లా యంత్రాంగానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఐటీ, పరిశ్రమలు, చేనేత శాఖ శాఖల మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ లో మంత్రి సురేఖ ఆధ్వర్యంలో కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలపై డా బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో దేవాదాయశాఖ మంత్రి కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. అత్యంత పవిత్రమైన ఈ త్రివేణి సంగమ పుష్కరాల కు మన రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాది భక్తులు వస్తారని తెలిపారు. సరస్వతీ నది పుష్కరాలు బృహస్పతి మిథున రాశి ( మిథునరాశి )లోకి ప్రవేశించినప్పటి నుండి 12 రోజుల పాటు జరుగుతాయని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో వచ్చిన పుష్కరాలు తెలంగాణ స్వరాష్ట్రంగా ఏర్పడిన తరువాత వచ్చాయని అన్నారు. 2025 మే 14న రాత్రి 10.35 గంటలకు బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించే సమయంలో పుష్కరకాలం ప్రారంభమవుతాయని, అప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తి కావాలని స్పష్టం చేశారు. మరుసటి రోజు సూర్యోదయం నుంచి భక్తులు పుష్కర పుణ్యస్నానాలు ఆచరిస్తారని తెలిపారు. ఈ పుష్కరాల నిర్వహణ కోసం ప్రభుత్వం చేపట్టిన ఏర్పాట్ల వివరాలు భక్తులకు సమగ్రంగా తెలిపేందుకు కాళేశ్వరం సరస్వతి పుష్కరాల వెబ్ పోర్టల్, మొబైల్ యాప్ను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రి శ్రీధర్ బాబు ఇటీవల ప్రారంభించారు. సరస్వతీ పుష్కరాలకు వచ్చే భక్తులు, యాత్రికులకు సంబంధించిన వివరాలు తెలిపేందుకు వాటిని ప్రారంభించినట్టు మంత్రి కొండా సురేఖ తెలిపారు. 'సరస్వతీ పుష్కరాలు' పండుగకు స్నాన ఘాట్ల విస్తరణతో సహా వివిధ అభివృద్ధి పనులను విస్తృతం గా చేపట్టినట్లు మంత్రులు తెలిపారు. చిన్న చిన్న పనులు పెండింగ్ లో ఉన్నాయని... అవి కూడా పుష్కరాలు ప్రారంభం అయ్యేలోగా పూర్తి చేయాలని మంత్రులు ఆదేశించారు. ఈ పుష్కరాలు విజయవంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చాలా క్రియాశీలకంగా పని చేస్తుందన్నారు. సమ్మక్క సారక్క జాతర, కొమురవెల్లి కల్యాణం, భద్రాచలం కల్యాణం మాదిరి ఈ పుష్కరాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించుటకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. చలువ పందిళ్లు, టెంట్లు, శాశ్వత మరుగుదొడ్లు ఏర్పాట్లు చేస్తున్నట్టు అధికారులు వివరించారు. కాళేశ్వరంకు సంబంధించిన వివరాలన్నీ వెబ్ సైట్, యాప్ ద్వారా తెలియ జేయాలన్నారు. ఆర్టీసీ బస్సులను విస్తృతంగా నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. ప్రజా ప్రభుత్వం వచ్చాక అమలు చేసిన ఉచిత బస్సు పథకం ద్వారా దేవాదాయ శాఖకు ఆదాయం చేకూరిందని, మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయాలకు వస్తున్నట్టు మంత్రి కొండా సురేఖ వివరించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని మంత్రి సురేఖ సూచించారు. 'ఉత్తరాన ప్రయాగ వద్ద, దక్షిణ భారతంలో కేవలం కాళేశ్వరంలోని త్రివేణి సంగమంలో మాత్రమే సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహిస్తుందని మంత్రి కొండా తెలిపారు. పవిత్ర సరస్వతీ పుష్కర స్నానం చేసిన వారికి సమస్త పాపములు తొలగిపోతాయని భక్తులు ప్రగాఢంగా విశ్వాసిస్తారని ఆమె తెలిపారు. సరస్వతి పుష్కరాల సందర్భంగా ప్రతి రోజు ఒక పీఠాధిపతి ఈ పుష్కర స్నానం చేయనున్నట్టు మంత్రి కొండా తెలిపారు. పుష్కర ప్రారంభం మే 15, 16వ తేదీన శ్రీ గురుమదనానంద సరస్వతి పీఠం, రంగంపేట, మెదక్ నుంచి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామిలు పాల్గొని సరస్వతి పుష్కరాలను ప్రారంభిస్తారన్నారు ఈ సమీక్షా సమావేశంలో భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, సీఎస్ రామకృష్ణరావు, డీజీపీ జితేందర్, దేవాదాయ శాఖ ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ఆర్ అండ్ బీ ప్రిన్స్ పల్ సెక్రటరీ వికాస్ రాజ్, పంచాయతి రాజ్ గ్రామీణాభివృద్ధి సెక్రటరీ లోకేష్. కుమార్, సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్, దేవాదాయ శాఖ కమిషనర్ వెంకటరావు, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే ఇతర శాఖల ఉన్నతాధికారులు, ఆలయ ఈఓ మహేశ్, ఆలయ ప్రధాన, ఉప ప్రధాన అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాని పరామర్శ

## మండల నాయకులు ఉల్లెంగాల నర్సయ్య..



రాయపర్తి మే 6 (వుదయం ప్రతినిధి):మండలం మైలారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిర్ర రవి పెద్దనాన్న చిర్ర కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉల్లెంగల నర్సయ్య , లేతకుల రత్నాకర్ రెడ్డి పరామర్శించి 75 కేజీల బియ్యాన్ని అందించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చిర్ర మల్లయ్య తాళ్ల మైబు రెడ్డి చిర్ర రాములు గాడి పెల్లి ఎల్లయ్య చెడుపాక యాకయ్య సోషల్ మీడియా కోఆర్డినేటర్ చిర్ర శ్రీధర్ చిర్రా రవి, గాడి పెల్లి వెంకటయ్య గాడి పెల్లి బచ్చలి యాకయ్య గాడి పెల్లి పెంటయ్య చిర్రా ఎల్లయ్య గాడి పెల్లి మైసయ్య కంజర్ల కొమురయ్య గాడి పెల్లి యాకయ్య యాకనారి తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి : ఎంఈవో మల్లేశం



బెల్లంపల్లి,మే 6 (వుదయం ప్రతినిధి) వేసవి సెలవులలో ఉన్నత పాఠశాల స్థాయిలో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంప్ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో మల్లేశం సూచించారు. మంగళవారం మండలంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంప్ను ఎంఈవో ప్రారంభించి మాట్లాడారు. వినోదంతో పాటు విజ్ఞానం పొందుటకు ఈ సమ్మర్ క్యాంప్ దోహదపడుతుందన్నారు. సమ్మర్ క్యాంపులు ఈ నెల 06-05 నుండి 05-06 వరకు నెల రోజుల పాటు ఉదయం 8 గంటల నుండి 10:30 కొనసాగనున్న సమ్మర్ క్యాంప్లో పిల్లల అభ్యసన అభివృద్ధి, ఇంగ్లీష్ ధారాళంగా చదవడం, గణితంలో మౌలిక సామర్థ్యాలు, క్రీడలు, చిత్రలేఖనం వంటివి సంబంధిత ఉపాధ్యాయుల చేత నేర్పిస్తారన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గంపలపల్లి ప్రజలకు త్రాగునీటిని అందించాలి:

## టిడిపి అధ్యక్షుడు డీఎస్



బెల్లంపల్లి, మే06 (వుదయం ప్రతినిధి) తాండూరు మండలంలోని గంపలపల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అచ్చులాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోగల గంపలపల్లి గ్రామంలో గత ఐదు రోజులుగా త్రాగునీరు రావడంలేదని గ్రామస్తులు తెలపడంతో పంచాయతీ సెక్రెటరీ కల్పనను చరవాణి లో సంప్రదించగా గ్రామంలో ట్రాన్స్ఫార్మర్ రిపేరు చేయాల్సి ఉండగా గత ఐదు రోజులుగా విద్యుత్ ఏఈ ని సంప్రదిస్తూ ఉన్నానని విద్యుత్ డిపార్ట్మెంట్ వారికి సిబ్బంది కొరత ఉంటే తమ సిబ్బందిని సైతం ఇస్తామని తెలిపిన కూడా రేపు మాపు అంటూ కాలం వెల్లదిస్తున్నారని వారన్నారు. అసలే వేసవి కాలం బావిలలో నీళ్లు కూడా సరిగా లేని రోజులు ఇవి కాబట్టి వెంటనే ట్రాన్స్ఫార్మర్ రిపేర్ చేయించి తాగునీరు సరఫరా చేయాలని డిఎస్ డిమాండ్ చేశారు.


# కాంట్రాక్టు కార్మికుని కుటుంబానికి తగిన న్యాయం చేయాలి



బెల్లంపల్లి, మే06 (వుదయం ప్రతినిధి) బెల్లంపల్లి సింగరేణి ఏరియాలోని గోలేటి 1 మైన్ పై తేనెటీగల దాడిలో సింగరేణి కాంట్రాక్టు కార్మికుడు పుప్పాల నరసయ్య మృతి చెందగా మరో ముగ్గురికి గాయాలు అయ్యాయి. ఏఐటియూసి గోలేటి బ్రాంచ్ కార్యదర్శి తిరుపతి, మారం శ్రీనివాస్ ఐ ఎన్ టి యూ సి నాయకులు పేరం శ్రీనివాస్ మాట్లాడుతూ మృతి చెందిన కార్మికుని తో పాటు గాయపడ్డ కాంటాక్ట్ కార్మికులకు యాజమాన్యం, కాంటాక్టర్ వారి కుటుంబానికి తగినా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# స్వతంత్ర ఉద్యమ జ్వాలను రగిలించిన నిప్పుకణం అల్లూరి.

## బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసి నాగరాజు.






కుత్బుల్లాపూర్, మే 6,(వుదయం ప్రతినిధి),అల్లూరి సీతారామరాజు భారత స్వాతంత్ర్య సమరయోధుల్లో అత్యంత ప్రముఖులలో ఒకరు. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేసిన ధీరుడు, ఆంధ్రప్రదేశ్ లోని ఏజెన్సీ ప్రాంతాల్లో బ్రిటిష్ అధికారులను ఎదురించి ప్రజల హక్కుల కోసం, అణగారిన గిరిజనుల పక్షాన నిలిచి చరిత్రలో నిలిచిపోయిన స్వతంత్ర సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు. జననం, బాల్యం – అల్లూరి సీతారామరాజు 1897 జులై 4న పశ్చిమగోదావరి జిల్లా పాండ్రంగి గ్రామంలో జన్మించారు. తండ్రి సూర్యనారాయణ రాజు, తల్లి సూర్యనారాయణమ్మ. చిన్న వయస్సులోనే తండ్రిని కోల్పోయిన సీతారామరాజు విద్య కోసం మధరాసు, విశాఖపట్నం ప్రాంతాల్లో చదువుకున్నారు. అయితే సాధారణ విద్యకంటే ఇతనికి ప్రకృతి, యోగ సాధన, శస్త్ర విద్యల్లో ఆసక్తి ఎక్కువగా ఉండేది. తన యుక్త వయస్సులోనే సీతారామరాజు దేశభక్తితో పాటు ధ్యానం, యోగం, ఆయుర్వేదం, ఇతర భారతీయ సంప్రదాయాలపై మక్కువ పెంచుకున్నారు. గిరిజనుల కోసం పోరాటం – తూర్పు గోదావరి, విశాఖ జిల్లాల్లోని గిరిజనులు బ్రిటిష్ అధికారుల దుర్నీతికి, అధిక పన్నులకు, దాడులకు గురై ఎంతో బాధపడుతున్నారు. బ్రిటిష్ వారు మద్రాసు ఫారెస్ట్ యాక్ట్ వంటి చట్టాల ద్వారా గిరిజనుల హక్కులను హరిస్తున్నారు. ఈ పరిస్థితిని చూసిన సీతారామరాజు గిరిజనుల కోసం పోరాటం చేయాలని నిర్ణయించుకున్నారు. రంపా తిరుగుబాటు ప్రారంభం – 1922లో రంపా తిరుగుబాటును ఆయన ప్రారంభించారు. ఇది సాయుధ పోరాటం, రచ్చబండ సభలు, సామూహిక ఉద్యమాలు ద్వారా కొనసాగింది. ఆయన గిరిజనుల మధ్య విశ్వాసాన్ని పొందుతూ వారిని బ్రిటిష్ వ్యతిరేక పోరాటానికి ప్రేరేపించారు. ఆయన నాయకత్వంలో అనేక పోలీస్ స్టేషన్లు దాడికి గురయ్యాయి, ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. పోరాట నైపుణ్యం సీతారామరాజు ప్రత్యేకంగా గెరిల్లా వార్ఫేర్ (గూండు దాడులు, పొడవుగా గుట్టల్లో సంచారం) నైపుణ్యాన్ని వినియోగించారు. ఆయనకు ఆయుధాలతో పాటు భౌగోళిక పరిజ్ఞానం బాగా ఉండటం వల్ల బ్రిటిష్ సైన్యం ఆయన్ను పట్టుకోలేకపోయింది. ఆయన తక్కువ మందితోనే పెద్ద సేనను గడిపే శక్తివంతుడయ్యాడు. ప్రజాదరణ, ప్రభావం – అల్లూరి సీతారామరాజు ప్రజలలో "మన్యం వీరుడు" అనే బిరుదుతో గుర్తింపునందుకున్నారు. ఆయన ధైర్యం, సాహసం, నిస్వార్థత ప్రజల మనసుల్లో స్థిరంగా నిలిచిపోయాయి. బ్రిటిష్ ప్రభుత్వానికి ఇది పెద్ద బెడదగా మారింది. ఆయన ప్రభావంతో ఇతర ప్రాంతాల్లో కూడా ఉద్యమాలు మొదలయ్యాయి. అరెస్ట్, మరణం – 1924లో అల్లూరి సీతారామరాజును బ్రిటిష్ వారు మోసంతో పట్టుకున్నారు. మే 7న ఆయనను అతి దారుణంగా చంపారు. కోటపాడులో ఆయనపై చేసిన నిందలపై విచారణ లేకుండానే కాల్చి చంపారు. ఇది దేశవ్యాప్తంగా ప్రజలలో తీవ్ర అసంతృప్తిని కలిగించింది. పోరాట స్ఫూర్తి – అల్లూరి సీతారామరాజు ప్రాణ త్యాగం భారత స్వాతంత్ర్య పోరాటంలో ఒక మైలురాయి. ఆయన చూపిన ధైర్యం, నాయకత్వం, ప్రజల పట్ల ప్రేమ, నిస్వార్థత, మన దేశ యువతకు ఆదర్శంగా నిలిచాయి. వారి పేరుతో పలు విగ్రహాలు, స్మారక చిహ్నాలు, సినిమాలు, పరిశోధనలు జరిగాయి. అల్లూరి సీతారామరాజు ఒక పేరే కాదు, అది ఒక ఉద్యమం, ఆయన్ను గుర్తించడం అంటే స్వాతంత్ర్యం కోసం చేసిన త్యాగాలను స్మరించుకోవడం, మన్యం వీరుడిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానాయకుని జీవితం ప్రతి భారతీయునికి ఆదర్శం.

# గూడు కోల్పోయిన బాధితులకు ఆర్థిక సహాయం

## – విజయ పౌండేషన్ వ్యవస్థాపకులు రామారావు



మహబూబాబాద్ జిల్లా కురవంజి/(వుదయం ప్రతినిధి) కురవి: ఇటీవల కురిసిన అకాల వర్షాలతో ఇండ్లు దెబ్బతిన్న బాధితులకు విజయ పౌండేషన్ భరోసానిచ్చింది. సోమవారం విజయ ఫౌండేషన్ అధ్యక్షులు మాలోత్ రామారావు కురవి మండలం హరియా తండాలో గూడు కోల్పోయిన బానోత్ అచ్చి,భూక్య సూర్య,బానోత్ పార్వతి,మాలోతు శ్రీధర్,జర్పుల హుని లకు ఒక్కొక్కరికి పదివేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. నిరుపేద గిరిజన కుటుంబాలు పడుతున్న అవస్థలను చూసి చలించిన రామారావు మానవతా దృక్పథంతో ఆ కుటుంబాలను ఆదుకున్నారు. దీంతో ఆ గిరిజన గ్రామ పెద్దలు విజయ ఫౌండేషన్ వ్యవస్థ అధ్యక్షులు మాలోతు రామారావుని అభినందించారు. బాధిత కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూక్య ప్రసాద్,భూక్య దాము,మాలోత్ రాజ్ పుత్ తదితరులున్నారు.

# జాతీయ రహదారుల అభివృద్ధికి సహకరించాలని

## మంత్రి నితిన్ గడ్కరి కి మంత్రి తుమ్మల వినతి
## సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరి



మే 6 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి ఖమ్మం జిల్లా జాతీయ రహదారుల అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం బేగంపేట విమానాశ్రయంలో మంత్రి తుమ్మల కేంద్రమంత్రి గడ్కరి తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని జాతీయ రహదారుల అభివృద్ధి, ఇతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. జాతీయ రహదారుల అభివృద్ధితో ప్రగతికి బాటలు పడుతాయన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు జాతీయ రహదారులను అభివృద్ధి చేసేందుకు సహకరించాలని తెలంగాణ ప్రభుత్వ పక్షాన మంత్రి తుమ్మల కోరారు. జాతీయ రహదారుల అభివృద్ధితో రాష్ట్రాల మధ్య సంబంధాలు పెరగడంతో పాటు ప్రధానంగా వాణిజ్య, పర్యాటక రంగాలు విశేషంగా అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ జాతీయ రహదారుల నిర్మాణంతో రాష్ట్రాల మధ్య దూరా భారం తగ్గుతుందని, అలాగే రెండు తెలుగు రాష్ట్రాలు శరవేగంగా అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా పరుగులు తీస్తుందని వివరించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ని జాతీయ రహదారుల అభివృద్ధికి సహకరించాలని కేంద్రమంత్రి కి వివరించారు. ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే కి రెండు వైపులా సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయడం వల్ల పరిసర నియోజకవర్గ గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉంటుందని కేంద్రమంత్రికి వివరించారు. ప్రజల సౌకర్యార్థం సర్వీసు రోడ్లు ఏర్పాటు చేయించాలని కోరారు. ఽజగ్గయ్యపేట నుంచి కొత్తగూడెం వయా వైరా మీదుగా 100 కిలోమీటర్ల జాతీయ రహదారికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన వెంటనే పనులు ప్రారంభం కావడానికి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ జాతీయ రహదారి నిర్మాణం వల్ల రెండు రాష్ట్రాల మధ్య దూర భారం తగ్గుతుందని, దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్రస్వామి కొలువై ఉన్న భద్రాచలానికి ఇరు రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు దూర భారం తగ్గించిన వారం అవుతామని పేర్కొన్నారు. అదేవిధంగా కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటు అవుతున్నందున ప్రయాణికులకు కూడా మెరుగైన సౌకర్యం అందుతుందన్నారు. ప్రపంచంలో రెండవ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఏర్పాటు అవుతుందని ఇక్కడికి వచ్చి చదువుకునే విద్యార్థులకు కూడా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా సింగరేణి గనులకు కొలువై ఉన్న కొత్తగూడెంకు జగ్గయ్యపేట నుంచి జాతీయ రహదారి నిర్మాణం వల్ల ఇరు రాష్ట్రాల మధ్య వాణిజ్య, పర్యాటక రంగాల అభివృద్ధికి దోహదపడుతుందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరికి రాష్ట్ర మంత్రి తుమ్మల వివరించారు. ఽఖమ్మం కొరివి రోడ్డు నుంచి అమరావతి నాగపూర్ గ్రీన్ ఫీల్డ్ హైవే కి ఏడు కిలోమీటర్ల లింకు రోడ్డు ను అనుసంధానం చేయాలని కోరారు. ఈ లింకు రోడ్డు వల్ల ఖమ్మం చుట్టూ రింగ్ రోడ్డు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఖమ్మం చుట్టూ ఉన్న నియోజకవర్గాల ప్రజలు ఖమ్మం నగరానికి సులువుగా దూర భారం తగ్గించుకొని చేరుకోవడానికి వీలుంటుందని చెప్పారు. మంత్రి తుమ్మల అడిగిన జాతీయ రహదారుల పనులకు కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు.

# జూన్ 13,14,15 తేదీలలో జాతీయస్థాయి తెలుగు నాటక పోటీలు



హనుమకొండ, మే 06(వుదయం జిల్లా ప్రతినిధి) : వరంగల్ జిల్లా రంగస్థలం కళాకారుల ఐక్యవేదిక తెలంగాణ ఆధ్వర్యంలో జూన్ 13 14 15 తేదీల్లో పోతన విజ్ఞాన పీఠం లో మూడు రోజులపాటు 16వ జాతీయస్థాయి తెలుగు నాటిక పోటీలను నిర్వహిస్తున్నట్లు వరంగల్ జిల్లా రంగస్థలం కళాకారుల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కాజీపేట తిరుమలయ్య, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్.ఎస్.ఆర్. మూర్తి తెలిపారు. మంగళవారం హనుమకొండ ప్రెస్ క్లబ్లో జరిగిన సమావేశంలో వారు వివరాలు వెల్లడించారు. వరంగల్ జిల్లా రంగస్థలం కళాకారుల ఐక్యవేదిక ఆంధ్రప్రదేశ్ శాఖ గా ఏర్పాటు 23 సంవత్సరాలు అవుతుందన్నారు. కొంతకాలం గుంటూరు కేంద్ర కార్యాలయం వరంగల్ జిల్లా శాఖగా ఏర్పడి 2006 వరకు కొనసాగిందని కాలక్రమేన తెలంగాణ రంగస్థలం కళాకారుల ఐక్యవేదిక గా, జిల్లా రంగస్థలం కళాకారుల ఐక్యవేదికగా 2011లో రిజిస్ట్రేషన్ కాబడిందన్నారు అప్పటినుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా తర్వాత ఉభయ రాష్ట్రాల ఆహ్వాన నాటిక పోటీలు పోటీలు జానపద కళారూపాలు ఉచిత నట శిక్షణ తరగతులు నిర్వహించి రాష్ట్రాల్లో ఉన్న రంగస్థలం కళాకారులను ఉన్నతగా తీర్చిదిద్దినట్లు, ఎంతోమంది కళాకారులను ఉత్తమ నటులుగా గుర్తించి ప్రోత్సాహంగా వారికి ఎన్నో సన్మాన సత్కారాలు నిర్వహించినట్లు తెలిపారు మూడు రోజులపాటు జరిగే నాటక పోటీలలో ఆంధ్ర ప్రాంతం నుంచి మూడు తెలంగాణ ప్రాంతం నుండి మూడు నాటికలు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ సంస్కృతిక సారధి చైర్మన్ మావిడాల హరికృష్ణ తోపాటు ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రారంభిస్తారని తెలిపారు. ఇందులో ప్రదర్శించిన ప్రతి నాటకకు రూ.15 వేలు ప్రదర్శనా పారితోషికము ఉత్తమ, ద్వితీయ నాటికకు రూ. 6 వేలు, రూ. 4 వేల నగదు బహుమతుల్ని ఇవ్వనున్నట్లు, వ్యక్తిగత ప్రైజులు కూడా అందిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి, తెలంగాణ రాష్ట్ర ఫిలిమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నుండి కొంత ఆర్థిక సహాయాన్ని కోరినట్లు, కవులు, కళాకారులు అభిమాన ప్రేక్షకులు అధిక సంఖ్యలో పాల్గొని మూడు రోజులు కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా వారు కోరారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు వేముల ప్రభాకర్, బిట్టవరం శ్రీధర్ స్వామి, సంయుక్త కార్యదర్శి కుసుమ సుధాకర్, కుడికాల జనార్ధన్, కోశాధికారి సాదుల సురేష్, కార్యవర్గ సభ్యులు మాలి విజయరాజ్, జూలూరి నాగరాజు పాల్గొన్నారు.

# మార్కెట్లోకి బజాజ్ వారి సరికొత్త గోగో ఆటోలి



వరంగల్ ఉదయం ప్రతినిధి మే 6. హనుమకొండ లోని హైగ్రీవ చారి గ్రౌండ్ లో నిత్యం కొత్త కాలానికి అనుకూలంగా టెక్నాలజీ మార్పుకు శ్రీకారం చుడుతున్నటువంటి ప్రముఖ సంస్థ బజాజ్ గతంలో పెట్రోలు , డీజిలు, సిఎన్జి వర్షంలతో ఆటోలు ప్రారంభించిన సంగతి అందరికీ తెలిసినదే కాలుష్య నివారణ కోసం, కొత్తగా బజాజ్ వారు సరికొత్త ఎలక్ట్రిక్ బజాజ్ గోగో ఆటోని లాంఛనంగా సంస్థ డైరెక్టర్ అయిన వెంకటరమణ ఆటోమొబైల్స్ వి రాజేంద్రప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి కొత్త గోగో ఆటోని ఆవిష్కరించారు. అనంతరం పత్రిక వారికి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ బజాజ్ గోగో ఆటో అతి చౌకైన ప్రయాణం అని ఆటో డ్రైవర్ల అందరికీ తక్కువ ఖర్చుతోనే సుదీర్ఘ ప్రయాణం చేయొచ్చని రెండు మోడల్ అని ప్రారంభించామని వివరాలు వెల్లడించారు అనంతరం దీనికి సంబంధించిన టెక్నీషియన్స్ దీనిలోని యొక్క రకాలు దీనిలో పనిచేసే విధానాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో టెక్నీషియన్స్, ఆటో యూనియన్లు ఆటో డ్రైవర్లు ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.


# పోలీస్ స్టేషన్ లను సందర్శించిన సిపి



హనుమకొండ, మే 06(వుదయం జిల్లా ప్రతినిధి) : వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్ మంగళవారం మామూనూర్ డివిజన్ పరిధిలోని మామూనూర్, ఏనుమాముల, గీసుగొండ పోలీస్ స్టేషన్లను సందర్శించారు. వరంగల్ పోలీస్ కమిషనర్గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా మామూనూర్ డివిజన్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సిపి సంబంధిత స్టేషన్ ఇన్స్పెక్టర్ను అడిగి తెలుసుకొవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి. స్టేషన్ పరిధిలో ఎన్నిసెక్టార్లు వున్నాయి, సెక్టార్వారిగా ఎస్.ఐలు నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సెక్టార్ ఎస్.ఐని అడిగి తెలిసుకోవడంతో పాటు స్టేషన్వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు పలుసూచనలు చేస్తూ ప్రతి స్టేషన్ అధికారి తప్పనిసరిగా రౌడీ ఇండ్లను సందర్శించి వారి స్థితిగతులపై ప్రత్యక్షంగా ఆరా తీయాలని, ఆర్థిక సైబర్ నేరాలకు సంబంధించి కేవలం కేసు నమోదు చేయడమే తమ బాధ్యతనే కాకుండా సైబర్ నేరాలకు సంబంధించి నేరానికి పాల్పడిన నేరస్థుల మూలాల కూడా దర్యాప్తు అధికారులు కనిపెట్టి నిందితులను అరెస్టు చేయాలని. ట్రై సిటి పరిధిలో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి క్రయ విక్రయాలపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని. నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకోసం నగరంలో నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు సూచించారు. పోలీస్ కమిషనర్ వెంట ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, మామూనూర్ ఏసిపి తిరుపతి ఇన్స్పెక్టర్లు రమేష్,రాఘువేందర్, మహేందర్ తో పాటు స్టేషన్ ఎస్.ఐలు పాల్గొన్నారు.

# ఘనంగా ఆశా డే ను నిర్వహణ.!

**-ఆశా, ఆరోగ్య కార్యకర్తలు సమన్వయతో పని చేయాలి**
**-డిప్యూటీ డెమో అనిల్ కుమార్బి**



వరంగల్, మే 06(వుదయం జిల్లా ప్రతినిధి) :ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చెన్నారావుపేట వైద్యాధికారి డాక్టర్ సరోజ ఆషా డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని మాట్లాడుతూ ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి వివరించడం జరిగినది.ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరారు. అనవసరమైన శస్త్రచికిత్సలు చేయకుండా సాధారణ ప్రసవాలు జరిగేటట్లు ప్రోత్సహించాలి అని సూచించారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని కోరారు. క్యాన్సర్, పాలియాటివ్ కేర్ సర్వేలో గుర్తించిన వారికి సేవలు అందించాలని కోరినారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని తెలిపారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరియు పల్లె దవఖానాలు ప్రజల ఆరోగ్య అవసరాలకు నిర్మించినారు. కాబట్టి సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని తెలిపారు. వైద్యాధికారులు , సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి సిబ్బంది విధుల గురించి తగిన సూచనలు చేశారు. సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు ఉంటాయని తెలిపినారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నది కాబట్టి ఎండాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలు నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, అంటువ్యాధులు, వడదెబ్బ గురించి ప్రజలలో అవగాహన కల్పించాలని, ఎండ దెబ్బకు గురి అయిన వారికి ప్రథమ చికిత్స చేయాలని మరియు ఎలాంటి వ్యాధులకు గురి అయిన వెంటనే వారికి తగిన చికిత్సలు అందించాలని కోరినారు. ఎండాకాలంలో ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో, ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు %ూ=ూ% కార్నర్ పెట్టాలని తెలిపినారు. డిప్యూటీ డెమో అనిల్ కుమార్ మాట్లాడుతూ ఆశా కార్యకర్తల ఆరోగ్య కార్యకర్తల సమన్వయతో పనిచేసి మంచి ఫలితాలు రాబట్టాలని ఉన్నతమైన సేవలందించాలని కోరినారు. సఖి సిబ్బంది వారు అందించు సేవలపై వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో సహకరించి అవసరమైన వారికి సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారిని డాక్టర్ సరోజ పల్లె దవఖాన డాక్టర్లు , డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సి హెచ్ ఓ భద్రయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ వసంత ఆరోగ్య పర్యవేక్షకులు ప్రేమలత, సువార్త , సఖి సిబ్బంది స్వప్న కేస్ వర్కర్, శోభారాణి లీగల్ కౌన్సిలర్, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ నుండి వచ్చిన సిబ్బంది పద్మలత, మౌనిక ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో 4 పాడి గేదెలు మృతి

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన అధికారులు**



జగిత్యాల జిల్లా ప్రతినిధి మే 06 ( వుదయం ): బుగ్గారం మండలం చందయ్యాపల్లెకు చెందిన 4 పాడి గేదెలు విద్యుత్ ఘాతంతో మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మంగళవారం ఉదయం గేదెలు మేతకోసం చిన్నాపూర్ గ్రామ శివారులోకి వెళ్లగా విద్యుత్ తీగలు తెగి కింద పడిపోవడంతో తీగలపై వెళ్తున్న చందయ్యాపల్లెకు చెందిన బియ్యాల చంద్రయ్య, గాదే లచ్చయ్య, చల్ల లచ్చయ్య, చల్ల భూమక్కలకు సంబందించిన 4గేదెలు మృత్యువాతపడ్డాని స్థానికులు తెలిపారు. పాడి గేదెలు మృతి చెందడం పట్ల రైతులు రోదిస్తు విద్యుత్ శాఖ పక్షాన నష్ట పరిహారం ఇప్పించాలని భాదిత రైతులు కోరుతున్నారు. ఈ సందర్భంగా సంఘంటనా స్థలాన్ని వెటర్నరీ అధికారులు తిరుపతి గౌడ్, ప్రశాంత్, విద్యుత్ జూనియర్ లైన్ మెన్ గిరి, చిన్నాపూర్ పంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్ లు సందర్శి%శీ%చారు.

# ఘనంగా పేట మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



మరికల్ మండల కేంద్రంలోని ఇందిరా గాంధీ చౌరస్తా దగ్గర మంగళవారం టిఆర్ఎస్ పేట మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి కార్యకర్తలు కేక్ కట్ చేసి హాస్పిటల్లో రోగులకు పండ్లు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు ప్రతి సంవత్సరం జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవాలని టిఆర్ఎస్ కార్యకర్తలు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎల్ తిరుపతయ్య కృష్ణారెడ్డి రాజా వర్ధన్ రెడ్డి రవికుమార్ విష్ణువర్ధన్ రెడ్డి వీర బసంత్ అశోక్ జోగు రామస్వామి కాని గంటి నారాయణ కె శ్రీనివాసులు పెంట నీది నర్సింలు సూరి టి చంద్రశేఖర్ నరసింహులు గౌడ్ సుధాకర్ గౌడ్ వెంకటేశం గౌడ్ అనంత రెడ్డి బాలకృష్ణయ్య హుస్సేన్ మొగులయ్య తో పాటు అధిక సంఖ్యలో టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# కుంగ్ ఫు ఇంటర్నేషనల్ ఛాంపియన్షిప్ 2025 విజేతలుగా వరంగల్ బాల,బాలికలు



వరంగల్ ఈస్ట్ మే 06 (వుదయం ప్రతినిధి): చెన్నై వేదికగా వి ఐ టి యూనివర్సిటీ నిర్వహించిన మనసురీరి కుంగ్ ఫు ఇంటర్నేషనల్ ఛాంపియన్షిప్ 2025 మన వరంగల్ కు చెందిన కే శృతి, ఆర్ జాహ్నవి, కె అర్చన, సిహెచ్ స్వస్తిక్ , గ్రాండ్ మాస్టర్ కిజిమీ లకు గోల్డ్ పొందారు. ఈ గోల్డ్ మెడల్ ముఖ్యఅతిథిగా విచ్చేసిన అందరికీ సుపరిచితుడైన సినిమా యాక్టర్ సుమన్ తల్వార్ చేతుల మీదుగా గోల్డ్ మెడలు అందజేయడం జరిగినది. ఈ ట్రైకాండో వ్యవస్థాపకుడైన ధనరాజు ని అందరూ ప్రశంసలతో అభినందించడం జరిగినది. గొలుపందిన బాలుర బాలికల తల్లిదండ్రులు, స్థానికులు టైక్వాండ వ్యవస్థాపకుడు ధనరాజ్ మన జిల్లాకు ఇంకా గొప్ప పేరు తీసుకురావాలని తెలిపారు.

# వేసవి శిబిరాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్



నారాయణపేట టౌన్ మే 06(వుదయం ప్రతినిధి) జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గ్రౌండ్ ఉన్నత పాఠశాలలో ప్రారంభమైన వేసవి శిబిరాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. శిబిరానికి వచ్చిన విద్యార్థులతో మాట్లాడారు. శిబిరంలో ఉపాధ్యాయులు ఏమేమి నేర్పిస్తున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. శిబిరానికి వచ్చే విద్యార్థులకు యోగా తో పాటు ఆంగ్లం, గణితము, భౌతిక శాస్త్రంపై మంచి పట్టు వచ్చేలా తర్ఫీదు ఇవ్వాలని అక్కడి ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా తొమ్మిదో తరగతి ఉత్తీర్ణత సాధించి పదో తరగతి కి వెళ్లే విద్యార్థులకు ఆయా సబ్జెక్టులలో సామర్థ్యాన్ని పెంచేలా ఇప్పటి నుంచే శిక్షణ ఇవ్వాలన్నారు. విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంచాలన్నారు. శిబిరంలో రోజూ వారీగా ఏ ఏ అంశాలలో శిక్షణ ఇచ్చారనే విషయాలను రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. అలాగే ఈ 15 రోజుల పాటు క్రమం తప్పకుండా తగిన ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆమె సూచించారు.

# మే 20న జరిగే సమ్మెను విజయవంతం చేయండి



నారాయణపేట టౌన్ మే 06(వుదయం ప్రతినిధి) శతాబ్ది కాలం నుంచి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను సవరించి, కొన్నింటిని రద్దుచేసి యజమానులకు అనుకూలంగా చేసినందుకు వ్యతిరేకంగా ఈ నెల 20న జరిగే సమ్మెను విజయవంతం చేయాలని ఆశ యూనియన్ సంఘం జిల్లా అధ్యక్షురాలు బాలమణి కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మె కార్యక్రమంలో నిర్వహించినట్లు దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్ డిఏ ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్ రద్దు చేయాలని వారు కోరారు.నారాయణపేట పట్టణ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్య అధికారి డాక్టర్ నరసింహారావుకి మంగళవారం ఆశలు సమ్మె నోటీసు అందజేశారు. ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పొడిగించడం ,సంఘం పెట్టుకొని సంఘటితంగా పోరాడే రాజ్యాంగపు హక్కును కాదనడం తదితర అనేక కార్మిక వర్గానికి నష్టం కలిగించే నాలుగు కార్మిక కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మే 20న జరిగే దేశవ్యాప్త కార్మిక కర్షక జాతీయ సమ్మెలో నారాయణపేట జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ఆశ కార్యకర్తలు నిరసన ప్రదర్శనలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాధిక, ఉమాదేవి, మున్నసుల్తానా బేగం తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలోని మరో 9 కేజీబీవీలను ఇంటర్ వరకు అప్గ్రేడ్

**-పదర కేజీబీవీలో ఇంటర్ అకౌంటింగ్ విద్యా తరగతులు**
**-నూతనంగా కేజీబీవీల్లోను ఆర్టిఫీషియల్ ఇంటలిజేన్స్**
**-జిల్లాలో 20 కేజీబీవీల్లో ఇంటర్ వరకు తరగతులు**
**-నాణ్యమైన విద్య, పౌష్టిక ఆహారం లభ్యం**





నాగర్ కర్నూల్ మే 06(వుదయం ప్రతినిధి) జిల్లాలో మరో 9 కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)ను ఇంటర్మీడియట్ వరకు అప్ గ్రేడ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నాగర్ కర్నూల్ జిల్లాలో గతేడాది వరకు 11 కేజీబీవీల్లో ఇంటర్ తరగతులు కొనసాగగా. ఈ విద్యా సంవత్సరం నుంచి 9 కేజీబీవీలనూ అప్గ్రేడ్ చేసి ఇంటర్ తరగతులను రానున్న విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ మొదటి సంవత్సరం తరగతులను ప్రారంభించనున్నారు. జిల్లాలోని 20 కేజీబీవీల్లో 5,740 మంది బాలికలు చదువుకుంటుండగా వారికి ప్రభుత్వం అన్ని రకాల వసతి సౌకర్యాలను కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందిస్తున్నది. బాలికలకు భద్రతతో పాటు మంచి విద్య అందుతుండడంతో కేజీబీవీలలో తమ పిల్లలను చేర్పించడానికి తల్లిదండ్రులు ఉత్సాహం చూపుతున్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో. జిల్లాలోని నాగర్ కర్నూల్, తిమ్మాజీపేట, బిజినపల్లి, తాడూరు, తెలకపల్లి, పెద్ద కోత్తపల్లి, కొల్లపూర్, పెంట్లవెల్లి, కోడేర్, కల్వకుర్తి, వెల్దండ, ఊరుకొండ,చారకొండ, వంగుర్, ఉప్పునుంతల, అచ్చంపేట, బల్మూర్, లింగాల, అమ్రాబాద్, పదరా మండలాల్లో కేజీబీవీలు ఉన్నాయి. జిల్లాలో ప్రస్తుతమున్న 20 కేజీబీవీల్లో 5,740 మంది బాలికలు చదువుకుంటున్నారు. కేజీబీవీలలో నాణ్యమైన విద్య బాలికా విద్యను ప్రోత్సహించడానికి ప్రభుత్వం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలను ఏర్పాటు చేసింది. వీటిలో ఆరో తరగతి నుంచి విద్యార్థినులను చేర్చుకుంటారు. ఒక్కో కేజీబీవీలో 10వ తరగతి వరకైతే 200 మందికి, ఇంటర్ వరకైతే 360 మందికి ప్రవేశాలు కల్పిస్తారు. అన్ని పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో నాణ్యమైన విద్యను అందిస్తున్నారు. ఉచిత విద్యతో పాటు బాలికలకు ఏడాదిలో రెండు జతల యూనిఫాం, పాఠ్య పుస్తకాలు, నోట్బుక్స్, బెడ్షీట్లు, దుప్పట్లు, కాస్మోటిక్స్ చార్జీలను తదితర వాటిని ఉచితంగా అందజేస్తున్నారు. ప్రతిరోజూ బాలికలకు నాణ్యమైన పోషకాహారాన్ని అందిస్తున్నారు. వారానికి నాలుగు సార్లు గుడ్లు, ఒక మాసంలో రెండు రోజులు మటన్, నాలుగు సార్లు చికెన్ అందిస్తున్నారు. పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేసి విద్యార్థినులకు మినరల్ వాటర్ను సరఫరా చేస్తున్నారు. చలికాలంలో స్నానాలు చేయడానికి వేడినీళ్లు అందించాలన్న ఉద్దేశంతో ప్రతి పాఠశాలలో వాటర్ హీటర్లను ఏర్పాటు చేశారు. బాలికలకు విద్యతో పాటు చేతి వృత్తులలో కూడా ఉపాధ్యాయులు శిక్షణ ఇస్తున్నారు. 11 ఇంటర్ కేజీబీవీలలో ఇంటర్ తరగతులు ఇప్పటివరకు జిల్లాలోని 11 కేజీబీవీలలో ఇంటర్ తరగతులను కొనసాగిస్తున్నారు. నాగర్ కర్నూల్ ఎంపీసీ/ బైపిసి, బీజీనపల్లి సీఈసీ/ ఎంపీహెచ్డబ్ల్యు, తెల్కపల్లి సీఈసీ/ ఎంపిహెచ్డబ్ల్యు, కల్వకుర్తి సీఈసీ/ ఎం పి హెచ్ డబ్ల్యు,బల్మూర్ సీఈసీ/ ఎంపిహెచ్డబ్ల్యు, లింగాల ఎంపీసీ/ బైపిసి, కొల్లాపూర్ ఎంపీసీ /బైపిసి, వెల్దండ ఎంపీసీ /బైపిసి, చారకొండ ఎంపీసీ/ బైపీసీ, పెంట్లవెల్లి ఎంపీసీ/ బైపిసి రాయాల్ గండి అమ్రాబాద్ ఎంపీసీ/ బైపీసీ మండలాల్లోని కేజీబీవీలు ఇంటర్ వరకు ఉండగా రానున్న నూతన విద్యా సంవత్సరం నుంచి అచ్చంపేట ఎం పి హెచ్ డబ్ల్యు/ఆర్టిఫిషియల్ ఇంటలిజెంట్స్, కోడేరు కంప్యూటర్ సైన్స్/ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, పదరా సీఈసీ/ అకౌంటింగ్, పెద్దకొత్తపల్లి కంప్యూటర్ సైన్స్/ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్స్/ఎం పి హెచ్ డబ్ల్యు, తాడూరు సీఈసీ/ ఎంపీహెచ్డబ్ల్యు, తిమ్మాజీపేట సీఈసీ/ ఎంపీహెచ్డబ్ల్యు, ఉప్పునుంతల సీఈసీ/ ఎంపీహెచ్డబ్ల్యు, ఊరుకొండ ఎం పి హెచ్ డబ్ల్యు/ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వంగూరు సీఈసీ/ ఎంపీహెచ్డబ్ల్యూ, మండలాల్లోని 9 కేజీబీవీలను ఇంటర్ వరకు అప్గ్రేడ్ చేసిన కేజీబీవీలో 2025-26 నూతన విద్యా సంవత్సరం నుంచి మొదటి సంవత్సరం ఇంటర్ తరగతులను ప్రారంభించనున్నారు. 7 కేజీబీవీలలో ఎంపీసీ, బైపీసీ కోర్సులు ఉండగా కొన్నిచోట్ల సీఈసీ, ఎంపీహెచ్డబ్ల్యూ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. నాలుగు కేజీబీవీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తరగతులను సైతం నిర్వహించనున్నారు. పదర కేజీబీవీలో అకౌంటింగ్ విద్యా తరగతులను నిర్వహించనున్నారు. నల్లమల్ల ప్రాంతంలోని బాలికలు అకౌంటింగ్ విద్యలో కొనసాగుతే చార్టెడ్ అకౌంట్, బ్యాంకింగ్ రంగంలో రాణించేందుకు మరిన్ని అవకాశాలు మెరుగుపడతాయి. కేజీబీవీలలో బాలికలకు మంచి విద్యతో పాటు భద్రత కూడా ఉంటుండడంతో తల్లిదండ్రులు వీటిలో చేర్పించడానికి ఉత్సాహం చూపిస్తున్నారు. బాలికలు ఆత్మస్థైర్యంతో రాణించేలా శిక్షణా తరగతులు కేజీబీవీల్లో విద్యార్థినులకు చదువుతోపాటు భోజనం, ఇతర వసతి సౌకర్యాలను సమకూరుస్తున్నాం. ఇంటర్ పూర్తికాగానే విద్యార్థినులు ఎంసెట్, నీట్, టిటిసి, డిఎడ్, లా సెట్ పరీక్షలు రాసేలా ప్రోత్సహిస్తూ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నాం. వృత్తి విద్య కోర్సులతోపాటు కుట్లు, అల్లికలు, కరాటే వంచి వాటిల్లో శిక్షణ ఇవ్వడంతోపాటు భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను సులభంగా ఎదుర్కొనేలా వారిని పలు కార్యక్రమాల ద్వారా తీర్చిదిద్దుతున్నాం. నూతనంగా ఇంటర్ వరకు అప్ గ్రేడ్ అయిన కేజీబీవీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తరగతులను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. జిల్లా కేజీబీవీల పర్యవేక్షణ అధికారిని ఇటికెల శోభారాణి కేజీబీవీలకు ఆదరణ పెరిగింది పేదరికంతో అర్ధాంతరంగా బదులకు దూరమైన వారు, తల్లిదండ్రులు కోల్పోయిన బాలికలకు ఉచిత విద్యాభ్యాసం కోసం ఏర్పాటు చేసిన కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలు (కేజీబీవీ) బాలికకు బాసటగా నిలుస్తున్నాయి. విద్యతోపాటు భోజనం, వసతి సౌకర్యాలను సమకూరుస్తుండటంతో గ్రామీణ ప్రాంత బాలికలు వాటిపై మొగ్గు చూపుతున్నారు. 2005లో ఏర్పాటు చేసిన వాటికి మొదట్లో ఆదరణ తక్కువే ఉన్నా.. ఇప్పుడు ప్రవేశాలకు పోటీ నెలకొంది. 6-10వ తరగతి వరకు మొదట్లో వాటిల్లో బోధించగా, 2018లో పలు కేజీబీవీల్లో ఇంటర్ విద్య ప్రవేశపెట్టారు. కొన్నింటికే పరిమితమైన ఇంటర్ విద్యను మిగిలిన అన్నింట్లో ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా ఇంటర్ తరగతులకు అవసరమైన చర్యలు తీసుకుంటాం. నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్

# పక్కా ప్రణాళికతో చదివితే విజయం సాధ్యం నారాయణపేట ఎస్సై వెంకటేశ్వర్లు



నారాయణపేట టౌన్ మే 06(వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా కేంద్రంలోని బికేఎస్ కోచింగ్ సెంటర్ లోని విద్యార్థులకు చదువుపై శ్రద్ధ, పోటీ పరీక్షలకు సన్నద్ధ, సైబర్ నేరాలు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, సెల్ఫోన్ వినియోగానికి దూరంగా ఉండాలని తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణపేట టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండి చదువుపై పట్టు సాధించాలని, ఏకాగ్రతతో ప్రణాళికబద్ధంగా చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో ప్రభుత్వ ఉద్యోగం పొందడం సులువు కాదని, గట్టిగా ప్రయత్నిస్తే, అసాధ్యం ఏమీ ఉండదని ఎస్సై అన్నారు. నిరంతర శ్రమ, అహర్నిశలు కృషిచేసినప్పుడు కోరుకున్న స్థాయికి చేరుకోగలమని పేర్కొన్నారు. అలాగే నిరుద్యోగ అభ్యర్థులు తల్లిదండ్రుల కలలను సాకారం చేయడంతో పాటు, తమ పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకురావాలని, లక్ష్యాలను నిర్దేశించుకుని చదివి విజయం సాధించాలని ఆయన తెలిపారు. అలాగే సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలు పాటించాలని సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎవరైనా అత్యవసర సమయంలో డయల్ 100 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి కే ఎస్ కోచింగ్ డైరెక్టర్ నవిత బి కే ఎస్, వెంకట్ రాములు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరు భూభారతి చట్టంపై అవగాహన పెంచుకోవాలి. ఎమ్మెల్యే రేవూరి.

### నూతన రెవెన్యూ చట్టం తో భూ సమస్యలకు పరిష్కారం. కలెక్టర్ ప్రావీణ్య..



పరకాల మే 6 (వుదయం ప్రతినిధి) భూభారతి నూతన రెవెన్యూ చట్టం అమల్లో భాగంగా హనుమకొండ జిల్లాలోని నడికూడ మండలాన్ని పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేయగా మంగళవారం మండలంలోని ముస్త్యాల పల్లి మరియు సర్వాపూర్ గ్రామాల్లో జరిగిన సదస్సులో జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి రెవెన్యు సదస్సులో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలను పరిశీలించి, రైతులు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టం అనేది మేధావులు, రైతు సంఘాలు, అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతిని తీసుకు వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వస్తే ధరణి స్థానంలో భూ భారతి తెస్తామని చెప్పిన ప్రకారం సీనియర్ అధికారులతో అన్ని రాష్ట్రాల్లో విచారణ చేసి సులువైన పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చామన్నారు. అన్నిరకాల భూసమస్యలు పరిష్కరించడమే కాకుండా వారికి భూధార్ కార్డును కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. కొత్త చట్టం ప్రకారం కింది స్థాయి అధికారుల వద్ద తప్పు జరిగితే పైస్థాయి అధికారులు న్యాయం చేసే అవకాశం ఉందన్నారు. అలాగే ధరణిలో లేని అనేక వెసలుబాట్లు భూభారతిలో ఉన్నాయన్నారు. తహసీల్దార్ ద్వారా ఏదేని పొరపాటు జరిగితే ఆర్డిఓ, ఆర్డిఓ నుండి కలెక్టర్, కలెక్టర్ నుండి భూ ట్రిబ్యునల్ నకు వెళ్ళడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఉచిత న్యాయ సహాయ సేవలు అందించడానికి అవకాశం కల్పించారని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ ద్వారా అనేకమంది పేద రైతులు ఇబ్బందులకు గురయ్యారని వేల ఎకరాల భూములు గల్లంతయ్యాయని తెలిపారు. భూ సమస్యలు లేని నియోజకవర్గం గా తీర్చిదిద్దుతానని, గ్రామంలో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి గ్రామ రెవెన్యూ పరిధిలో త్వరలోనే ఫ్లెక్సీ ల రూపంలో ఏర్పాటు చేస్తామన్నారు. భూ సమస్యల పరిష్కారానికి ఇంత పకడ్బందీగా సరళమైన పద్ధతిలో నిర్వహించడం చారిత్రాత్మకం అని అన్నారు.

# ప్రజలకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమం

### ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు



గద్వాల మే 6 (వుదయం ప్రతినిధి) ట్రాఫిక్ రూల్స్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని గద్వాల్ ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు తెలియజేశారు. మంగళవారం గద్వాల్ రూరల్ పరిధిలో ట్రాఫిక్ ఎస్ఐ ఆధ్వర్యంలో ఆటోపై ట్రాఫిక్ సంబంధించి జాగ్రత్తలు తెలియజేసే స్టిక్కర్లను అతికించి,మైక్ ద్వారా ట్రాఫిక్ రూల్స్ పై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు మాట్లాడుతూ ప్రజలకు రక్షణ కల్పించేందుకు ట్రాఫిక్ రూల్స్ అమలు చేస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు క్షేమంగా గమ్యం చేరాలన్నదే పోలీసుల లక్ష్యమని ఆయన తెలియజేశారు. మద్యం తాగి వాహనాలు నడపరాదు, సెల్ఫోన్ డ్రైవింగ్ అనర్ధదాయకం, వేగం కన్నా ప్రాణం మిన్న, హెల్మెట్ ధరించి క్షేమంగా గమ్యం చేరండి అని ట్రాఫిక్ రూల్స్ వివరించడం జరిగింది. అలాగే ఆపద సమయంలో ఎమర్జెన్సీ నెంబర్లకు ఫోన్ చేసి సాయం పొందాలని సూచించారు. లైసెన్స్,ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ ఆటోలను నిలుపవద్దని, రోడ్డు పక్కనే ప్రయాణికులను దింపాలని సూచించారు. రోడ్డుప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను దగ్గరలోని ఆసుపత్రులకు తరలించాలని ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు పలు సూచనలు చేశారు. మద్యం సేవించి వాహనం నడపరాదని, తక్కువ దూరం ఉన్న రాంగ్ రూట్ లో ప్రయాణించవద్దని తెలిపారు. రోడ్డు మీద వెళుతున్నప్పుడు ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా డ్రైవింగ్ చేయాలన్నారు. అతివేగం ప్రమాదకరమని జాగ్రత్తగా వాహనాలు నడపలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్ఐ అన్నారు. ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించి వాహనాలు నడిపితే వాహనాలను సీజ్ చేయడంతో పాటు,లైసెన్సును రద్దు చేస్తామన్నారు. రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ, తాము క్షేమంగా ఉండడంతో పాటు ఎదుటివారు కూడా క్షేమంగా ఉండే విధంగా నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

### మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డెప్ప, వైస్ చైర్మన్ కుమార్



అలంపూర్ మే 6 (వు దయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మండలం సుల్తానాపురం గ్రామంలో అలంపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మేన్ బింగిదోడ్డి దోడ్డేప్ప, వైస్ చైర్మెన్ పచ్చర్ల కుమార్, అధికారులతో కలిసి బుధవారం వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించార. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ బింగిదొడ్డి దొడ్డెప్ప మాట్లాడుతూ రైతులు పండించిన పంటను స్వయంగా కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి విక్రయించాలన్నారు. కొనుగోలు కేంద్రం దగ్గర మధ్యవర్తులకు దళారులకు సంప్రదించకుండా నేరుగా రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి విక్రయించాలన్నారు. కొనుగోలు కేంద్రం దగ్గర ఎలాంటి సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ బింగిదొడ్డి దొడ్డెప్ప తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో అలంపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అడ్డాకుల రాము, ఊట్కూర్ నరసన్న గౌడ్, క్యాతూర్ చంద్రశేఖర్ రెడ్డి, సుల్తానాపురం మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, అలంపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ గౌడ్, లాల్ నాయుడు, రామాంజనేయులు, యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ నరసింహ, వెంకటేష్, మహిళా సంఘాల వారు కాంగ్రెస్ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# ధరణి సమస్యలు భూ భారతి చట్టంతోనే పరిష్కారం

### జిల్లా కలెక్టర్ బియం.సంతోష్



అలంపూర్ మే 6 (వుదయం ప్రతినిధి) రైతులు భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకుని తమ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు. మంగళవారం ఇటిక్యాల మండలం వావిలాల గ్రామంలో ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యూ సదస్సుకు కలెక్టర్ పాల్గొని,ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి,వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెడుతున్న భూ భారతి (ఆర్వోఆర్) చట్టం అమలులో భాగంగా జిల్లాలో ఇటిక్యాల మండలాన్ని పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 28 జిల్లాలోని 28 మండలాల్లో భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహించబడుతున్నట్లు తెలిపారు. ధరణీ స్తానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. గతంలో భూ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు అధికారుల వద్దకు వెళ్లాల్సి వచ్చేదని, ఇక ఇప్పుడు అధికారులు ప్రజల వద్దకు వచ్చి,వారి అర్జీలను ప్రత్యక్షంగా స్వీకరిస్తున్నారని తెలిపారు. భూభారతి చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి,అర్హులను గుర్తించి ఈ నెలాఖరులోపు వారికి సంబంధించిన ఉత్తర్వులు జారీ చేస్తామని తెలిపారు. మొదటి రోజు భూ సమస్యలపై గోపాల్ దీన్నే గ్రామంలో 21 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. భూ సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులు పూర్తిగా ఉచితంగా స్వీకరించబడుతున్నాయని,మీ సేవా కేంద్రాల్లో ఫీజు ఉంటుందని, ఈ సదస్సుల్లో మాత్రం రైతులు ఎటువంటి ఫీజు లేకుండా తమ హక్కుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, పెండింగ్ సాదా బైనామా,సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం వంటి వాటిని పరిష్కరిస్తున్నామన్నారు. భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, ఇటిక్యాల తహసీల్దార్ వీర భద్రప్ప, ఎర్రవల్లి తహసీల్దార్ నరేష్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎమ్మెల్యే జారె



మే 6 దమ్మపేట, (వుదయం ప్రతినిధి ): ఇందిర సౌర జలవికాసం అనే నూతన పథకం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన శుభసందర్భంలో ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా పోడు పట్టాలు పొందిన రైతులు వ్యవసాయ రంగంలో ముందుంటూ అభివృద్ధి చెందాలనే ఆలోచనతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొదటిసారిగా పైలట్ ప్రాజెక్టు కింద చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామాన్ని ఎంపిక చేసిన నేపథ్యంలో ఈనెల 10వ తారీకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆర్థిక ప్రణాళిక విద్యుత్ శాఖల మంత్రివర్యులు శ్రీ భట్టి విక్రమార్క ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న సందర్భంలో బెండాలపాడు గ్రామంలో జరుగుతున్న ఏర్పాట్లను ఐటిడిఏ పీవో బి రాహుల్ గారు,స్థానిక ఎంపీడీవో అశోక్ , ఎమ్మార్వో సంధ్యారాణి , వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించి ఈ కార్యక్రమం విజయవంతం అవ్వడానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని సూచించిన గౌరవ శాసనసభ్యులు జారె ఆదినారాయణ

# హృదయ పూర్వక పెళ్లిరోజు శుభాకాంక్షలు



గద్వాల మే 6 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా రెండవ రైల్వే గేట్ వీధికి చెందిన జగదీష్, వరలక్ష్మి దంపతులు 30 సంవత్సరాలు పూర్తి చేసుకొని 31వ వసంతంలోకి అడుగు పెడుతున్న వారికి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు. ఇటువంటి వివాహ వేడుకలు ముందు ముందు ఇంకా ఎన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దేవుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఆ దంపతులకు ఉండాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుని కోరుకుంటున్నానని బి ఆర్ కె న్యూస్ రిపోర్టర్ రామాంజనేయులు తెలిపారు.

# హన్మంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు.



కుత్బుల్లాపూర్, మే 6,(వుదయం ప్రతినిధి),కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నరసింహ యాదవ్, కూకట్పల్లి నియోజకవర్గ నాయకులు సతీశ్ రెడ్డి, తదితరులు పాల్గొని కోలన్ హన్మంత్ రెడ్డిని ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# సొంత ఖర్చులతో తాగునీటి సౌకర్యం కల్పించిన పళ్ళ అనిల్ కుమాం

నారాయణపేట టౌన్ మే 06(వుదయం ప్రతినిధి) నారాయణపేట పట్టణంలోని పదో వార్డు వీధికి చెందిన పళ్ళ అనిల్ కుమార్ తన సొంత ఖర్చులతో వార్డు ప్రజలకు తాగునీటి సౌకర్యాన్ని కల్పించారు. వార్డులో వెలసినటువంటి ఎల్లమ్మ ఆలయం దగ్గర భక్తులకు నీటి ఇబ్బందులు ఉండడంతో అదే వార్డుకు చెందిన పెద్దలు కాంగ్రెస్ పార్టీ వార్డ్ ఇంచార్జ పళ్ళ అనిల్ కుమార్ దృష్టికి తీసుకు పోయారు. స్పందించిన ఆయన వెంటనే మరమ్మతులు చేపట్టి నీటి సౌకర్యాన్ని కల్పించారు. తన సొంత ఖర్చుతో పైప్ లైన్ ఒక వాటర్ ట్యాప్ కనెక్షన్ ఇప్పించారు. తాగునీటి సౌకర్యం కల్పించినందుకు ప్రజలు పళ్ళ అనిల్ కుమార్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాసూరు గోవిందప్ప, నీలి శ్రీనివాస్, నీలి వెంకటేష్, చింటూ, రమేష్ గౌడ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఊరుకొండ పేట ప్రభుత్వ పాఠశాలలో సమ్మర్ క్యాంప్ వ్యాయామ ఉపాధ్యాయుడు జగన్



ఊర్కొండ న్యూస్ 06 (వుదయం ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లాలో 29 ప్రభుత్వ పాఠశాలలో సమ్మర్ క్యాంపు లను ప్రారంభించాలని గౌరవ జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశించనైనది. ఈ వేసవి శిబిరంలో కమ్యూనికేషన్ స్కిల్స్, డాన్స్, ఇండోర్ గేమ్స్, బేసిక్ మ్యాథ్స్ స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లీష్,ఆర్ట్, క్రాఫ్ట్ తదితర అంశాల్లో నిపుణులు మెళుకువలు నేర్పిస్తారు అన్నారు విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమ్మర్ క్యాంపు నిర్వహించడానికి ఒక పాఠశాలకి వంద మంది విద్యార్థులకు యూనిట్ కాస్ట్ 50 వేల చొప్పున కేటాయించబడింది. దానిలో భాగంగా నలుగురు విద్యా వాలంటీర్లని (ఆర్ట్ లేదా క్రాఫ్ట్ లేదా డాన్స్ లేదా స్పోకెన్ ఇంగ్లీష్ లేదా బేసిక్ మ్యాథ్స్ స్కిల్స్ %శీతీ% యోగా) అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా నియామకం చేసుకోవాలని సూచించారు. దీనికిగాను పాఠశాల హెడ్ మాస్టర్ నలుగురు వాలంటీర్లని తీసుకొని, 15 రోజులపాటు ఈ క్యాంపు నిర్వహించాలని ఆదేశించినది. జిల్లా విద్యాశాఖ అధికారి నాగర్ కర్నూల్

# సంస్థాగతంగా కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి: మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



మానకొండూర్ 06 (వుదయం ప్రతినిధి): సంస్థాగతంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కరీంనగజర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఎల్.ఎం.డీ కాలనీలో క్యాంపు కార్యాలయం (ప్రజాభవన్)లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన అధ్యక్షతవహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు వీలుగా పార్టీ నూతన కమిటీల ఏర్పాటుకు అధిష్టానం శ్రీకారం చుట్టిందన్నారు. అందులో భాగంగా బ్లాక్, మండల పార్టీ అధ్యక్ష పదవులకు ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల వారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. పార్టీని పటిష్టపర్చడంలో భాగంగా అవసరమైతే చేర్పులు,మార్పులు తప్పవన్నారు. పదవుల భర్తీలో అన్ని కులాలను పరిగణలోకి తీసుకొని సమతుల్యత పాటిస్తామని, నియాకమాల్లో యువతకు ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పార్టీ కోసం అందరు కష్టపడి పని చేయాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని ఆయన కోరారు. పార్టీని బలహీనపర్చే చర్యలకు ఎవరూ పూనుకోవద్దని ఆయన హితవు పలికారు. ఈ సమావేశంలో టీపీసీసీ పరిశీలకులు నామిండ్ల శ్రీనివాస్, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షులు బండారి రమేశ్ (తిమ్మాపూర్ ), నందగిరి రవీంద్రచారి(మానకొండూర్), గోపగోని బస్వయ్యగౌడ్ (శంకరపట్నం),ముస్కు ఉపేందర్ రెడ్డి (గన్నేరువరం), ముక్కిస రత్నాకర్ రెడ్డి (బెజ్జంకి),కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి(ఇల్లంతకుంట),బెజ్జంకి మండల పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు పోతరవేణి పోచయ్య ముదిరాజ్, మానకొండూర్, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్లు మర్రి ఓదెలు యాదవ్, పులి కృష్ణ, వైస్ చైర్మన్లు తిరుమల్ రెడ్డి, నాంపల్లి తిరుపతి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూలం దేవేంద్ర(మానకొండూర్ ), జ్యోతి (ఇల్లంతకుంట ), పార్టీ నాయకులు పసుల వెంకట్, గుడిసె అయిలయ్య యాదవ్, లింగాల మల్లారెడ్డి, గోపు మల్లారెడ్డి, మోరపల్లి రమణారెడ్డి,అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, తాళ్లపల్లి సంపత్ గౌడ్,ద్యావ శ్రీనివాస్ రెడ్డి, అట్ల అనిల్, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, పోలు రాము, పోలు రమేశ్, ఆశిక్ పాషా, కొమ్మెర రవీందర్ రెడ్డి, బొడ్డు సునిల్, చెప్యాల శ్రీనివాస్ గౌడ్, కోండ్ర సురేష్, కనకం అశోక్, పెంచాల రాజయ్య, కనకం కుమార్, బుర్ర శ్రీకాంత్,అక్కరవేణి రమేశ్, బండి మల్లేశం, సాయిరి దేవయ్య, బోల్ల మురళీ, మాడ తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించిన

### జిల్లా కలెక్టర్ బి.ఎమ్ సంతోష్



గద్వాల మే 6 (వుదయం ప్రతినిధి) పదవ తరగతి పరీక్ష%-%2025లో ఉత్తమ ప్రతిభను కనబర్చిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అభినందించారు. మంగళవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రభుత్వ, రెసిడెన్షియల్ పాఠశాలల నుండి పదవ తరగతి పరీక్షల్లో 550 మార్కులపైగా సాధించిన 34 మంది ప్రతిభావంతులైన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. ప్రతి విద్యార్థి వారి భవిష్యత్ ప్రణాళికల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జోగులాంబ గద్వాల జిల్లా పదవ తరగతి ఫలితాలలో రాష్ట్రంలో 32వ స్థానం నుండి 26వ స్థానానికి పురోగతి సాధించి, 10.36% పెరుగుదలతో ఉత్తమ ఫలితాన్ని సాధించినట్లు తెలిపారు. విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే క్రమశిక్షణ,కష్టపడే తత్వం, తమపై పూర్తి నమ్మకం కలిగి ఉండాలని అన్నారు. మంచి ఫలితాలు సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని, ఇంటర్మీడియట్ దశ విద్యార్థుల భవిష్యత్తుకు దిశను నిర్ణయించే కీలక దశగా ఉండటంతో, ఈ సమయంలో ప్రతి విషయాన్ని లోతుగా అర్థం చేసుకుంటూ, సమయాన్ని ప్రతిదినం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హార్డ్ వర్క్ మాత్రమే కాదు, స్మార్ట్ వర్క్ కూడా ఈ రోజుల్లో చాలా అవసరమని సూచించారు. టెక్నాలజీని మంచి ప్రయోజనాల కోసం ఉపయోగించడం చాలా ముఖ్యమైందని అన్నారు. మంచి స్నేహితులతో ఉండాలని, చెడు అలవాట్లను దూరం ఉంచాలని సూచించారు. విద్యతో పాటు శారీరక ఆరోగ్యం కూడా ముఖ్యమని, ప్రతి రోజూ విద్యార్థులందరూ వ్యాయామం చేయాలని సూచించారు. ప్రపంచం వేగంగా అభివృద్ధి చెందుతున్నందున, విజయం సాధించడానికి ప్రతి రోజూ నిరంతరం అభివృద్ధి, అప్డేట్ అవ్వాలన్నారు. భవిష్యత్తులో ఇంకా మెరుగైన ఫలితాల కోసం మరింత కృషి చేసి విద్యారంగాన్ని మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందిస్తోందని, ఉత్తమ రెసిడెన్షియల్ సౌకర్యాలు, ఉచిత విద్య, ఆహారం అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు ప్రభుత్వం మెస్స్ ఛార్జీలను 40% పెంచినట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని, భవిష్యత్తులో ప్రతి విద్యార్థి తమ లక్ష్యాలను సాధించి, సమాజానికి సహాయం చేస్తూ, దేశ అభివృద్ధిలో భాగస్వామి కావాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. జిల్లాలో పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు విశేష కృషి చేసిన, ఉపాధ్యాయులకు, విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.ఓ అబ్దుల్ గని, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదానికి గురై నష్టపోయిన మొక్కజొన్న రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటం.

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.



పరకాల మే 6 (వుదయం ప్రతినిధి): మొగిలి చర్ల శివారులో ఆదివారం భారీ అగ్నిప్రమాదం జరిగి మొక్కజొన్నచేలు,రోడ్డుపై ఆరబోసిన మొక్కజొన్నలు, పొట్టుతో ఉన్న మొక్కజొన్న కంకులు తగులపడ్డాయి. మంగళవారం నష్టపోయిన రైతులను, భారీ అగ్ని ప్రమాదానికి కాలిపోయిన మొక్కజొన్న పంటలను, రోడ్డుపై ఆరబోసిన మొక్కజొన్న కల్లాలను రైతులు అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలను రైతుల నుండి ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. నష్టపోయిన రైతుల పూర్తి వివరాలు ప్రభుత్వానికి అందజేయాలని అధికారులను ఆదేశించారు. పంట నష్ట పోయిన రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దన్నారు. నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని, ప్రభుత్వం నుండి అందాల్సిన నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని అన్నారు.

# మోసానికి మారుపేరు కాంగ్రెస్...

సీఎం పై చీటింగ్ కేసు పెట్టాలి...




జగిత్యాల మే 06 (వుదయం ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం కోసం అడ్డగోలు హమిలిచ్చి ఇప్పుడు ఆర్థిక పరిస్థితి బాగాలేదని మాట్లాడిన ముఖ్యమంత్రి అన్ని వర్గాల ప్రజలను మోసగించాడని వెంటనే చీటింగ్ కేసు నమోదు చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిల్ల సత్యనారాయణ డిమాండ్ చేశారు మంగళవారం ఆయన మీడియా కు ప్రకటన విడుదల చేశారు రాష్ట్రంలో అధికారం లోకి రావడానికి అడ్డగోలు హామీలను కాంగ్రెస్ పార్టీ, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చారన్నారు తీరా ఏడాది గడిచాక ఆర్థిక పరిస్థితి బాగా లేదంటూ బోగస్ మాటలు మాట్లాడుతున్నారన్నారు రైతులకు ఏడాదికి రైతు భరోసా పదిహేను వేలు ఇస్తామని రెండు పంటలు గడిచినా జాడలేదన్నారు లక్ష రుణమాఫీ 5 వందల బోనస్ అంటూ రైతులకు ఆశలు కల్పించి కాంగ్రెస్ పార్టీ మోసగించిదన్నారు ఏడాదిన్నర కాలంలో ఐదు వందల మంది రైతులు చనిపోతే రైతు భీమా ఇవ్వలేదన్నారు గృహజ్యోతి మహాలక్ష్మి పథకాల క్రింద ఐదు వందలకే సిలిండర్ 18 ఏండ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు 2 వేల 5 వందల నగదు కల్యాణ లక్ష్మి క్రింద తులం బంగారం ఇస్తానని ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని సత్యనారాయణ అన్నారు ఇలా ఎన్నో హామీలను ఇచ్చి వాటన్నింటిని ఎగొట్టడం ప్రజలను మోసాగించడం బాధాకరమన్నారు అధికారం లోకి వచ్చి ఉచితాలు మంచిది కాదని మాట్లాడిన మంత్రి తుమ్మల చేసిన వ్యాఖ్యలు ఏరు దాటక తెప్ప తగలెసినట్లుందన్నారు ఇలా స్వార్థం కోసం ప్రజలను మోసగించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చీటింగ్ కేసు పెట్టాలని సత్యనారాయణ డిమాండ్ చేశారు అయన వెంట బిజెపి అధికార ప్రతినిధి మర్రి పెల్లి సత్యం, జిల్లా కోశాధికారి సుంకేటి దశరథం తదితరులు పాల్గొన్నారు

# రావినూతల లో విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం





మధిర మే 6 (వుదయం ప్రతినిధి) బోనకల్ మండలం రావినూతుల గ్రామంలో స్థానిక ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల నందు శరత్ మ్యాక్స్ విజన్ కంటి వైద్యశాల సహకారంతో మధిర జనసేన పార్టీ నాయకులు తాళ్లూరి డేవిడ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తాళ్లూరి డేవిడ్ మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్న నానుడిని దృష్టిలో పెట్టుకొని నేత్రదానం చేయండి పలువురికి చూపునందించండి మెగాస్టార్ చిరంజీవి అన్న మాటలను గుర్తుచేస్తూ గ్రామీణ ప్రాంతాలలో సరిగా చూపు లేని వారికి సరైన చూపును అందించాలనే ఉద్దేశంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. పవన్ కళ్యాణ్ ఆశయాలు అనుగుణంగా రాబోయే రోజుల్లో ఐదు మండలాల్లో మరెన్నో సేవ కార్యక్రమాలు చేస్తామని తెలియజేశారు. అత్యవసరమైన వారిని ఆస్పత్రికి పంపించడం జరిగింది. తాళ్లూరి స్వామి కాంపాటి బుజ్జి ఇండ్ల యోహాను ఇండ్ల బుల్లి ఇరుగు రాములు గుర్రం వెంకటేశ్వర్లు వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్యులు డాక్టర్ దేవేందర్ కండె, టెక్నీషియన్ శ్రీను భాష మరియు జనసేన పార్టీ ముదిగొండ మండల నాయకులు అనుమూల నరేష్ ముదిగొండ మండల కోఆర్డినేటర్ జొన్నలగడ్డ భద్ర విద్యార్థి విభాగ నాయకులు గంధం ఆనంద్ జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధాన్యం ఎగుమతులను పరిశీలిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు



మధిర మే 6 (వుదయం ప్రతినిధి) మధిర మార్కెట్ యాడ్ లో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రంలో ధాన్యం ఎగుమతులను అక్కడ ఉన్న ఐకెపి మహిళ అధ్యక్షురాలుని లారీలు సకాలంలో వస్తున్నాయా, గన్ని సంచులు సరిపడా ఉన్నాయా ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న రైతులతో మాట్లాడి వర్షానికి తడిసిన ధాన్యాన్ని కూడా ఎండబెడితే ఎటువంటి ఇబ్బందులు లేకుండా కాటాలు వేయించి పంపిస్తామని రైతులకు హామీఇచ్చినారు. ఇప్పటికే డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు సంబంధిత అధికారులకు ఎక్కడా రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశాలు జారీచేశారని తెలిపారు.

# సొసైటీ ఆధ్వర్యంలో ప్రారంభమైన వరి ధాన్యం కొనుగోలు.

**ప్రభుత్వ మద్దతులతో నేటి వరకు 5వేల బస్తాలపైన కొనుగోలు.**

**సొసైటీ సీఈవో ఆంజనేయులు.**





ఖానాపురం మే 6 వుదయం ప్రతినిది. ప్రభుత్వ నీయమనిబంధలన మేరకు మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని ఏడు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోని నేటి వరకు 5వేల బస్తాల పైచిలుకు వరి ధాన్యమును రైతుల వద్ద ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేసినట్లు సొసైటీ సీఈవో ఎలబోయిన ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా సొసైటీ సీఈవో మాట్లాడుతూ సొసైటీ పరిధిలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు రైతులు వరి ధాన్యమును ఆరబోసుకొని చెత్తా చెదారం పొల్లు తాలు మట్టి పెల్లలు లేకుండా శుభ్రం చేసుకొని కొనుగోలు కేంద్రల వద్దకు తీసుకువచ్చిన వరి ధాన్యమును వెంటనే ప్రభుత్వ నియమ నిబంధలన మేరకు వరి ధాన్యమును తక్షణమే కొనుగోలు చేసి రైతు ఖాతాలో డబ్బులు జమ చేస్తున్నట్లు మండల రైతులకు సీఈఓ తెలిపారు.


# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించిన జిల్లా వెల్ఫేర్ అధికారిని



నిజాంసాగర్, ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పైలట్ ప్రాజెక్టుగా ఎంపికైన సుల్తాన్ నగర్ గ్రామాన్ని కామారెడ్డి జిల్లా వెల్ఫేర్ అధికారిని ప్రమీల మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె నిర్మాణ దశలో ఉన్న ఇండ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి పనుల నాణ్యతను దగ్గరుండి పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశానుసారం నిబంధనలకు లోబడి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. నాణ్యతలో ఎలాంటి రాజు ఉండకూడదని ఆమె ఆదేశించారు. అనంతరం బంజపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల నర్సరీని ఆమె పరిశీలించారు. గ్రామపంచాయతీని సందర్శించి కార్యాలయంలో గల ఆయా రకాల రికార్డులను పరిశీలించారు. ఉపాధి హామీ పుస్తకాల నిర్వహణ సరిగా ఉండేలా చూసుకోవాలని సంబంధిత పంచాయతీ కార్యదర్శి తో పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామంలో పారిశుధ్యం లోపించకుండా చర్యలు చేపట్టాలని, వేసవికాలం కావడంతో ఎక్కడ కూడా తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆమె వెంట మండల స్థాయి అధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సిఐటీయు మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె...

**: ఎం చంద్రశేఖర్ సిఐటియు జిల్లా నాయకులు.**



కుత్బుల్లాపూర్, మే 6,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్మికులు ఉద్యోగులు మే 20వ తేదీ కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరుప తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో పాల్గొంటారని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారి సక్కుబాయికి సమ్మె నోటీసు అందజేసారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక 20 మే 2025 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపు ఇచ్చిందన్నారు. మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపాలిటీలు మున్సిపల్ కార్పొరేషన్లలో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు ఇచ్చింది అన్నారు. నాలుగు లేబర్ కోడ్ల అమలును రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ సిబ్బంది పర్మినెంట్ రెండవ పిఆర్సి లో కనీస వేతనం 26,000గా నిర్ణయించాలని కేటగిరీల వారీగా వేతనాలు చెల్లించాలని రాష్ట్రవ్యాప్తంగా అనేక ఆందోళన పోరాటాలు నిర్వహించిన ఫలితం లేకపోయింది అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నాగశేషు, నరసింహ, మన్యం గురవయ్య, యాదగిరి, ఈశ్వరయ్య, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బాప్టిస్ట్ చర్చిలో వేసవి బైబిల్ తరగతులను ప్రారంభించిన కోదాడ యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ రేవ డా యేసయ్య



కోదాడ టౌన్ మే 6(వుదయం) స్థానిక నయా నగర్ బాప్టిస్ట్ చర్చిలో ఆరు రోజుల వేసవి బైబిల్ తరగతులను యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ యేసయ్య ప్రారంభించారు. పిల్లలకు వేసవి విడుపు, ఆధ్యాత్మిక విషయాల్లో బోధిస్తూ ఆట పాటలతో ఉల్లాసంగా గడపటానికి ఎంతో దోహదపడతాయని శారీరకంగా, ఆరోగ్యంగా ఉండటానికి దోహదం చేస్తాయి అని ఆయన అన్నారు. ప్రత్యేక తరగతులకు టీచర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ క్రిస్టియన్ సభ్యురాలు వంటపాక జానకి ఏసయ్య. మాజీ చీఫ్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ శ్యాంబాబు, ఏనోసు, రమ్యశ్రీ, పావని, సరిత ప్రజ్వలిత మల్లిక విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వడగళ్ల వర్షానికి నష్టపోయిన ప్రతి రైతు ఎకరాకు 25 వేలు పరిహారం అందించాలి.

**నష్టపోయిన రైతుల పంటలను పరిశీలించే పరిస్థితి ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీకి లేదా.**

**రైతులంటే ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీకి ఇంత చిన్న చూపు ఎందుకు.**

**మాజీ ఎంపీపీ వేములపల్లి, మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి.**



ఖానాపురం మే 6 వుదయం ప్రతినిధి. ఏప్రిల్ మే నెలలో కురిసిన వడగండ్ల అకాల వర్షం గాలి దుమారం బీభత్సంతో చేతికి వచ్చే సమయంలో ప్రకృతి వైపరీత్యంతో వరి పంట పొలాలు నేలబారి వరి గింజలు ర్యాలీ రైతులకు తీరని నష్టం వాటిల్లిందని వెంటనే ప్రభుత్వం నష్టపోయిన ప్రతి రైతు ఎకరాకు 25 వేలు నష్టపరిహారం అందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య తెలిపారు. మండల కేంద్రంలోని గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చిక అశోక్ గౌడ్ ఇంటి వద్ద మండల పార్టీ అధ్యక్షుని ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ పాల్గొని మాట్లాడుతూ ఏప్రిల్, మే నెలలో ఇప్పటివరకు నాలుగు సార్లు బీభత్సమైన వర్షాలు గాలి దుమారంతో నాలుగుసార్లు వరి పంటలకు తీవ్ర నష్టం వాటిలిన నేటి వరకు ప్రభుత్వ అధికారులుగానీ నియోజకవర్గ ఎమ్మెల్యే గాని కాంగ్రెస్ పార్టీ నాయకులైన నేటి వరకు ఎక్కడైనా పంటలను పరిశీలించిన దాఖలు లేవని రైతులంటే ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఇంత చిన్నచూపు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి తక్షణమే గత నాలుగు సార్లు కురిసిన వడగళ్ల వర్షానికి నష్టపోయిన రైతుల పంటను రైతులు మిషన్ లతో వరి ధాన్యమును కోయకముందే నష్టపోయిన రైతుల పంటలను ప్రభుత్వ అధికారులచే పారదర్శకంగా సర్వే చేయించి నష్టపోయిన రైతులకు తక్షణమే ఎకరకు 25 వేల రూపాయల పరిహారం అందించుకుంటూ వరి పంటలతో పాటు మామిడి తదితర పంటలు నష్టం జరిగిన రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని నష్టపోయిన రైతుల పక్షాన పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు తెలుపుతూ, ఏప్రిల్ నెలలో స్థానిక రైతు వేదికలో జిల్లా కలెక్టర్ సత్య శారద, స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, అధికారుల ఆధ్వర్యంలో భూ భారతి చట్టంపై అవగాహన కల్పించడానికి వస్తున్న కలెక్టర్కు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నష్టపోయిన రైతుల పంటను పరిశీలించిన నివేదికలను కలెక్టర్కు అందజేసి నష్టపోయిన రైతులకు న్యాయం చేసి పరిహారం అందజేయాలని కలెక్టర్కు వినతిపత్రం ఇవ్వడానికి వెళ్తుండగా కలెక్టర్కు వినతిపత్రం ఇవ్వకుండా పోలీసులచే ముందస్తుగా బిఆర్ఎస్ పార్టీ నాయకత్వాన్ని సిఐ ఇద్దరు ఎస్ఐలు సిబ్బందితో నిర్బంధించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని తెలుపుతూ కలెక్టర్కు నష్టపోయిన రైతుల గోడుకు సంబంధించిన విషయాలను చెప్పే అవకాశం వినతిపత్రం ఇచ్చే అవకాశం బిఆర్ఎస్ పార్టీకి లేదా అని ప్రభుత్వంపై తీవ్రంగా విరుచుకపడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అధిక వర్షాలు పడి పంటలు నష్టపోయిన రైతులను ఇండ్ల కప్పులు లేచిపోయిన ఇండ్లు కూలిపోయిన ఇంటి వారిని రాత్రిఅనకా పగలనక ఎండనక వాననక హుటాహుటిన సంఘటన స్థలాలకు అప్పటి ఎమ్మెల్యే ఇప్పటి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పార్టీ నాయకత్వంతో కలిసి ప్రతి గ్రామాన్ని సందర్శించి రైతులను ఓదార్చి వెంటనే అధికారులచే సర్వే చేయించి ప్రభుత్వానికి నివేదికలు పంపించి రైతులు నష్టపోయిన అన్ని రకాల పంటలకు 9 కోట్ల రూపాయల పంట నష్టపరిహారం నష్టపోయిన ప్రతి రైతుకు చెక్ ల రూపంలో అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షుడు కోరే సుధాకర్, సొసైటీ మాజీ డైరెక్టర్ ఆబోతు అశోక్ యాదవ్, నాయకులు ఎస్కే మౌలానా, బోడ పూలునాయక్, మర్రి రామస్వామి, భూసా అశోక్ యాదవ్, నేల మరి నాగరాజు, బంధారపు శ్రీనివాస్, వల్లెపు రాములు, కోరే రాము, ఎండి పాషా తదితరులు పాల్గొన్నారు.

# వేంసూరు మండలంలో జోరుగా మట్టి మాఫియా అక్రమ రవాణా.



సత్తుపల్లి / వేంసూర్ మే 6 (వుదయం ప్రతినిధి ) వేంసూర్ మండల పరిధిలోని చౌడవరం గ్రామంలో సీతమ్మ కుంట చెరువులో నుండి ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి మాఫియామట్టి అక్రమంగా తోలకాలు సాగిస్తున్నారు. చెరువులో మట్టి అక్రమంగా రవాణా సాగిస్తున్న విషయం తెలుసుకున్న ఇరిగేషన్ డిపార్ట్మెంట్ డిఈ మరియన్న సిబ్బందిని పంపించి చెరువులో మట్టి అక్రమ రవాణా చేస్తున్న వారిని అడ్డుకొని తోలకాలను నిలిపివేశారు. అయితే రాత్రిపూట కుండా చెరువులో నుండి మట్టి అక్రమ రవాణా చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మట్టి అక్రమ రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు మైనింగ్, ఇరిగేషన్ టాస్కోఫోర్స్ అధికారులను కోరుతున్నారు.

# సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ.

**నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి. బ్లాక్ అధ్యక్షుడు ఎడ్ల.**



ఖానాపురం మే 6 వుదయం ప్రతినిధి. మండలంలోని రాగంపేట గ్రామానికి చెందిన కుందెనపెల్లి పురుషోత్తం అనారోగ్యం బారిన పడి కోలుకోగా నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహాయ సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 41వేయి 5 వందల రూపాయల చెక్కును అనారోగ్యం బారినపడ్డ వ్యక్తి కుటుంబానికి అందజేసినట్లు నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు,నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు ఎలగందుల రాజు, మండల ఉపాధ్యక్షుడు గుగులోతు జగన్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె.ముస్తఫా, మండల ప్రచార కార్యదర్శి పసునూరి వెంకన్న, నాయకులు కుందనపల్లి సంపత్, చాంద్ పాషా, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మెట్పల్లి మున్సిపాలిటీకి సిడిఎంఎ కోటి 50 లక్షల నిధుల మంజూరు...



మెట్ పల్లి మే 06 (వుదయం విలేఖరి) ఆస్తి పన్ను మేట్ పల్లి పట్టణంలో 90 శాతం ఇంటి పన్ను వసూలు చేసి ఉత్తమ ప్రతిభ కనబరిచిన మెట్పల్లి మున్సిపాలిటీకి కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ హైదరాబాద్ ప్రోత్సాహక నిధుల క్రింద కోటి 50 లక్షల రూపాయల మంజూరు చేశారు ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మెట్పల్లి మున్సిపాలిటీని ప్రత్యేకంగా సందర్శించి మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ సిబ్బందిని సన్మానించారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో మెట్పల్లి మున్సిపాలిటీ ఆస్తి పన్ను చట్టం వసూలులో రాష్ట్రంలో ముందంజలో ఉన్నందుకు సిడిఎంఏ చే ప్రోత్సాహక నిధులు మంజూరైనందుకు ఎంతో సంతోషంగా ఉందని ఇట్టి నిధుల విడుదలకు కారణమైన కమిషనర్ టీ మోహన్ బిల్ కలెక్టర్లను ప్రత్యేకంగా అభినందించారు రాబోయే రోజుల్లో కూడా ఇలానే కష్టపడి ఆస్తి పన్ను వసూలు చేసి రాష్ట్రంలో మెట్పల్లి మున్సిపాలిటీకి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ మేనేజర్ వెంకటలక్ష్మి డిప్యూటీ ఈఈ నాగేశ్వర్ రావు వీఆర్వో రాజేంద్రప్రసాద్ ఆర్ వో మీర్జా అజ్మతుల్లా బే టీఎంసీ శివ పట్టణ పుర ప్రముఖులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రైల్వే గేట్ మూసివేత...

మెట్ పల్లి మే 06 (వుదయం విలేఖరి) రైల్వే ట్రాక్ పనుల దృష్ట్యా తేదీ 7 5 2025 నుండి తేదీ 13 5 2025 వరకు అమ్మక్క పేటకు వెళ్లే దారిలో గల రైల్వే గేట్ మూసి వేయబడుతుంది కావున ఈ దారిలో వెళ్లే ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాన్ని చూసుకోవాల్సిందిగా రైల్వే శాఖ ఓ ప్రకటనలో తెలియజేసింది

## ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సన్మానించిన మహమ్మద్ షాకీర్ సిద్ధికి



మెట్ పల్లి మే 06 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మమ్మల్ని షాకీర్ సిద్దికి మెట్పల్లి టి యు డబ్ల్యూ జే ఐజేయు ప్రింట్ మీడియా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు బూరం సంజీవ్ జనరల్ సెక్రటరీ మహమ్మద్ అజీమ్ ఉపాధ్యక్షుడు జంగం విజయ్ సాజిద్ పాషా కోశాధికారి ఎస్ కె మక్సుద్ జాయింట్ సెక్రటరీ పింజరి శివ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి సమీయోద్దీన్ కార్యవర్గ సభ్యులు మహమ్మద్ అఫ్రోజ్ పోనుగాని మహేందర్ భాశెట్టి హరీష్ ముత్యాల రమేష్ సిరికొండ విజయసాగర్ లను సన్మానించారు



# బిజినెస్







## నాలుగో స్థానానికి తగ్గిన హ్యుండాయ్

భారత ఆటోమొబైల్ రంగంలో చాలా కాలం రెండో అతిపెద్ద సంస్థగా కొనసాగిన హ్యుందాయ్ మోటార్ ఇండియా అనుహ్యంగా తన మార్కెట్ వాటాను కోల్పోయింది. ఫెడరేషన్ ఆఫ్ ఆటోమోటివ్ డీలర్స్ అసోసియేషన్ (ఎఫ్ఎడిఎ) గణంకాల ప్రకారం.. హ్యుందాయ్ మోటార్స్‌ను అధిగమించి మహీంద్రా అండ్ మహీంద్రా రెండో స్థానంలోకి వచ్చింది. దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ మారుతీ సుజుకీ మార్కెట్ వాటా 40 శాతం దిగువకు పడిపోయింది. టాటా మోటార్స్ మాత్రం యథాతథంగా మూడో స్థానంలో కొనసాగుతోంది. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో దేశీయంగా 3.49 లక్షల పాసింజర్ వాహనాలు విక్రయాలు నమోదయ్యాయి. గతేడాది ఇదే నెలలో 3.44 లక్షల వాహన విక్రయాలతో పోలిస్తే 1.55 శాతం పెరుగుదల ఉంది. కాగా.. మారుతీ సుజుకీ గడిచిన ఏప్రిల్‌లో 1,38,021 యూనిట్లను విక్రయించి 39.44 శాతం మార్కెట్ వాటాకు పరిమితమయ్యింది. గతేడాది ఇదే నెలలో 40.39 మార్కెట్ వాటాను కలిగి ఉంది. మరోవైపు మహీంద్రా అండ్ మహీంద్రా (ఎంఅండ్ఎం) వేగంగా రెండో స్థానంలోకి వచ్చింది. ఈ సంస్థ ఏప్రిల్‌లో 48,405 వాహనాలు విక్రయించి 13.83 శాతం మార్కెట్ వాటాను సాధించి.. రెండో స్థానంలో నిలిచింది. ఇంతకాలం రెండో స్థానంలో ఉన్న హ్యుందాయ్ ఏప్రిల్‌లో 43,642 యూనిట్ల అమ్మకాలతో 12.47 శాతం మార్కెట్ వాటాతో నాలుగో స్థానానికి పరిమి తమైంది.

## పతనావస్థలో డాలర్ వారెన్ బఫెట్ వెల్లడి

అమెరికా డాలర్ పతనావస్థలో ఉందని ప్రముఖ బిలియనీర్, బెర్క్‌షైర్ హాత్వే సిఇఒ వారెన్ బఫెట్ అన్నారు. శనివారం జరిగిన బెర్క్‌షైర్ హాత్వే 60 వార్షిక వాటాదారుల సమావేశంలో బఫెట్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. డాలర్ డీలా పడుతోందన్నారు. ”ఒక దేశంగా మనకు ఎప్పుడూ చాలా సమస్యలు ఉంటాయి. కానీ ఇది మాత్రం మనమే తెచ్చుకున్న సమస్య. అమెరికా ఆర్థిక విధానాలు, వాణిజ్య విధానం వంటివన్నీ డాలర్ మీద ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయి.” అని బఫెట్ పేర్కొన్నారు. పెట్టుబడిదారులు కేవలం యుఎస్ డాలర్ మీద మాత్రమే కాకుండా, ఇతర కరెన్సీలలో కూడా పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నారన్నారు. అమెరికాలో ఆర్థిక లోటు సమస్య ఎప్పటి నుంచో పరిష్కారం కాకుండా ఉందన్నారు. ఈ పరిస్థితి ఇంకా ఎన్ని సంవత్సరాలు కొనసాగుతుందో అంచనా వేయలేకపోతున్నామని చెప్పారు. అమెరికా చాలా కాలంగా భరించలేని ఆర్థిక లోటుతో పని చేస్తోందన్నారు. ఇది ప్రస్తుతం నియంత్రించలేని స్థాయికి చేరిందన్నారు.

వారెన్ బఫెట్ త్వరలోనే తన సిఇఒ పదవీని వీడనున్నారు. తన పదవీ విరమణ ప్రణాళికలను ప్రకటిస్తూ.. 2025 చివరి నాటికి ఆ పదవి నుంచి వైదొలుగుతానని



వాటాదారుల సమావేశంలో వెల్లడించారు. తన రెండో కుమారుడు హువర్డ్ బఫెట్ కంపెనీ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపడతారని చెప్పారు. గ్రెగ్ అబెల్ కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తారని వెల్లడించారు. తన పదవీ విరమణ, గ్రెగ్‌ను సిఇఒగా నియమించాలనే నిర్ణయాలు తన కుటుంసభ్యులకు తప్పా గ్రెగ్‌కు కూడా తెలియదన్నారు.

## బంగారు బీమా అంటే ఏమిటి..?

బంగారం అంటే అందరికి ప్రేమే. మహిళలు బంగారంపై ఎంతో మక్కువ చూపిస్తుంటారు. అయితే ప్రతి ఇంట్లో బంగారం ఉంటుంది. కానీ దొంగతనానికి గురి కావడమే.. లేక పోగొట్టుకుంటామోనో భయం కూడా ఉంటుంది. అందుకు పసిడి విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉంటారు. గత నెలలో బంగారం ధర 10 గ్రాములకు లక్ష రూపాయలకు చేరుకుని రికార్డు సృష్టించింది. దీని మెరుగైన రాబడి కారణంగా ఇది పెట్టుబడికి మంచి ఎంపికగా భావిస్తారు. ఇక భారతదేశంలో ఇది పెట్టుబడి సాధనం మాత్రమే కాదు, ప్రజల మనోభావాలు కూడా దానితో ముడిపడి ఉన్నాయి. బంగారం ధర భారీగా పెరిగినప్పటికీ, పండుగలు




లేదా వివాహాల సందర్భంగా ప్రజలు బంగారంలో పెట్టుబడి పెడతారు. ఎందుకంటే ఈ సమయంలో బంగారం కొనడం శుభప్రదంగా భావిస్తారు. మనం బంగారం కొంటాము, కానీ దాని భద్రత గురించి ఎప్పుడూ ఆందోళన ఉంటుంది. మీరు బంగారం దొంగతనం అవుతుందనే భయం ఉంటే బంగారు బీమా మంచి ఎంపిక అవుతుంది. నేడు మనం ప్రతి విలాసవంతమైన వస్తువుకు బీమా చేస్తున్నట్లే, బంగారానికి కూడా బీమా చేయవచ్చు. ఈ బీమాను బంగారు కంపెనీ లేదా ఇతర బీమా కంపెనీలు అందిస్తాయి. బంగారు బీమా తీసుకోవడం ద్వారా, బంగారం దొంగిలించబడుతుందని లేదా పోతుందని మీరు భయపడాల్సిన అవసరం లేదు. మీరు కొనుగోలు చేస్తున్న ఆభరణాల వ్యాపారి నుండి కూడా బీమా గురించి సమాచారాన్ని పొందవచ్చు. అయితే, దీని కోసం మీరు ప్రత్యేక ఛార్జీ చెల్లించాల్సి ఉంటుంది. దీనితో పాటు, మీరు వేరే కంపెనీ నుండి బీమా తీసుకున్నప్పటికీ మీరు ప్రీమియం మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుంది. మీరు బంగారు బీమా తీసుకుంటుంటే, అవసరమైనప్పుడు దాన్ని క్లెయిమ్ చేయగలిగితేనే అది ప్రయోజనకరంగా ఉంటుందని గుర్తుంచుకోండి. దీన్ని క్లెయిమ్ చేస్తున్నప్పుడు మీ నుండి కొన్ని ముఖ్యమైన పత్రాలు అడగబడవచ్చు. వీటిలో బంగారు ఆభరణాల సరైన బిల్లును కలిగి ఉండటం చాలా ముఖ్యం. అందుకే మీరు బంగారం కొన్నప్పుడల్లా సరైన బిల్లుపై మాత్రమే కొనండి. దీనితో పాటు మీరు ఆభరణాల ఫోటోను రుజువుగా చూపించవచ్చు. ధృవీకరణ తర్వాత మాత్రమే మీరు క్లెయిమ్ మొత్తాన్ని పొందవచ్చు



## భారతీయ బిలియనీర్‌కు 5 ఏళ్ల జైలు శిక్ష..

దుబాయ్‌లో విలాసవంతమైన జీవితం గడుపుతున్న భారత బిలియనీర్ బల్విందర్ సింగ్ సాహ్నికి మనీలాండరింగ్ కేసులో 5 సంవత్సరాల జైలు శిక్ష విధించారు. తన రోల్స్ రాయిస్ కారు నంబర్ ప్లేట్‌ను రూ.60 కోట్లకు కొనుగోలు చేసిన సాహ్ని.. అతని కొడుకుతో సహా 32 మందికి కోర్టు శిక్ష విధించింది. ఇది మాత్రమే కాదు, దుబాయ్ కోర్టు అతనికి దేశ బహిష్కరణ శిక్ష కూడా విధించింది. దీని అర్థం అతని జైలు శిక్ష పూర్తయినప్పుడు సాహ్ని దుబాయ్ వదిలి వెళ్ళవలసి ఉంటుంది. సాహ్ని గత ఏడాది ఫిబ్రవరిలో ఒక మోసం కేసులో అరెస్టయ్యాడు. సహానీపై యుఎఇ బ్యాంకు నుండి 10 కోట్ల దిర్హామ్‌ల రుణం తీసుకొని దుర్వినియోగం చేశాడని కూడా ఆరోపణలు ఉన్నాయి. ఈ అభియోగాలను విచారించిన తర్వాత దుబాయ్ కోర్టు అతనికి 5 లక్షల దిర్హామ్‌ల (సుమారు రూ. 1.14 కోట్లు) జరిమానా కూడా విధించింది. దీనితో పాటు, 15 కోట్ల దిర్హామ్‌లను (సుమారు రూ. 344 కోట్లు) జప్తు చేయాలని కూడా ఆదేశాలు ఇచ్చింది. సాహ్ని పెద్ద కొడుకు కూడా మోసం, మనీలాండరింగ్ కేసులో అరెస్టు అయి శిక్ష అనుభవించాడు. సాహ్నిని దుబాయ్‌లో అబూ సబా అని కూడా పిలుస్తారు. భారత సంతతికి చెందిన ఈ బిలియనీర్ దుబాయ్‌లోని RGS గ్రూప్ ఆఫ్ కంపెనీస్ యజమాని. అతని వ్యాపారం UAE, అమెరికా, భారతదేశంతో సహా అనేక దేశాలలో విస్తరించి ఉంది. సహాని 1972లో కువైట్‌లో జన్మించారు. వాహనాల విడిభాగాలను అమ్మడం ద్వారా తన వ్యాపారాన్ని ప్రారంభించారు. అలాగే రియల్ ఎస్టేట్ రంగంలో పెద్ద వ్యాపారాన్ని ప్రారంభించారు. ఒక అంచనా ప్రకారం, సాహ్నికి దాదాపు $2 బిలియన్ల విలువైన ఆస్తులు ఉన్నాయి. 2016లో సహానీ నంబర్ ప్లేట్‌ను కొనుగోలు చేయడంతో అతని పేరు వార్తల్లో నిలిచింది. ఆ తర్వాత తన రోల్స్ రాయిస్ కారుకు డీ5 నంబర్ ప్లేట్‌ను 3.3 కోట్ల దిర్హామ్‌లకు (సుమారు రూ. 60 కోట్లు) కొన్నాడు. ఈ ధర కారు ధర కంటే చాలా రెట్లు ఎక్కువ. తన దగ్గర దుబాయ్, అబుదాబి నంబర్లతో 5 కార్లు ఉన్నాయని, వాటన్నిటి ధర కారు ధర కంటే ఎక్కువ అని ఆయన స్వయంగా ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. ఇది మాత్రమే కాదు, అతని దగ్గర చెడు దృష్టి నుండి తప్పించుకోవడానికి ఒక నల్లటి బుగట్టి కారు కూడా కొన్నాడు. 2006 సంవత్సరంలో తన కారు నంబర్ ప్లేట్‌లో రెండు అంకెలు ఉన్నందున తనకు లైసెన్స్ రాలేదని అతను ఇంత ఖరీదైన నంబర్ ప్లేట్ కొనడానికి కారణమని చెప్పాడు. అందుకే అతను ఇప్పుడు సింగిల్ డిజిట్ నంబర్ ప్లేట్‌ను ఏర్పాటు చేసుకున్నాడు.

## మహీంద్రా లాభంలో 13.5 వృద్ధి

దేశీయ వాహన తయారీ సంస్థ మహీంద్రా అండ్ మహీంద్రా మార్చి 31వ తేదీతో ముగిసిన నాలుగో త్రైమాసికంలో రూ.3,541,85 కోట్ల కన్సాలిడేటెడ్ లాభం ఆర్జించింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.3,124.94 కోట్లతో పోల్చితే లాభం 13.34 శాతం పెరిగింది. ఆటో, వ్యవసాయ పరికరాల రంగాలు ప్రదర్శించిన అద్భుత పురోగతి ఇందుకు కారణం. కాగా ఇదే కాలంలో కన్సాలిడేటెడ్ ఆదాయం రూ.35,373.34 కోట్ల నుంచి రూ.42,585.67 కోట్లకు చేరింది. ఆటో విభాగంలో అమ్మకాలు 18 శాతం పెరిగి 2.53 లక్షల యూనిట్లకు చేరాయని ఆటోమోటివ్, వ్యవసాయ పరికరాల విభాగం సీఈఓ రాజేష్ జెజూరికర్ తెలిపారు. ఆదాయంలో ఎస్‌యూవీ అమ్మకాల వాటా 3.10 శాతం, ఎల్‌సీవీల వాటా 4.80 శాతం పెరిగినట్టు చెప్పారు. ట్రాక్టర్ల విభాగంలో జీవితకాల గరిష్ఠ స్థాయిలో 41.2 శాతంమార్కెట్ వాటా సాధించామన్నారు. మొత్తం త్రైమాసిక వ్యయాలు రూ.39,113.61 కోట్లుగా నమోదయ్యాయని తెలిపారు. త్రైమాసికంలో మొత్తం 2,53,028 వాహనాలు విక్రయించినట్టు చెప్పారు. ఇదిలా ఉండగా మార్చి 31వ తేదీతో ముగిసిన 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.1,58,749.75 కోట్ల కన్సాలిడేటెడ్ ఆదాయంపై రూ.14,073.17 కోట్ల కన్సాలిడేటెడ్ లాభం ఆర్జించినట్టు గ్రూప్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ అమర్‌జ్యోతి బారువా చెప్పారు. కాగా కంపెనీ డైరెక్టర్ల బోర్డు ఒక్కో షేరుపై రూ.25.30 తుది డివిడెండును ప్రకటించింది. కార్ల తయారీకి కొత్త ప్లాంట్: ప్రయాణికుల వాహనాల తయారీ కోసం కొత్త ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్టు కంపెనీ ప్రకటించింది. 2028 మార్చి నాటికి ఈ ప్లాంట్ పని ప్రారంభిస్తుందని జెజూరికర్ తెలిపారు. అది పూర్తిగా భవిష్యత్ దృక్పథంతో, అధునాతన టెక్నాలజీలతో నిర్మించే అతి పెద్ద ప్లాంట్ అని ఆయన చెప్పారు. ప్రస్తుతానికి ఆ ప్లాంట్‌ను ప్రయాణికుల వాహనాలను దృష్టిలో ఉంచుకుని మాత్రమే ఏర్పాటు చేస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని వాహనాల తయారీకి కూడా అవకాశాలు కల్పించే అంశం పరిశీలించవచ్చునని ఆయన తెలిపారు. ఏ ప్రాంతంలో ఈ ప్లాంట్ ఏర్పాటు చేయాలన్నది ఇంకా నిర్ణయించలేదని, ఇందు కోసం వివిధ రాష్ట్రాల్లో అందుబాటులో ఉన్న పెట్టుబడి సబ్సిడీలు ఎలా ఉన్నాయన్నది పరిశీలిస్తున్నామని ఆయన వెల్లడించారు. అయితే ఇందుకు అవసరం అయిన నిధులను మాత్రం పెట్టుబడి వ్యయాల్లో కేటాయించామని ఆయన తెలిపారు.

## కర్నాటకలో ఎస్‌సి స్థితిగతుల సమగ్ర అధ్యయనం

బెంగళూరు : కర్నాటకలో అత్యంత కీలకమైన ఎస్‌సి సర్వేకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. షెడ్యూల్ కులాల సమగ్ర వివరాలను రూపొందించేందుకు, వారి ఆర్థిక , సామాజిక స్థితిగతులను కూలంకుషంగా అధ్యయనం చేసేందుకు ఈ సర్వే ఉపయోగపడుతుందని అధికార వర్గాలు సోమవార తెలిపాయి. రాష్ట్రంలో షెడ్యూలు కులాల వాస్తవిక పరిస్థితిని తెలుసుకునేందుకు ఈ గణన కీలకం అవుతుంది.సోమవారం ఆరంభమైన సర్వే గురించి రాష్ట ముఖ్యమంత్రి సిద్ధరామయ్య విలేకరుల సమావేశంలో తెలిపారు. ఎస్‌సిల జన గణన కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ఆరంభమైందని వివరించారు. హైకోర్టు రిటైర్డ్ జడ్జి ,

జస్టిస్ హెచ్ఎన్ నాగమోహన్ దాస్ నాయకత్వంలోని ఏక సభ్య కమిషన్‌ను ఈ సర్వే గురించి సంప్రదించారు. ఎస్‌సి జాబితాలో ఉప కులాల చేరిక ఇతర విషయాల గురించి ఇప్పటి సర్వే తరువాత సమగ్ర నివేదికను అందించే బాధ్యతను ఈ కమిషన్ నిర్వర్తిస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు.ఎస్‌సి లిస్టులోని 101 కులాల సంబంధిత వివరాల సేకరణ ఇప్పటి సర్వే ఉద్ధేశం అని సిఎం తెలిపారు. ఇప్పుడు తొలి దఫా అధ్యయనం జరుగుతుంది. తరువాతి రెండో దశ సర్వే వచ్చే నెల 19, 21 తేదీలలో ఎంచుకున్న క్యాంప్‌లలో చేపడుతారని తెలిపారు. ఇక ఏకసభ్య కమిషన్ తన నివేదికను ప్రభుత్వానికి 60 రోజుల వ్యవధిలో అందించాల్సి ఉంటుంది. సర్వే సమగ్రత, విశ్వసనీయత, ఖచ్చితత్వం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ 100 కోట్లు వెచ్చిస్తుంది. కాగా ఈ ప్రక్రియ నిర్వహణకు దాదాపుగా 65, 000 మంది ఉపాధ్యాయులను ఎన్యూమ్‌రేటర్స్‌గా తీసుకున్నారు. మూడో దశ అధ్యయనం మే 19 నుంచి మే 23 తేదీ వరకూ జరుగుతుంది .

### రాహుల్‌గాంధీ పౌరసత్వ పిటిషన్‌ని కొట్టివేసిన అలహాబాద్ హైకోర్టు

న్యూఢిల్లీ : లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ద్వంద్వ పౌరసత్వాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిల్‌ను అలహాబాద్ హైకోర్టు లక్నో బెంచ్ సోమవారం కొట్టివేసింది. ఈ కేసుపై ఇప్పటి వరకు తీసుకున్న చర్యల వివరాలను సమర్పించాలని విచారణ సందర్భంగా లక్నో బెంచ్ కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. అనంతరం కేసును కొట్టివేసింది.రాహుల్ గాంధీ భారతదేశం, బ్రిటన్ పౌరసత్వాలను కలిగి ఉన్నారని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 84 (ఎ) ప్రకారం ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హుడంటూ కర్ణాటకకు చెందిన బిజెపి కార్యకర్త విఘ్నేష్ శిశిర్ ఈ పిల్‌ను దాఖలు చేశారు. గత విచారణలో రాహుల్ గాంధీ భారతీయ పౌరుడా? కాదా అనే విషయంపై హౌం మంత్రిత్వశాఖ సమర్పించిన నివేదిక పట్ల కోర్టు అసంతఅప్తి వ్యక్తం చేసింది. రాహుల్‌గాంధీకి ద్వంద్వ పౌరసత్వం ఉందని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్‌పై స్పష్టమైన సమాధానమివ్వాలని.. సవరించిన నివేదిక సమర్పించడానికి కోర్టు ప్రభుత్వానికి 10 రోజుల గడువు ఇచ్చిన సంగతి తెలిసిందే.

## నీట్ షిఫ్ట్ పరీక్షల వివాదం... కేంద్రానికి సుప్రీం నోటీసు

న్యూఢిల్లీ : నీట్ పిజి 2025 పరీక్ష రెండు షిఫ్ట్‌ల నిర్వహణను సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలు అయ్యాయి. దీనిపై సోమవారం అత్యున్నత న్యాయస్థానం స్పందించింది. ఈ పిటిషన్లపై కేంద్రం ఇతర సంబంధిత పక్షాలకు నోటీసులు వెలువరించింది. తమ వివరణ ఇచ్చుకోవాలని ఆదేశించింది. ఇటీవలే కేంద్ర విద్యాశాఖ పిజి నీట్‌ను రెండు దశలుగా నిర్వహించాలని నిర్ణయించింది. సంబంధిత నోటిఫికేషన్‌ను వెలువరించింది. అయితే ఈ పరీక్షను జూన్ 15వ తేదీన ఒకే ఒక్క దశలో నిర్వహించాలని , అభ్యర్థులు పారదర్శక, సార్వత్రిక సముచిత రీతిలో పరీక్షలు రాసేందుకు ఈ సింగిల్ షిఫ్ట్ ఉపయోగపడుతుందని పిటిషనర్లు తెలిపారు. కాగా న్యాయమూర్తులు బిఆర్ గవాయ్, కెవి విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం ఏడుగురు మెడికల్ ప్రాక్టిషనర్లు దాఖలు చేసిన పిటిషన్లను విచారించేందుకు అంగీకరించింది. సింగిల్ షిఫ్ట్ పరీక్ష, దేశవ్యాప్తంగా పరీక్షా కేంద్రాల సంఖ్య పెంపుదల చర్యల గురించి పిటిషనర్లు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

# జాతీయం – అంతర్జాతీయం

## యుద్ధానికి రెడీ



న్యూఢిల్లీ : పాక్‌తో యుద్ధం జరిగితే లేదా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరిగితే మనం జనం ఏ విధంగా స్పందించాలి? దాడుల నుంచి ఏ విధంగా తట్టుకోవాలి? ఎటువంటి రక్షణ చర్యలకు దిగాలి? అనే విషయాలపై ఈ నెల 7వ తేదీ బుధవారం సామూహిక జాగ్రత్త చర్యలు అంటే మాక్ డ్రిల్స్ నిర్వహించాలని కేంద్రం రాష్ట్రాలకు తాజాగా ఆదేశాలు వెలువరించింది. కేంద్ర హెూం మంత్రిత్వశాఖ తరఫున ఈ మాక్ డ్రిల్స్‌కు సూచనలు వెలువడ్డాయి. ఇది సలహాపూరిత చర్య అని, ప్రజలను అన్ని విధాలుగా సమాయత్తం చేసేందుకు ఈ డ్రిల్స్ అవసరం అని కేంద్రం రాష్ట్రాలకు పంపించిన లేఖలలో తెలిపారు. ఈ డ్రిల్స్ చేపడుతారు. ఇందులో భాగంగానే ముందు వైమానిక దాడుల సంబంధిత సైరన్స్ వెలువరించడం, దీనికి అనుగుణంగా జనం తమను తాము రక్షించుకోవడం వంటి వాటిపై నమూనా ప్రదర్శనలు ఉంటాయి. భారత్‌లో ఎక్కువగా యుద్ధ వాతావరణం, దాడుల నేపథ్యం ఉండదు కాబట్టి అసాధారణ పరిస్థితి ఏర్పడితే ఏ విధంగా అప్రమత్తం కావల్సి ఉంటుందనేది కీలకం అవుతోంది. కొన్ని నిర్ధిష్ట ప్రాంతాలలో టన్నెల్స్ ఏర్పాటు, వైమానిక దాడులు జరిగితే జనం వీటిలోకి చేరుకోవడం, వదంతులు నమ్మకుండా కలిసికట్టుగా ఉండటం వంటి వాటిని ఈ డ్రిల్స్‌లో తెలియచేస్తారు. బ్లాకౌట్లు, కీలక స్థావరాల రక్షణ, ప్రజలను తరలించడం వంటి వాటిపై రిహార్సల్స్ చేపడుతారు. పహల్గాం దాడుల తరువాత భారత్ పాకిస్థాన్ మధ్య తీవ్రస్థాయి ఉద్రిక్తత నెలకొంది. అన్ని రకాల సంబంధాలు తెగిపొయ్యాయి. ప్రధాని మోడీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తరచూ భద్రతా రక్షణ ఉన్నతాధికారులతో సమీక్షలు జరుపుతున్నారు. ఎప్రిల్ 22వ తేదీన జరిగిన ఉగ్రదాడులకు ప్రతి చర్య ఉంటుందని ప్రధాని మోడీ, రక్షణ మంత్రి పదేపదే పాకిస్థాన్‌కు హెచ్చరికలు వెలువరిస్తున్నారు. ఈ దశలోనే మనం మనం రక్షించుకునేందుకు అవసరం అయిన మాక్ డ్రిల్స్ అత్యవసరం అని లేఖలలో రాష్ట్రాలకు కేంద్రం తెలిపింది. శత్రువులు ఊహించని స్థాయిలో ఉంటాయని ప్రధాని తెలిపారు. భూమి అంచుల్లో శత్రువు ఉనికి ఎక్కడున్నా పసికట్టి పనిపట్టి తీరుతామని ఉగ్రవాదులకు హెచ్చరికలు వెలువరించారు. ఇక యువకులు, విద్యార్థులు యుద్ధం జరిగితే స్పందించడం, అవసరం బట్టి ప్రతిదాడికి దిగడం వంటి వాటిపై సూచనలు వెలువరిస్తారు.

ప్రత్యేకించి సరిహద్దు రాష్ట్రాలలో అంటే పంజాబ్, కశ్మీర్, ఢిల్లీ ఇతర ప్రాంతాల్లో ఈ డ్రిల్స్‌కు ప్రాధాన్యతను ఇస్తారు.

## మరో బాంబు పేల్చిన ట్రంప్..

### విదేశాల్లో నిర్మించే చిత్రాలపై 100 శాతం టారిఫ్



అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన డోనాల్డ్ ట్రంప్ దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే విదేశి దిగుమతులపై సుంకాలను పెంచి షాకిచ్చారు. దాంతోపాటు చదువు కోసం వచ్చి అమెరికాలో ఉద్యోగం చేస్తున్న విదేశి విద్యార్థులను నిర్దాక్షిణంగా వెనక్కి పంపుతున్నారు. తాజాగా ట్రంప్ హాలీవుడ్ పై దృష్టి సారించారు. కొందరు నిర్మాతల తీరుతో హాలీవుడ్ తీవ్రంగా నష్టపోతోందని ట్రంప్ పేర్కొన్నారు. స్టూడియోల ప్రొడక్షన్ ను విదేశాలకు మార్చడానికి అమెరికన్ చిత్రనిర్మాతలను ఇతర దేశాలు ప్రలోభపెడుతున్నాయని ఆయన ఆరోపించారు. ఇకనుంచి విదేశాల్లో చిత్రీకరించే సినిమాలపై 100 శాతం సుంకాలు విధించనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఆదివారం తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫామ్‌లో ట్రంప్ పోస్ట్ చేసి.. అమెరికన్ చిత్ర పరిశ్రమను పునరుద్ధరించనున్నట్లు తెలిపారు. అమెరికాలోని చలనచిత్ర పరిశ్రమ చాలా వేగంగా నాశనమవుతుందన్నారు. మన చిత్రనిర్మాతలు, స్టూడియోలను యునైటెడ్ స్టేట్స్ నుండి దూరం చేయడానికి ఇతర దేశాలు అన్ని రకాల ప్రోత్సాహకాలను అందిస్తున్నాయని విమర్శించారు. హాలీవుడ్, %ఖూూ%లోని అనేక ఇతర సినీ ప్రాంతాలు నాశనమవుతున్నాయని.. ఇది ఇతర దేశాల సమిష్టి ప్రయత్నమని.. జాతీయ భద్రతకు ముప్పుగా పరిగణిస్తున్నామని పేర్కొన్నారు. అందుకే, అమెరికా వెలుపల నిర్మించే అన్ని సినిమాలపై 100 శాతం సుంకం విధించే ప్రక్రియను ప్రారంభించడానికి వాణిజ్య శాఖ, యుఎస్ వాణిజ్య ప్రతినిధి (యుఎస్‌టిఆర్) కు అధికారం ఇచ్చానని ట్రంప్ ప్రకటించారు. అయితే, విదేశాల్లో నిర్మించే అమెరికా సినిమాలపై ఈ సుంకాలు విధిస్తారా? లేక, అమెరికాలో విడుదల చేసే విదేశీ చిత్రాలపై ఈ టారిఫ్ లు విధిస్తారా? అనే దానిపై ట్రంప్ క్లారిటీ ఇవ్వలేదు.

## పంజాబ్‌లో ఉగ్రకుట్రను భగ్నం చేసిన పోలీసులు

పహల్గామ్ ఉగ్రదాడి ఘటన అనంతరం దేశంలో మరిన్ని దాడులు జరిగే అవకాశం ఉందన్న నిఘా వర్గాల హెచ్చరికల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ క్రమంలో కేంద్ర హెూంశాఖ నిన్న అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రజలంతా స్వీయరక్షణ చర్యలపై దృష్టి సారించాలని, అత్యవసర పరిస్థితులకు సిద్ధంగా ఉండాలని సూచించింది. ఇందులో భాగంగా రేపు దేశవ్యాప్తంగా మాక్‌డ్రిల్ నిర్వహించాలని కోరింది. ఇదే సమయంలో, ఉగ్రవాద కార్యకలాపాలపై భద్రతా బలగాలు ఉక్కుపాదం మోపుతున్నాయి. పంజాబ్‌లోని అటవీ ప్రాంతానికి సమీపంలో ఉగ్ర కదలికలపై సమాచారం అందుకున్న పోలీసులు, విస్తృత గాలింపు చర్యలు చేపట్టారు. ఈ సోదాల్లో భారీగా గ్రెనేడ్లు, ఐఈడీలతో పాటు ఉగ్రవాదులు ఉపయోగించే వైర్‌లెస్ కమ్యూనికేషన్ హార్డ్‌వేర్‌ను స్వాధీనం చేసుకుని, ఉగ్ర కుట్రను భగ్నం చేసినట్లు అధికారులు వెల్లడించారు. పంజాబ్‌లో స్లీపర్ సెల్స్‌ను తిరిగి క్రియాశీలం చేసేందుకు పాకిస్థాన్ ఐఎస్ఐతో సంబంధాలున్న ఉగ్రవాద సంస్థలు ప్రయత్నిస్తున్నాయని రాష్ట్ర డీజీపీ తెలిపారు. మరోవైపు, కశ్మీర్‌లోని బుద్గాం జిల్లాలో ఉగ్రవాదులకు సహకరిస్తున్న ఇద్దరు వ్యక్తులను భద్రతా సిబ్బంది అరెస్టు చేసి, వారి నుంచి ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల కుప్వారా జిల్లాలోనూ భద్రతా బలగాలు ఓ ఉగ్ర స్థావరాన్ని ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత దేశంలో మరిన్ని దాడులకు ఆస్కారం ఉందని నిఘా వర్గాలు హెచ్చరించిన నేపథ్యంలోనే ఈ భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. దీంతో దేశవ్యాప్తంగా భద్రతా బలగాలు, పోలీసులు పూర్తి అప్రమత్తతతో వ్యవహరిస్తున్నారు. గగనతల దాడుల వంటివి జరిగితే ప్రజలు ఆందోళనకు గురికాకుండా ఎలా వ్యవహరించాలి, సైరన్ మోగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల వంటి అంశాలపై ఈ మాక్‌డ్రిల్‌లో దృష్టి సారిస్తారు.



## మొత్తంగా ఆక్రమించుకుందాం!

టెల్ అవీవ్ : గాజా కొత్త ప్రణాళికకు సోమవారం ఇజ్రాయిల్ కేబినెట్ పచ్చ జెండా వూపింది. గాజా ప్రాంతాన్ని మొత్తంగా ఆక్రమించేసుకోవడానికి, ఎంత కాలమైనా అక్కడే తిష్ట వేయడానికి మంత్రులందరూ ఆమోద ముద్ర వేశారని ఇజ్రాయిల్ అధికారులు తెలిపారు. ఈ ప్రణాళికను అమలు చేసినట్టైతే పాలస్తీనా భూభాగంలో ఇజ్రాయిల్ తన సైనిక కార్యకలాపాలను అపారంగా విస్తరిస్తుంది. దీనికి అంతర్జాతీయంగా కూడా తీవ్ర ప్రతిఘటన ఎదురయ్యే అవకాశాలు వున్నాయి. సోమవారం ఉదయమే జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ ప్రణాళికకు మంత్రులందరూ ఆమోదముద్ర వేశారు.

అంతకు కొద్ది గంటలు ముందే వేలాదిగా రిజర్వ్ సైనికులను హాజరు కావాల్సిందిగా ఆర్మీ పిలుపిచ్చినట్లు ఇజ్రాయిల్ మిలటరీ చీఫ్ తెలిపారు. హమాస్‌ను ఓడించి, గాజాలోని బందీలందరినీ విడిపించాలన్నది ఇజ్రాయిల్ యుద్ధ లక్ష్యాలుగా వున్నాయి. కొత్త ప్రణాళికను అమలు చేయడం వల్ల వందలు వేల సంఖ్యలో పాలస్తీనియన్లను దక్షిణ గాజాకు తరలిస్తారు. దీనివల్ల ఇప్పటికే తీవ్రంగా వున్న మానవతా సంక్షోభం మరింత పెచ్చరిల్లే ప్రమాదముందని భావిస్తున్నారు.

## పాక్ సై అంటే సై

### శక్తివంతమైన ఫతా క్షిపణి ప్రయోగం

ఇస్లామాబాద్ : భారత్‌తో కయ్యానికి పాకిస్థాన్ పెద్ద ఎత్తున కాలు దువ్వుతోంది. సోమవారం పాకిస్థాన్ తమ అత్యంత కీలకమైన ఫతా శ్రేణి క్షిపణిని ప్రయోగాత్మకంగా విజయవంతంగా పరీక్షించింది. ఈ విషయాన్ని పాకిస్థాన్ అధికారిక సమాచార సంస్థ ఐఎస్‌పిఆర్ ఓ ప్రకటనలో తెలిపింది. పహల్గాం ఉగ్రదాడుల తరువాతి నేపథ్యంలో భారత్ పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఇక ఏ క్షణంలో అయినా యుద్ధం అనే రీతిలో పరస్పర కవ్వింపు చర్యలతో వాతావరణం వేడెక్కింది. ఇందులో భాగంగానే ఫతా క్షిపణి పరీక్ష జరిగింది. ఇండస్ పేరిట పాకిస్థాన్ ఇప్పుడు భారీ స్థాయిలో తమ సైనిక విన్యాసాలను బలోపేతం చేసుకొంటోంది. ఉపరితలం నుంచి ఉపరితలానికి దూసుకువెళ్లే ఈ క్షిపణి తమ ముందు 120 కిలో మీటర్ల దూరంలోని శత్రు లక్ష్యాన్ని ఛేదించగలదు. దీనికి ఇతరత్రా కూడా అన్ని ప్రత్యేకతలు ఉన్నాయి. అధునాతన రీతిలో ఇది శక్తిని సంతరించుకుని ఉంది. దాడుల విషయంలో తాము భారత్‌కు అణువంత కూడా తీసిపోమని చాటుకునేందుకే పాకిస్థాన్ ఇప్పుడు క్షిపణి ప్రయోగానికి సిద్ధపడిందని విశ్లేషిస్తున్నారు. ఇనుమడించిన ఖచ్చితత్వం, మిస్సైల్ సంబంధిత నావిగేషన్ సిస్టం బలోపేతానికి ఇప్పటి పరీక్ష కీలకం అవుతుంది. ప్రధానమైన సాంకేతికత పాటవాన్ని చాటుకునేలా ఈ క్షిపణి రూపొందింది. సోమవారం ఓ రహస్య ప్రాంతంలో జరిగిన క్షిపణి పరీక్ష ఘట్టాన్ని పాకిస్థాన్‌కు చెందిన పలువురు సైనికాధికారులు, సైంటిస్టులు , ఇంజనీర్లు తిలకించారు. కాగా పరీక్ష విజయవంతం అయినందుకు సంబంధిత అధికారులను పాకిస్థాన్ సైనిక దళాల సంయుక్త అధినేత , ఆర్మీచీఫ్ అభినందనలు తెలిపారు. దేశ ప్రాదేశిక సమగ్రతకు భంగం కల్గించే ఎటువంటి అవాంఛనీయ దాడిని అయినా తిప్పికొట్ట గల , ఇదే సమయంలో ఎదురుదాడులకు సిద్ధపడ గల పాటవం సర్వం సంతరించుకుని ఉన్నామని ఈ నేపథ్యంలో ఆర్మీ చీఫ్ ఇతర వర్గాలు ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశాయి.

## గృహనిర్బంధంలో ఎస్కేఎం నేతలు



న్యూఢిల్లీ: పంజాబ్‌లో అనేక మంది సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేఎం) నాయకులను సోమవారం అక్కడి పోలీసులు 'గృహ నిర్బంధం'లో ఉంచారని రైతు నాయకులు విమర్శించారు. శంభు పోలీస్‌స్టేషన్ వెలుపల ఈనెల 6న జరిగే తమ ఆందోళనకు ముందే ఎస్కేఎం నేత జగ్జిత్‌సింగ్ దల్లెవాల్ సహా అనేక మంది నాయకులను అదుపులోకి తీసుకున్నట్టు వారు పేర్కొన్నారు. గతంలో శంభు, ఖనౌరి ప్రాంతాల్లో రైతుల ఆందోళన జరగకుండా అణచివేత పద్ధతులను ఉపయోగించారని ఆరోపిస్తూ పంజాబ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మే 6 (మంగళవారం)న ఎస్కేఎం ఆందోళనకు పిలుపునిచ్చింది. ఈ క్రమంలో పంజాబ్ పోలీసులు సోమవారం తెల్లవారుజామునే ఎస్కేఎం నేతల ఇండ్లకు చేరుకుని వారిని అదుపులోకి తీసుకున్నారని రైతు నాయకులు పేర్కొన్నారు. మంగళవారం జరిగే ఆందోళనకు ప్రజలను సమీకరించకుండా పోలీసులు వారిని నిరోధించాలను కుంటున్నారని విమర్శించారు. "ఫరీద్‌కోట్ జిల్లాలోని తన ఇంట్లో తెల్లవారుజామున 4గంటల ప్రాంతంలో దల్లెవాల్‌ను గృహనిర్బంధంలో ఉంచారు" అని ఓ రైతు నాయకుడు తెలిపారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో అనేక మంది రైతు నాయకులు ఇలాంటి పరిస్థితినే ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. అదుపులోకి తీసుకున్న వారిలో మంజిత్ సింగ్ రారు, దవీందర్ సింగ్ లాంటి రైతు నేతలు ఉన్నారు. ఈ సందర్భంగా దల్లెవాల్ సోషల్ మీడియాలో ఓ వీడియోను అప్‌లోడ్ చేశారు. "నేను ఇప్పటికీ బలహీనంగా ఉన్నాను. ఇప్పుడు కూడా నేను నడవలేను. అయినప్పటికీ పోలీసులు నన్ను నా ఇంటికి పరిమితం చేశారు" అని దల్లెవాల్ అన్నారు. రైతులు శంభు పోలీస్ స్టేషన్ వెలుపల ఒక రోజు శాంతియుత నిరసనను ప్రకటించారని, కానీ ప్రభుత్వం "భయపడి" వారిని అనుమతించడం లేదని దుయ్యబట్టారు. గతంలో జరిగిన ఆందోళనలో చాలా మంది రైతు నాయకులు, రైతులకు నష్టం వాటిల్లిందని, వారి ట్రాలీలు, ఇతర వస్తువులు శంభు, ఖనౌరి సరిహద్దు పాయింట్ల వద్ద దొంగిలించబడ్డాయని అన్నారు.

## కారులో తిప్పుతూ.. బాలికపై లైంగిక దాడి

ఫరీదాబాద్ : కారులో తిప్పుతూ.. ఓ మైనర్ బాలికపై దుండగులు రెండుసార్లు లైంగిక దాడికి పాల్పడ్డారు. ఈ ఘటన రెండు రోజుల క్రితం శనివారం హర్యానాలోని ఫరీదాబాద్‌లో చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి వివరాల్లోకి వెళితే.. పదో తరగతి చదువుతున్న ఓ బాలిక శనివారం ఉదయం తన సోదరుడిని స్కూల్ వద్ద వదిలి, తాను పాఠశాలకు వెళ్తున్నది. ఈ క్రమంలో స్కూల్ వద్ద ఆగి ఉన్న కారులో కూర్చున్న వ్యక్తి.. ఆమె కారు వద్దకు రాగానే.. అద్దం ఓపెన్ చేసి..

తనను కారు లోపలికి లాగేశాడు. వెంటనే కారును నడుస్తుండగానే అందులో ఉన్న మరో వ్యక్తి మైనర్ బాలికపై రెండుసార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. రోజంతా ఆ బాలికను కారులో తిప్పారు. స్కూల్ ముగిసే సమయానికి గ్రామ సమీపంలో కారును ఆపి ఆ బాలికను కారులో నుంచి తోసేసి వెళ్లిపోయారు. ఈ విషయాన్ని బయటకు చెబితే చంపేస్తామని బాలికను బెదిరించారు. అయితే బాలిక ఇంటికి చేరగానే తల్లిదండ్రులకు విషయం చెప్పింది. కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## అమెరికాతో దౌత్యానికి కట్టుబడి వున్నాం



అమెరికాతో దౌత్యానికి తాము కట్టుబడి వున్నామని ఇరాన్ ప్రభుత్వం స్పష్టం చేసింది. రోమ్‌లో గత శనివారం అమెరికాతో జరగాల్సిన నాల్గవ దఫా అణు చర్చలు వాయిదా పడిన నేపథ్యంలో ఇరాన్ ఈ విషయం వెల్లడించింది. చర్చలు, దౌత్య పంథాను కొనసాగించేందుకు నిబద్ధతతో వున్నామని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బాఘె సోమవారం తెలిపారు. ఇప్పటికే పలు దఫాలుగా జరిగిన చర్చల్లో కూడా తాము పాల్గొని పూర్తి సన్నద్ధతను ప్రదర్శించామని చెప్పారు. చర్చల సమయానికి సంబంధించి కూడా తాము వెసులుబాటు ధోరణితోనే వ్యవహరిస్తున్నామని చెప్పారు. తదుపరి చర్చలు ఎప్పుడనే విషయమై మధ్యవర్తి ఒమన్ నుండి వివరాలు అందడం కోసం వేచి చూస్తున్నట్లు తెలిపారు. చర్చలు జరుపుతున్న అమెరికా ప్రతినిధి బృందం వ్యవహార శైలి, వైఖరులు ఎలా వున్నాయనేదే తమకు అత్యంత కీలకమైన అంశమని బాఘె స్పష్టం చేశారు. అమెరికా అధికారులు చేసే పరస్పర విరుద్ధమైన ప్రకటనల వల్ల ఎలాంటి ఉపయోగం వుండదన్నారు. పైగా తమ ప్రాథమిక వైఖరులను సమర్ధించుకునే అంశంపై టెహరాన్ నిబద్ధతపై ఎలాంటి ప్రభావం చూపలేదని కూడా స్పష్టం చేశారు. యురేనియంను దేశీయంగా శుద్ధి చేసుకోవడంతో ఇరాన్ హక్కు అని దానిపై ఎలాంటి వాదనలకు తావు లేదని బాఘె పునరుద్ఘాటించారు. అణు కార్యక్రమానికి కావాల్సిన యురేనియంను శుద్ధి చేసుకోవడం కన్నా దిగుమతి చేసుకోవాలని అమెరికా విదేశాంగ మంత్రి మార్క్ రూబియో ఈ నెల 1న సూచించిన నేపథ్యంలో ఇరాన్ తన వైఖరి స్పష్టం చేసింది.

## ఉగ్రవాదంపై పోరు..

### భారత్‌కు జపాన్ మద్దతు



న్యూఢిల్లీ : ఉగ్రవాదంపై భారతదేశ పోరు పంథాకు జపాన్ పూర్తి స్థాయిలో మద్దతు ఇస్తుంది. సోమవారం ఇక్కడ జపాన్ రక్షణ మంత్రి జెన్ నకతనితో భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చర్చలు జరిపారు. ఆయన భారతదేశ పర్యటనకు వచ్చారు. ఆయన గౌరవార్థం రక్షణ మంత్ర విందు ఇచ్చారు. ఈ దశలో ఇటీవలి పహల్గాం ఉగ్రదాడి, భారత్ తీసుకుంటున్న ఉగ్ర నిరోధక చర్యల గురించి జపాన్ రక్షణ మంత్రికి తెలియచేశారు. ఉగ్రవాద బెడద నిర్మూలనలో అందరి సమన్వయం అవసరం అని, ఇప్పటి పరిస్థితి తీవ్రత నేపథ్యంలో తమ దేశం భారత్‌కు పూర్తిగా సహకరిస్తుందని జెన్ హామీ ఇచ్చారు. ముందుగా ఇరు దేశాల ఉన్నతాధికారుల స్థాయి సంప్రదింపులు జరిగాయి. తరువాత ఇద్దరు రక్షణ మంత్రుల ముఖాముఖి భేటీ సాగింది. ఈ సందర్భంగా అనేక ద్వైపాక్షిక విషయాలు, అంతర్జాతీయ సంక్షోభాలు, చైనా ఇప్పుడు ఇండో పసిఫిక్‌లో నిర్వహిస్తోన్న సైనిక విన్యాసాలు, దీనితో నెలకొంటున్న ఉద్రిక్తతల గురించి ఇరువురు నేతలు సమీక్షించారని అధికారులు ఆ తరువాత తెలిపారు. జపాన్ తమకు అత్యంత కీలకమైన గ్లోబల్ భాగస్వామ్యపక్షం అని , ఈ బంధంలో అనేక ప్రత్యేకతలు అంతకు మించిన వ్యూహాత్మక విషయాలు ఇమిడి ఉన్నాయని సమావేశం తరువాత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ విలేకరులకు తెలిపారు. ఇటు భారతదేశం పాకిస్థాన్‌తో పలు విధాలుగా ఉగ్రవాద చర్యల బెడదను ఎదుర్కొంటోంది. మరో వైపు జపాన్‌ను ఇతర దేశాలను చైనా తన సైనిక పాటవ ప్రదర్శనలతో భయపెడుతోంది. ఈ దశలో జపాన్ భారత్ రక్షణ మంత్రుల అత్యున్నత స్థాయి భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది.

## అమెరికాలో పడవ ప్రమాదం..

శాన్ ఫ్రాన్సిస్కో: అమెరికాలోని శాన్ డియాగో తీరంలో పడవ ప్రమాదం జరిగింది. సోమవారం తెల్లవారుజామున టోరీ పైన్స్ స్టేట్ బీచ్ సమీపంలో పడవ బోల్తా పడటంతో ముగ్గురు మరణించగా, ఓ భారతీయ కుటుంబానికి చెందిన ఇద్దరు పిల్లలు సహా ఏడుగురు గల్లంతయ్యారు. ఈ ఘటనపై శాన్ ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సులేట్ విచారం వ్యక్తం చేసింది. భారత కాన్సులేట్ జనరల్ ప్రకారం.. బాధితుల్లో ఒక భారతీయ కుటుంబం కూడా ఉంది. ఇద్దరు భారతీయ పిల్లలు ఇప్పటికీ కనిపించకుండా పోయారు. వారి తల్లిదండ్రులు లా జోల్లాలోని స్క్రిప్స్ మెమోరియల్ హాస్పిటల్‌లో వైద్య చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై స్థానిక అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నామని కుటుంబానికి అవసరమైన అన్ని సహాయాన్ని అందిస్తున్నామని కాన్సులేట్ %శ%లో వెల్లడించింది. కాగా, ఈ సంఘటనలో నలుగురు గాయపడినట్లు సమాచారం. మిస్సైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# చక్కని ఆరోగ్యం

## సూర్యాస్తమయానికి ముందే రాత్రి భోజనం..?

చాలా మంది రాత్రిపూట ఆలస్యంగా తింటుంటారు. ఇది మంచి పద్ధతి కాదు. ఆలస్యంగా కంటే కాస్త ముందుగానే తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. మీరు సాధారణంగా జైన ఆహారం గురించి వినే ఉంటారు. జైనులు సూర్యాస్తమయానికి ముందే భోజనం చేస్తారు. మనం ఆరోగ్యంగా ఉండటానికి మనం తీసుకునే ఆహారమే కాదు, దానిని తీసుకునే సమయం కూడా చాలా ముఖ్యం. చాలా మంది రాత్రిపూట ఆలస్యంగా తింటుంటారు. ఇది మంచి పద్ధతి కాదు. ఆలస్యంగా కంటే కాస్త ముందుగానే తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. మీరు సాధారణంగా జైన ఆహారం గురించి వినే ఉంటారు. జైనులు సూర్యాస్తమయానికి ముందే భోజనం చేస్తారు. ఆ తర్వాత ఎలాంటి ఆహారం తీసుకోరు. ఇలా చేయడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. ఇది చిన్న అభ్యాసంలా అనిపించినప్పటికీ, దీని వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. కాబట్టి సాయంత్రం పూట సూర్తస్తమయానికి ముందే భోజనం తినడం వల్ల శరీరానికి ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో ఇక్కడ తెలుసుకుందాం.. సాయంత్రం తర్వాత మన శరీరంలో ఆహారం జీర్ణమయ్యే ప్రక్రియ నెమ్మదిస్తుంది. అంటే జీవక్రియ చీకటి పడే కొద్దీ క్రమంగా నెమ్మదిస్తుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం కాకపోతే అది శరీరంలో కొవ్వుగా మారే ప్రమాదం ఉంది. దీనివల్ల బరువు పెరగడం, అజీర్ణం, ఉబ్బరం వంటి సమస్యలు వస్తాయి. కాబట్టి రాత్రి భోజనం త్వరగా తినడం వల్ల ఈ రకమైన సమస్యలు తగ్గుతాయి. శరీరం ఆహారాన్ని సులభంగా జీర్ణం చేసుకుంటుంది. కాబట్టి ఈ రకమైన అభ్యాసం మనం ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడుతుంది. మన శరీరానికి రాత్రిపూట విశ్రాంతి అవసరం. కాబట్టి భోజనం ఆలస్యం అయితే, శరీరం విశ్రాంతిపై పూర్తిగా దృష్టి పెట్టలేకపోతుంది. అదే సాయంత్రం త్వరగా భోజనం చేస్తే, అప్పుడు మీ శరీరం బాగా విశ్రాంతి తీసుకుంటుంది. ఇది నిద్రలేమి సమస్యను నివారిస్తుంది. రాత్రిపూట నిద్రపోవడం వల్ల మానసిక ఒత్తిడి కూడా తగ్గుతుంది. దీనివల్ల ఆరోగ్యం మెరుగుపడుతుంది. శరీరంలో లెప్టిన్, గ్రెలిన్ అనే హార్మోన్లు ఉంటాయి. ఇవి ఆకలి, తృప్తిని నియంత్రిస్తుంది. కాబట్టి, భోజనం ఆలస్యం చేయడం వల్ల ఈ హార్మోన్లపై ప్రతికూల ప్రభావం పడుతుంది. నిద్రకు అవసరమైన మెలటోనిన్ అనే హార్మోన్ పనితీరు కూడా బలహీనపడుతుంది. దీని కారణంగా రాత్రి సరిగ్గా నిద్రపోలేరు. ఇది మరింత అలసిపోయేలా చేస్తుంది. మీరు ఆలస్యంగా తినేవారైతే, మీ ఆహారంలో ఎక్కువ కార్బోహైడ్రేట్లు ఉంటే అవి మీ రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి. ఇది టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని పెంచుతుంది. అదే రాత్రి, మీరు కాస్త ముందుగా భోజనం చేస్తే, ఇన్సులిన్ స్థాయిలు మెరుగ్గా ఉంటాయి. ఈ చర్య మధుమేహం వంటి సమస్యను నియంత్రించడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా, సాయంత్రం 7



గంటలకు ముందు తినే అలవాటు మీకు అనేక విధాలుగా సహాయపడుతుంది. ఇది అర్ధరాత్రి ఆకలి వేయకుండా, అవాంఛిత ఆహారాలు తినకుండా నిరోధిస్తుంది. కాబట్టి వీలైతే, జైనులు ఇప్పటికీ అనుసరిస్తున్న ఈ పద్ధతిని అవలంబించండి. ఆరోగ్యంగా ఉండండి.



## కొంచెం చేదుగున్నా ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలు..?

కాకరకాయ రసం అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలిగిన ఒక అద్భుతమైన డ్రింక్. దీని రుచి చేదు అయినప్పటికీ ఇది రక్తంలో షుగర్ స్థాయిని సమతుల్యం చేయడంలో కాలేయాన్ని శుద్ధి చేయడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. రోజూ ఖాళీ కడుపుతో దీనిని తాగడం వల్ల శరీరానికి విపరీతమైన లాభాలను ఇస్తుంది. కాకరకాయ చేదు రుచి ఉన్నా దీనిలో ఎన్నో ఆరోగ్య గుణాలు దాగివున్నాయి. ముఖ్యంగా రోజూ ఖాళీ కడుపుతో కాకరకాయ రసం తాగడం వల్ల శరీరానికి ఎన్నో రకాల లాభాలు కలుగుతాయని నిపుణుల అభిప్రాయం. కాకరకాయ జ్యూస్‌లో పీచు (ఫైబర్), పొటాషియం, సోడియం, ఫాస్ఫరస్, మెగ్నీషియం, మాంగనీస్, క్యాల్షియం, రైబోఫ్లావిన్ (ఎన్ దీ2), రాగి, జింక్, ఐరన్ వంటి ఎన్నో ఖనిజాలూ, విటమిన్లూ ఉన్నాయి. ఇవన్నీ శరీరానికి అవసరమైన ముఖ్య పోషకాలు. ఇవి శరీర కణజాలాల పనితీరును మెరుగుపరుస్తాయి. రోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో కాకరకాయ రసం తాగితే రక్తంలో షుగర్ స్థాయిని సమతుల్యం చేయగలుగుతుంది. అందుకే మధుమేహ బాధితులకు ఇది ఒక సహజ చికిత్సలాంటిదే. ఈ రసంలో ఉండే చురుకైన శక్తి వలన శరీరంలో ఇన్సులిన్ విడుదల మెరుగుపడుతుంది. కాకరకాయ రసంలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు చాలా ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీరానికి హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ను తొలగించడంలో సహాయపడతాయి. ఫలితంగా శరీరం వ్యాధులపై పోరాడే సామర్థ్యం పెరుగుతుంది. తక్కువగా జబ్బులు పడే పరిస్థితి ఏర్పడుతుంది. ఫైబర్ ఎక్కువగా ఉండటంతో కాకరకాయ జ్యూస్ జీర్ణక్రియకు ఎంతో మేలు చేస్తుంది. ఇది అజీర్ణం, గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యల నుంచి ఉపశమనం ఇస్తుంది. అలాగే ఇది పేగుల శుభ్రతను కాపాడుతుంది. కాకరకాయ రసం కాలేయాన్ని శుద్ధి చేయడంలో సహాయపడుతుంది. ఇది లోపలికి చేరిన విషపదార్థాలను బయటకు పంపి కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. శరీరంలో బలహీనత తగ్గుతుంది, శక్తి స్థాయిలు పెరుగుతాయి. కాకరకాయ రసం చేదుగా ఉండటంతో కొంతమందికి తాగడం కష్టంగా అనిపించవచ్చు. కానీ చిన్న పరిమాణంలో రోజూ తీసుకుంటూ పోతే శరీరానికి ఎటువంటి ఇబ్బంది ఉండదు. ఒక్కసారిగా ఎక్కువ తీసుకోవడం కాకుండా తగిన మోతాదులో వాడితేనే దీని ప్రయోజనాలు తెలుస్తాయి. రోజూ ఉదయం కాకరకాయ రసం తాగడం వలన శరీరం హెల్తీగా ఉంటుంది, వ్యాధుల రాక తగ్గుతుంది. అయితే ఎప్పటికైనా మొదలుపెట్టేముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది.

## గుండె పదిలంగా ఉండాలంటే.. వంటింట్లో ఇది తప్పక ఉండాల్సిందే


ఎండిన నిమ్మకాయలు అనేక పోషకాలను కలిగి ఉండటంతో ఆరోగ్యానికి ఎంతో మంచివిగా పని చేస్తాయి. ఈ నిమ్మకాయలు శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు అందిస్తాయి. ఈ పోషకాలు అనేక ఆరోగ్య సమస్యలను నివారించడంలో, శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. ఎండిన నిమ్మకాయలో తాజా నిమ్మకాయల కంటే ఎక్కువ పోషకాలు ఉంటాయి. ప్రాముఖ్యంగా ఎండిన నిమ్మకాయలు విటమిన్ జ, ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, ఫైబర్, విటమిన్ దీ12 వంటి కీలక పోషకాలతో నిండి ఉంటాయి. ఈ పోషకాలు శరీరాన్ని శక్తివంతంగా ఉంచుతాయి.. వ్యాధులకు వ్యతిరేకంగా రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఎండిన నిమ్మకాయలో పుష్కలంగా ఉండే ఫైబర్, జీర్ణవ్యవస్థను బలపరచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఫైబర్ అజీర్ణం, పేగుల అసౌకర్యాలు వంటి సమస్యలను తగ్గిస్తూ జీర్ణక్రియ సజావుగా కొనసాగేందుకు సహాయపడుతుంది. అలాగే ఎండిన నిమ్మకాయలు మలబద్ధకం లేదా ఇతర జీర్ణక్రియ సమస్యలను కూడా తగ్గించడంలో సహాయపడతాయి. ఎండిన నిమ్మకాయల్లో ఉండే విటమిన్ జ శరీరంలో



రోగనిరోధక వ్యవస్థను శక్తివంతంగా పని చేసేలా చేస్తుంది. ఇది శరీరాన్ని వైరస్‌లు, బ్యాక్టీరియా వంటి సంక్రమణల నుండి కాపాడడంతో పాటు వాతావరణంలో వచ్చే మార్పులకు తట్టుకునే శక్తిని కూడా అందిస్తుంది. నిత్యం చిన్న మోతాదులో ఎండిన నిమ్మకాయలను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల ఇమ్యూనిటీ బలపడుతుంది. ఎండిన నిమ్మకాయల్లో యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఈ యాంటీఆక్సిడెంట్లు చర్మానికి మంచిది. వీటి ఉపయోగం వల్ల చర్మం శుభ్రంగా, కాంతివంతంగా మారడమే కాదు, జుట్టు, ముఖంపై వృద్ధాప్య లక్షణాలు కనిపించే అవకాశం తగ్గుతుంది. ఎండిన నిమ్మకాయలు చర్మంపై ఉన్న మచ్చలను తగ్గిస్తాయి. అలాగే ఆరోగ్యాన్ని అందించే పోషకాలను కలిగి ఉంటాయి. ఎండిన నిమ్మకాయలు రక్తపోటును నియంత్రించడంలో చాలా సహాయపడతాయి. వీటిలో ఉన్న పొటాషియం రక్తపోటును క్రమంగా నియంత్రించి గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఎండిన నిమ్మకాయలు హైపర్ టెన్షన్‌ను నియంత్రించడానికి సహాయపడతాయి తద్వారా గుండెకి తగిన ఆరోగ్యాన్ని అందిస్తాయి. ఎండిన నిమ్మకాయలోని ఫైబర్ శరీరానికి శక్తినిచ్చే ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది. ఈ ఫైబర్ కడుపులో నిండినట్లుగా అనిపిస్తుంది తద్వారా ఆకలి తగ్గుతుంది. ఇది అధిక ఆకలికి నివారణగా పని చేస్తుంది. అదే సమయంలో తేలికపాటి అజీర్ణాన్ని కూడా తగ్గించి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఎండిన నిమ్మకాయలు సహజ డిటాక్సిఫైయర్‌గా పనిచేస్తాయి. అవి శరీరంలోని విషపదార్థాలను తొలగించి శరీరాన్ని శుద్ధి చేసే ప్రక్రియలో సహాయపడతాయి. ఇవి కాలేయ ఆరోగ్యానికి అవసరమైన విటమిన్లు, జీర్ణక్రియకు సంబంధించిన రసాయనాలను అందించి శరీరాన్ని శుభ్రపరచడంలో సహాయపడతాయి. ఎండిన నిమ్మకాయను నేరుగా తీసుకోవచ్చు లేదా జ్యూస్, చాట్ లేదా ఇతర వంటకాలలో చేర్చుకుని తినవచ్చు. దీనిని రోజువారీ ఆహారంలో చేర్చుడం ద్వారా ఆరోగ్యం మరింత బలపడుతుంది. ప్రతిరోజూ ఎండిన నిమ్మకాయను తీసుకోవడం ద్వారా శరీరం ఈ విలువైన పోషకాలను పొందగలుగుతుంది.

## రాత్రిళ్లు మీకూ కాళ్లల్లో ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా?

గుండెపోటు వచ్చే ముందు శరీరంలోని కొన్ని భాగాలు హెచ్చరిక సంకేతాలను ఇస్తాయి. ఒక్కోసారి గుండెపోటుకు ముందు కాళ్ళలో నొప్పి వస్తుంది. గుండె ధమనులలో కొవ్వు, కొలెస్ట్రాల్, కొన్ని అడ్డంకులు పేరుకుపోతాయి. ఇలాంటి సందర్భంలో రక్త ప్రసరణ తగ్గుతుంది. ఈ అడ్డంకులు గుండెకు ఆక్సిజన్ అందకుండా రక్తం సరఫరాను అడ్డుకుంటాయి. ఇది గుండెపోటుకు దారితీస్తుంది. శరీరంలోని ప్రతి భాగం ఒకదానితో ఒకటి అనుసంధానించబడి ఉంటుంది. దీని అర్థం శరీరంలోని ఒక భాగంలో వచ్చే మార్పులను మరొక భాగం సంకేతీకరిస్తుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. మన శరీరంలో ముఖ్యమైన భాగంలో గుండె ఒకటి. అయితే హార్ట్ బ్లాకేజ్ అనేది ఇటీవల కాలంలో పిల్లల నుంచి పెద్దల వరకు అందరినీ వేధిస్తున్న ఒక ప్రధాన సమస్య. గుండెపోటు వచ్చే ముందు శరీరంలోని కొన్ని భాగాలు హెచ్చరిక సంకేతాలను ఇస్తాయి. ఒక్కోసారి గుండెపోటుకు ముందు కాళ్ళలో నొప్పి వస్తుంది. గుండె ధమనులలో కొవ్వు, కొలెస్ట్రాల్, కొన్ని అడ్డంకులు పేరుకుపోతాయి. ఇలాంటి సందర్భంలో రక్త ప్రసరణ తగ్గుతుంది. ఈ అడ్డంకులు గుండెకు ఆక్సిజన్ అందకుండా రక్తం



సరఫరాను అడ్డుకుంటాయి. ఇది గుండెపోటుకు దారితీస్తుంది. గుండె ధమనులలో అడ్డంకులు ఏర్పడినప్పుడు, రక్త సరఫరా తగ్గుతుంది. దీనివల్ల రాత్రిపూట కాళ్లలో నొప్పి వస్తుంది. ఇది అసౌకర్యాన్ని కూడా కలిగిస్తుంది. నొప్పి అనేక విధాలుగా వ్యక్తమవుతుంది. నడుస్తున్నప్పుడు తిమ్మిరి, భారంగా అనిపించడం లేదా కండరాల నొప్పులు (క్లాడికేషన్) ఈ లక్షణాలు కనిపిస్తాయి. విశ్రాంతి తీసుకుంటే అది తగ్గుతుంది. ఈ నొప్పి రెండు రోజుల కన్నా ఎక్కువ కాలం కొనసాగితే మాత్రం దానిని గుండెపోటుకు హెచ్చరిక సంకేతంగా పరిగణించాలి. పాదాలు లేదా కాళ్ళలో చలి లేదా తిమ్మిరి అనిపించడం గుండె ధమనులలో అడ్డంకుల సాధారణ లక్షణం. రక్త ప్రవాహం తగ్గినప్పుడు, ఆక్సిజన్ పోషకాలు పంపిణీ చేయబడవు. పాదాలు చల్లగా ఉంటే ఇది స్పష్టంగా కనిపిస్తుంది. ఇలా తరచుగా సంభవిస్తే వెంటనే వైద్య సలహా తీసుకోండి. కాళ్ళు లేదా పాదాలలో వాపు గుండె ధమనులలో అడ్డంకుల సంకేతం కావచ్చు. రక్త ప్రసరణ సరిగా లేదని అర్థం. ఇది శరీరంలో ద్రవం పేరుకుపోవడానికి దారితీస్తుంది. ఈ లక్షణాలు రాత్రిపూట కాళ్లలో కనిపిస్తాయి. ఈ లక్షణాన్ని విస్మరించకూడదు. ఎందుకంటే ఇది గుండె సమస్యలతో సహా ఇతర ఆరోగ్య సమస్యలకు సూచన కావచ్చు. కాళ్ళు మరియు కాళ్ళ చర్మంలో మార్పులు గుండె ధమనులలో అడ్డంకులు ఉన్నాయని స్పష్టమైన సూచన. కాళ్ళపై చర్మం మెరుస్తూ, నీలం లేదా ఊదా రంగులో కనిపిస్తే, అది గుండెపోటుకు సూచన కావచ్చు.

## ప్రతి నాన్న తన కొడుక్కి ఈ విషయాలు తప్పక చెప్పాలి..

పిల్లల అభివృద్ధిలో తల్లి, తండ్రి చాలా ముఖ్యం. తల్లిదండ్రుల పాత్ర పిల్లలపై ప్రభావం చూపుతుంది. పిల్లలకు తండ్రులే ఆదర్శప్రాయులు. చాలా మంది పిల్లలు తమ తల్లి మాట వినకపోవచ్చు కానీ తమ తండ్రి మాటకు మాత్రం చాలా అవిధేయత చూపుతారు. అయితే తండ్రి తన పిల్లలకు సమాజంలో ఎలా జీవించాలి? కష్టాలను ఎలా ఎదుర్కోవాలి? వంటి కొన్ని విషయాలను నేర్పించాలి. పిల్లల అభివృద్ధిలో తల్లి, తండ్రి చాలా ముఖ్యం. తల్లిదండ్రుల పాత్ర పిల్లలపై ప్రభావం చూపుతుంది. పిల్లలకు తండ్రులే ఆదర్శప్రాయులు. చాలా మంది పిల్లలు తమ తల్లి మాట వినకపోవచ్చు కానీ తమ తండ్రి మాటకు మాత్రం చాలా అవిధేయత చూపుతారు. అయితే తండ్రి తన పిల్లలకు సమాజంలో




ఎలా జీవించాలి? కష్టాలను ఎలా ఎదుర్కోవాలి? వంటి కొన్ని విషయాలను నేర్పించాలి. ఇది ప్రతి తండ్రి బాధ్యత. కొంతమంది పిల్లలు తమకంటే పెద్దవారితో గౌరవంగా మాట్లాడరు. ఈ సందర్భంలో ఇతరులను గౌరవించడం ఎంత ముఖ్యమో, మన చిన్న చర్యలు ఎంత ప్రభావాన్ని చూపుతాయో తండ్రి తన పిల్లలకు నేర్పించాలి. అలాగే చాలా మంది పిల్లలు ఎదిగాక తమ తల్లిదండ్రులను రోడ్డున పడేస్తుంటారు. ఈ సందర్భంలో ప్రతి తండ్రి తన పిల్లలకు చిన్నప్పటి నుండే తల్లిదండ్రులు, కుటుంబ విలువల గురించి నేర్పించాలి. ప్రతి తండ్రి తన పిల్లలకు విజయానికి సత్వరమార్గాలు లేవని నేర్పించాలి. కష్టపడితేనే ఫలితం ఉంటుందని, విజయం సాధిస్తామని తండ్రి తన పిల్లలకు నేర్పించాలి. ప్రతి తండ్రి తన పిల్లలకు భయాలు, ఇబ్బందులు, సవాళ్లను ఎలా ఎదుర్కోవాలో, ధైర్యంగా ఎలా ఉండాలో, ఆత్మవిశ్వాసాన్ని ఎలా పెంపొందించుకోవాలో కూడా నేర్పించాలి. ఒక తండ్రి తన పిల్లలకు బాధ్యత గురించి ఖచ్చితంగా నేర్పించాలి. అవును.. బాధ్యత ఎంత ముఖ్యమో, బాధ్యతాయుతమైన నిర్ణయాలు తీసుకోవడం ఎంత ముఖ్యమో, అది సంబంధాలను నిర్వహించడంలో అయినా లేదా పనిలో అయినా వారికి తప్పక నేర్పించాలి. ముఖ్యంగా తండ్రి తన కొడుకుకు స్త్రీలను గౌరవించడం నేర్పించాలి. చిన్నప్పటి నుండే స్త్రీలను ద్వేషంతో చూడకూడదని, గౌరవంగా చూడాలని పిల్లలను చెప్పాలి. తల్లిదండ్రులు తమ పిల్లలకు నిజాయితీ ప్రాముఖ్యతను నేర్పించాలి. ఏ సంబంధంలోనైనా లేదా జీవితంలోనైనా స్నేహం, ప్రేమ, నిజాయితీని నేర్పించాలి. తండ్రులు తమ పిల్లలకు క్రమశిక్షణ, ఆర్థిక నిర్వహణ, జీవితాన్ని ఎలా గడపాలి, సమాజంలో ఎలా జీవించాలి అనే దాని గురించి కూడా నేర్పించాలి.

## మిర్చితో గుండెకు వేయి ఏనుగుల బలం..

విగ్రహం చిన్నదే కావచ్చు, కానీ కీర్తి గొప్పది అనే సామెత మీరు వినే ఉంటారు. మిరపకాయ కూడా అలాంటిదే. ఇవి పరిమాణంలో చిన్నగా ఉన్నప్పటికీ ఆరోగ్య ప్రయోజనాలు మాత్రం చాలా గొప్పగా ఉంటాయి. మిరపకాయను మర్చిపోయి కొరికితేనే దీని కారం నుంచి కోలుకోవడానికి చాలా సమయం పడుతుంది. విగ్రహం చిన్నదే కావచ్చు, కానీ కీర్తి గొప్పది అనే సామెత మీరు వినే ఉంటారు. మిరపకాయ కూడా అలాంటిదే. ఇవి పరిమాణంలో చిన్నగా ఉన్నప్పటికీ ఆరోగ్య ప్రయోజనాలు మాత్రం చాలా గొప్పగా ఉంటాయి. మిరపకాయను మర్చిపోయి కొరికితేనే దీని కారం నుంచి కోలుకోవడానికి చాలా సమయం పడుతుంది. అయినప్పటికీ కొందరు వీటిని తమ రోజువారీ ఆహారంలో తీసుకుంటూ ఉంటారు. సాధారణంగా మిర్చి వంటలో ఉపయోగించడం వల్ల ఆహార రుచి పెరగడమే కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా అందిస్తాయి. వీటిని వంటలో క్రమం తప్పకుండా ఉపయోగించడం వల్ల ఉబ్బరం, కడుపు నొప్పితో సహా జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. మిరపకాయలను ఆహారంలో భాగంగా చేర్చుకోవడం వల్ల పంటి నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇది చిగుళ్ళను బలోపేతం చేయడానికి, దంత ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కూడా సహాయపడుతుంది.

ఇది రక్తపోటును నియంత్రించడంలో, గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది. బరువు పెరగడం, ఊబకాయం సమస్యలను నివారిస్తుంది. అంతేకాకుండా ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది, క్రిములకు వ్యతిరేకంగా పోరాడుతుంది. వంటల్లో కారపు మిరియాలను చేర్చుకోవడం వల్ల కీళ్ల నొప్పులు, ఆర్థరైటిస్, వృద్ధాప్యంలో వచ్చే ఇతర దీర్ఘకాలిక సమస్యలను నివారిస్తుంది.

# సినిమా



## స్పోర్ట్స్ డ్రామాలో సుహాస్.. తమిళంలో అరంగేట్రం

కలర్ ఫొటో, రైటర్ పద్మభూషణ్ తదితర సినిమాలతో ఆకట్టుకున్న హీరో సుహాస్.. ఇప్పుడు తమిళ చిత్రసీమలోనూ అడుగుపెట్టాడు. సూరి హీరోగా నటిస్తున్న ఓ మూవీలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఇందుకు సంబంధించిన ఫస్ట్ లుక్ ని తాజాగా రిలీజ్ చేశారు. సూరి, మహిమ నంబియార్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా మండాడీ. ఇందులో తెలుగు నటుడు సుహాస్ కీలక పాత్ర చేస్తున్నాడు. లుంగీ, నెరిసిన జుట్టుతో సునామీ రైడర్స్ ?అనే జెర్సీతో కనిపించాడు. ప్రతినాయక పాత్రలా అనిపిస్తోంది. మతిమారన్ దర్శకుడు కాగా త్వరలో రిలీజ్ వివరాలు ప్రకటించనున్నారు. జీవీ ప్రకాశ్ సంగీతమందిస్తున్నాడు.






## ఓటీటీలోకి సిద్ధు జొన్నలగడ్డ జాక్ మూవీ

యువ కథానాయకుడు సిద్ధు జొన్నలగడ్డ నటించిన తాజా చిత్రం 'జాక్'. కొంచెం క్రాక్ అనేది ట్యాగ్‌లైన్. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం గతనెల 10వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే, ఇప్పుడు ఈ చిత్రం ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. మే 8వ తేదీన ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. తెలుగుతోపాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ఇది ప్రేక్షకులకు అందుబాటులోకి రానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ నెట్‌ఫ్లిక్స్ ఇండియా సౌత్ ఎక్స్ ఖాతాలో తాజాగా పోస్ట్ పెట్టింది. డీజే టిల్లుతో యూత్‌తోపాటు ఫ్యామిలీ ఆడియెన్స్‌లో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు సిద్ధు జొన్నలగడ్డ ఆ తర్వాత టిల్లు స్క్వేర్ మూవీతో మరో హిట్ అందుకున్నాడు. ఈ రెండు సినిమాల తర్వాత సిద్ధు జొన్నలగడ్డ కాంపౌండ్ నుంచి వచ్చిన చిత్రం జాక్ బొమ్మరిల్లు భాస్కర్ డైరెక్ట్ చేశాడు. బేబి సినిమాతో అదిరిపోయే క్రేజ్ సంపాదించిన వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా నటించింది. కథ గురించి: జాక్ అలియాస్ పాబ్లో నెరోడా (సిద్ధు జొన్నలగడ్డ) చాలా తెలివైన కుర్రాడు. చిన్నప్పటి నుంచి ఏవేవో కావాలని కలలు కంటుంటాడు. కానీ ఏది కూడా రూల్ ప్రకారం చేయడు. తనకంటూ ఒక సేఫరేట్ స్టయిల్ పెట్టుకుంటాడు. తనకి సాధారణమైన పని చేయడం ఇష్టం వుండదు. 'రా' ఏజెంట్ కావాలని అనుకుంటాడు. ఇంటర్వ్యూకి వెళ్తాడు. అయితే జాబ్ వచ్చేలోపే దేశాన్ని కాపాడే ఓ మిషన్ లో భాగంగా ఉగ్రవాదులు వెంటపడతాడు. తీవ్రవాదిని వెదుక్కుంటూ నేపాల్ వెళ్తాడు. తర్వాత ఏం జరిగింది? ఈ కథలో మనోజ్ (ప్రకాష్ రాజ్), రెహ్మాన్ (రాహుల్ దేవ్), ఆప్షాన్ బేగం (వైష్ణవి చైతన్య) ఎవరు? చివరి జాక్ మిషన్ సక్సెస్ అయ్యిందా లేదా? అనేది మిగతా కథ.

## సెంచరీ కొట్టిన అర్జున్ సర్కార్

'హిట్3: ది థర్డ్ కేస్' వంద కోట్ల క్లబ్‌లో చేరిపోయింది. కేవలం నాలుగురోజుల్లోనే ఈ రికార్డ్‌ను సాధించడంతో నాని ఫ్యాన్స్‌లో మరింత ఉత్సాహం పెరిగింది. మొదటిరోజే భారీ ఓపెనింగ్స్ రాబట్టిన ఈ మూవీ ఆ తర్వాతి రోజుల్లో కూడా జోరు పెంచింది. ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద ఈ మూవీకి పెద్దగా పోటీ లేకపోవడం ఆపై సినిమా పట్ల పాజిటీవ్ టాక్ రావడంతో థియేటర్స్ వద్ద అర్జున్ సర్కార్ సందడి చేస్తున్నాడు. హిట్3 వంద కోట్ల క్లబ్‌లో చేరిందని తాజాగా ఒక పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. శైలేష్ కొలను దర్శకత్వంలో వాల్ పోస్టర్ సినిమా, నాని యూనానిమస్ ప్రోడక్షన్స్ బ్యానర్స్ పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించిన ఈ చిత్రం మే 1న విడుదలైంది. ఈ చిత్రంలో శ్రీనిధీ శెట్టి హీరోయిన్‌గా నటించారు. హిట్3 సినిమా కేవలం నాలుగురోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 101 కోట్ల గ్రాస్ రాబట్టినట్లు ప్రకటించారు. నాని కెరీర్‌లో ఇప్పటి వరకు అత్యధిక కలెక్షన్స్ సాధించిన చిత్రంగా దసరా (రూ.120 కోట్లు) ఉంది. మరో వారంలోపే ఆ రికార్డ్‌ను సులువుగా హిట్3 చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. ఇప్పటి వరకు నాని కెరీర్‌లో వంద కోట్ల క్లబ్‌లో ఉన్న సరిపోదా శనివారం రూ.101 కోట్లు, ఈగ రూ. 100 కోట్లు చిత్రాలు ఉన్నాయి. ఇప్పుడు హిట్3 నాలుగో చిత్రంగా రికార్డ్? క్రియేట్ చేసింది. హిట్3 విడుదల సమయంలో సూర్య 'రెట్రో', హిందీలో అజయ్ దేవగణ్ 'రైడ్ 2' చిత్రాలు మే 1న థియేటర్లలోకి వచ్చాయి. వాటిలో ఏదీ పెద్దగా ప్రేక్షకులను మెప్పించలేదు. కానీ, హిట్3 మూవీలో కాస్త వయెలెన్స్ ఎక్కువగా ఉన్నప్పటికీ నాని అద్భుతమైన నటనతో దుమ్మురేపాడు. ఈ మూవీకి నిర్మాత కూడా నానినే కావడం విశేషం. త్వరలో 'ప్యారడైజ్' షూటింగ్‌లో నాని జాయిన్ అవుతాడు. ఆ తర్వాత సుజీత్‌తో సినిమా చేస్తాడు. ఇదే కాకుండా మెగాస్టార్ చిరంజీవి-శ్రీకాంత్ ఓదెల చిత్రానికి నిర్మాత కూడా నానినే. ఇలా నాని లైనప్ స్ట్రాంగ్ గా ఉంది.




## పెద్దిలో రామ్ చరణ్ షాట్‌ని రీక్రియేట్ చేసిన డీసీ.. అదిరిపోలా?

రామ్ చరణ్, జాన్వీ కపూర్ ప్రధాన పాత్రలలో బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న చిత్రం పెద్ది. అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు దర్శకుడు. అయితే ఈ మూవీని వచ్చే ఏడాది రామ్ చరణ్ బర్త్ డే స్పెషల్‌గా రిలీజ్ చేయనున్నారు. ఇటీవల మూవీ నుండి గ్లింప్స్ విడుదల కాగా, ఇందులో రామ్ చరణ్ క్రికెట్ షాట్ అయితే ఓ రేంజ్‌లో ఉంది. పెద్ది సినిమాను బుచ్చిబాబు ఏ స్థాయిలో ఊహించుకున్నాడో.. అతని విజన్ ఏంటో ఒక్క ఫస్ట్ షాట్‌తోనే అర్థమైపోయింది. గ్లింప్స్ రిలీజ్ అయిన తర్వాత నుండి ఆ షాట్‌ని చాలా మంది అనుకరించే ప్రయత్నం చేస్తున్నారు. చిన్న చిన్న టోర్నమెంట్స్‌లోనే కాక ఇప్పుడు ఐపీఎల్ జట్టు డీసీ తమ ప్రమోషన్‌లో కూడా వాడుకోవడం విశేషం. ఉప్పల్ వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్), ఢిల్లీ క్యాపిటల్స్ (డీసీ) మధ్య మ్యాచ్ జరగనున్న విషయం తెలిసిందే. ఈ మ్యాచ్ నేపథ్యంలో డీసీ టీమ్ ఓ వీడియో విడుదల చేయగా, ఇది ఎంతగానో ఆకట్టుకుంది. 'పెద్ది' సినిమా గ్లింప్స్ ఆడియోతో ఈ వీడియోను ఎడిట్ చేయగా, ఇందులో రామ్‌చరణ్ కొట్టిన షాట్‌ను ఢిల్లీ ఆటగాడు సమీర్ రిజ్వీ రీక్రియేట్ చేసి చూపించాడు. దీన్ని ఢిల్లీ క్యాపిటల్స్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేయగా పెద్ది టీమ్ రీట్వీట్ చేసింది. ఇప్పుడు ఈ వీడియో కూడా ప్రతి ఒక్కరిని ఎంతగానో ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం వీడియో అయితే నెట్టింట తెగ హల్‌చల్ చేస్తుంది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే ఈ రోజు జరిగే మ్యాచ్ సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు చాలా కీలకం. ప్లేఆఫ్స్ ఆశలు సజీవంగా ఉండాలంటే ఈ మ్యాచ్‌లో తప్పనిసరిగా గెలవాల్సిందే. ఓడితే మాత్రం ప్లేఆఫ్స్ రేసు నుంచి ఎస్ఆర్‌హెచ్ తప్పుకున్నట్టే.

# రైట్.. రైట్



-మొదటిపేజీ తరువాయి

ఉండాలని, మరోసారి సమ్మె చేయడానికి సిద్ధంగా ఉండాలనిర్టీసీ జేఏసీ చైర్మన్ వెంకన్న తెలిపారు.

ఆర్టీసీ ఇప్పుడిప్పుడే కోలుకుంటోని సమ్మెకు వెళ్తే సంస్థ మనుగడుకు ప్రమాదం ఏర్పడుతుందన్నారు. అదే సమయంలో ఆర్టీసీ యాజమాన్యం కార్మికులకు లేఖ రాసింది. ఆర్టీసీఉద్యోగుల సంక్షేమం విషయంలో ఏ మాత్రం రాజీపడబోదని హామీ ఇచ్చింది. సమ్మె పేరుతో ఉద్యోగులను బెదిరిస్తే కఠిన చర్యలు ఉంటాయని యాజమాన్యంలేఖను విడుదల చేసింది. ఈ మేరకు తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు యాజమాన్యం బహిరంగ లేఖ రాసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఆర్థిక పరిస్థితిపై చేసిన వ్యాఖ్యలు ఆర్టీసీ కార్మికులను ఆలోచింపచేశాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆర్థికపరమైన డిమాండ్లు నెరవేర్చే అవకాశం లేదని క్లారిటీ రావడంతో వారు సమ్మె ప్రతిపాదన విరమించుకున్నట్లుగా తెలుస్తోంది. మరో వైపు ఇతర ఉద్యోగులు కూడా పోరు బాట పట్టాలని డిసైడయ్యారు. దీంతో వారితో చర్చల కోసం ముగ్గురు అధికారులతో కమిటీని నియమించారు. నవీన్ మిట్టల్, లోకేష్ కుమార్, కృష్ణభాస్కర్ లు ఈ కమిటీలో ఉంటారు. వీరు ఉద్యోగ సంఘం నేతలతో చర్చలు జరుపుతారు. వారి డిమాండ్లు ఏమిటో తెలుసుకుని ప్రభుత్వం ముందు ఉంచుతారు. డిమాండ్లు నెరవేర్చకపోతే సమ్మెకు వెళ్తామంటున్న ఉద్యోగా సంఘాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఉద్యోగ సంఘాల నేతలు ఇక సమరమే అంటున్నారని.. ఇదేదో మనోళ్లేనా, ఇంకెవరైనా అన్నారా అని అనుకున్నానని అన్నారు. హైదరాబాద్‌లో ఓ కార్యక్రమంలో ప్రసంగించిన ఆయన ఉద్యోగ సంఘాల నేతలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వంపై సమరం చేస్తామని ఉద్యోగ సంఘాల నేతలు అంటున్నారని.. . ప్రభుత్వంలో పని చేసే ఉద్యోగులు మూడున్నర లక్షల మంది.. మీరు ప్రకటించిన సమరం 97 శాతం ప్రజల మీదనా అని ప్రశ్నించారు. జీతాలు రానప్పుడు కనీసం నోరు విప్పారా?.. ఇప్పుడు జీతాలు రావడం లేదని ఉద్యోగులు అడగకుండానే వేశాం కదా అని ప్రశ్నించారు. గతంలో బెనిఫిట్స్ ఇవ్వకుండా ఉండేందుకు రిటైర్‌మెంట్ ఏజ్ పెంచారు.. మీరు దాచుకున్న సొమ్ము, బెనిఫిట్స్ రూ.9 వేల కోట్లు పెండింగ్ పెట్టారు.. ప్రజలు కష్టాల్లో ఉంటే సహకరించాల్సిన ఉద్యోగ సంఘాలు సమరం అంటున్నాయి.. మీకు జీతాలు ఇస్తున్న ప్రజలే మాకు ఉద్యోగాలు ఇచ్చారు.. సమస్య ఉంటే చర్చకు రండి, చర్చిద్దాం.. ప్రజల మీద యుద్ధం చేసిన వాళ్లు ఎవరూ బాగుపడలేదు.. ప్రజల మీద యుద్ధం చేస్తారా?.. రాజకీయ నాయకుల చేతిలో పావులుగా మారకండి, ప్రజల గుండెల్లో చురకత్తులు పొడవకండి అని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు.

## సోలార్ విద్యుత్ మాకు కుదించకండి..



**ఢిల్లీ :** పీఎం కుసుమ్ పథకం కింద తెలంగాణతో కుదుర్చుకున్న 4వేల మెగావాట్ల విద్యుత్ ఒప్పందాన్ని కొనసాగించాలని కేంద్రమంత్రి ప్రహ్లద్ జోషిని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కోరారు. ఈ మేరకు ఆయన ఢిల్లీలో కేంద్రమంత్రితో ప్రహ్లాద్ జోషితో భేటీ అయ్యారు. ఈ బేటీలో ప్రధానంగా సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను భట్టి విక్రమార్క కేంద్రమంత్రికి వివరించారు. అందుకే సోలార్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం సహకరించాలని, గతంలో కుదుర్చుకున్న 4వేల మెగావాట్ల విద్యుత్ ఒప్పందాన్ని కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఇరువురి సమావేశం అనంతరం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. 'సోలార్ పవర్ విషయంలో కేంద్రం నూతన పాలసీ తీసుకువచ్చాక తెలంగాణ ప్రత్యేక దృష్టి సారించింది. 4 వేల మెగావాట్లతో సోలార్ పవర్‌లో భాగంగా రైతులకు పెద్ద ఎత్తున సోలార్ పంపులు పెట్టించాలని రాష్ట్రం నిర్ణయించింది. అయితే, కేంద్రం.. ముందస్తుగా తెలంగాణతో కుదర్చుకున్న 4వేల మెగావాట్ల సోలార్ విద్యుత్‌ను వెయ్యి మెగావాట్ల కుదించినట్లు సమాచారం అందింది. సోలార్ విద్యుత్‌ను కుదించొద్దని..గతంలో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం తెలంగాణకు సోలార్ విద్యుత్ కేటాయింపులు జరిగేలా చూడాలని కేంద్రాన్ని కోరినట్లు చెప్పారు.

## సీఎం రేవంత్‌రెడ్డి మాటలతో తెలంగాణ పరువు పోయింది

-మొదటిపేజీ తరువాయి

భయపడుతున్నారని బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి మాటలతో తెలంగాణ పరువు పోయిందని విమర్శించారు. చెప్పులు ఎత్తుకుపోవడం కాంగ్రెస్ కల్చర్ అని షాకింగ్ కామెంట్స్ చేశారు. సీఎం మాట్లాడాల్సిన మాటలేనా ఇవి అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా చేతులు ఎత్తేస్తావా అని నిలదీశారు. కేసీఆర్ అప్పులు చేసిండని ఎన్నికల్లో చెప్పలేదా.. అప్పులు ఉన్నాయని తెలిసి హామీలు ఎందుకు ఇచ్చావని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలు, మంత్రులను వదిలిపెట్టమని హెచ్చరించారు. ప్రజలతో కలిసి వారిని నిలదీస్తామని బండి సంజయ్ కుమార్ వార్నింగ్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా అర్హుడు కాదని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. తక్షణమే ఆర్టీసీ కార్మికులకు, తెలంగాణ సమాజానికి సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేదా నైతిక బాధ్యత వహించి ఆర్టీసీ ఉద్యోగులకు డీఏ ఇవ్వాలని కోరారు. ఏబీఎన్‌తో ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఛీ కొట్టడానికి పదేళ్లు పడితే రేవంత్ ప్రభుత్వానికి కేవలం పదినెలలు మాత్రమే పట్టిందని ఎంపీ ఈటెల రాజేందర్ విమర్శలు చేశారు. నిజాం నవాబు కాలం నుంచి తెలంగాణ గొప్ప రాష్ట్రమని అన్నారు. పరిపాలించే సత్తా లేక కో ఆర్డినేషన్ సరిగా లేక ఇష్టం వచ్చినట్లుగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడితే ప్రజలు క్షమించరని హెచ్చరించారు. తెలంగాణ తొలి ఆర్థిక శాఖ మంత్రిగా తాను చెబుతున్నానని... ముమ్మాటికీ తెలంగాణ ధనిక రాష్ట్రమేనని ఉద్ఘాటించారు. రేవంత్‌రెడ్డికి చేతకాక ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారని ఎంపీ ఈటెల రాజేందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## హైదరాబాద్‌లో 439 ఎకరాల్లో కొత్త ఐటీ పార్క్

-మొదటిపేజీ తరువాయి

సరిహద్దులు, చిత్రాలు, సంబంధిత సమాచారం అందులో పొందుపరిచారు.

**ఆ రెండు కారణాలతో**

ప్రతిపాదిత ఐటీపార్క్‌కు గోపన్‌పల్లి-తెల్లాపూర్ అవుటర్ రింగ్ రోడ్డు, గోపన్‌పల్లి విప్రో సంస్థ, తెల్లాపూర్‌లు సమాన దూరంలో ఉన్నాయి. గోపన్‌పల్లి పైవంతెనకు సుమారు కిలోమీటర్ దూరంలో సంబంధిత భూములున్నాయి. 20 ఏళ్ల క్రితమే గోపన్‌పల్లి పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ భూముల వివరాలు సేకరించారు. గోపన్‌పల్లి, గోపన్‌పల్లి తండా, వట్టినాగులపల్లి పరిసరాల్లో ఐటీ సంస్థల కార్యకలాపాలు వపరీతంగా పెరిగాయి. అమెరికన్ కాన్సులేట్ కార్యాలయం ప్రారంభమవుతుంది. ఈ రెండు కారణాలతో ఈ భూములు తెరపైకి వచ్చాయి. గచ్చిబౌలి, గోపన్‌పల్లి ప్రాంతాల్లో రెండు ఐటీపార్కులు ఏర్పాటు చేస్తే ఐటీ, ఐటీయేతర సంస్థల కార్యకలాపాలు భారీగా పెరగనున్నాయన్న అంచనాతో ఉన్నతాధికారులు వీటిపై దృష్టి సారించారు.

**భారీగా ఐటీ సంస్థలు వచ్చే అవకాశం**

గచ్చిబౌలి, నానక్‌రామ్గూడ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, వట్టినాగులపల్లి, కోకాపేట, పుప్పాలగూడ ప్రాంతాల్లో ఐటీ సంస్థలు, గేటెడ్ కమ్యూనిటీలు గత మూడేళ్లుగా అనూహ్యంగా పెరిగాయి. గోపన్‌పల్లిలో ఏర్పాటు చేసే పార్క్‌లో భారీగా ఐటీ సంస్థలు వచ్చే అవకాశముంది. రెవెన్యూ అధికారులు 439.15 ఎకరాల్లో మరోసారి సర్వేచేసి హద్దులు నిర్ణయిస్తే ఐటీ పార్క్ నోటిఫికేషన్, ఇతర పనులు మొదలుకానున్నాయి. ఈ నోటిఫికేషన్ పాతదని హైకోర్టు ఆదేశాల మేరకు నిషేధిత భూముల వివరాలను ప్రభుత్వానికి పంపే క్రమంలోనే, ఈ ఐటీ పార్కుకు ప్రతిపాదిత భూములను కలెక్టర్ కార్యాలయానికి కూడా సమర్పించామని తహసీల్దార్ కె.వెంకారెడ్డి వివరించారు.

# ఓవైపు గర్జిస్తున్న మేఘం.. మరోవైపు కంపిస్తున్న భూమి

**హైదరాబాద్ :** తెలంగాణలో రోజున ఆందోళనకర వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. ఓవైపు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మేఘుడు గర్జిస్తుండగా.. మరోవైపు భూమి కంపిస్తూ జనాలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. మధ్యాహ్నం వరకు భానుడు నిప్పుల వర్షం కురించగా.. సాయంత్రం సమయంలో ఇక ఇప్పుడు నా వంతు అన్నట్టుగా ఈదురుగాలులను వెంటేసుకుని వరుణుడు ఎంట్రీ ఇచ్చాడు. ఉరుములు మెరుపులతో వరుణుడికి మేఘుడు గట్టిగానే ఎలివేషన్ ఇచ్చాడు. అంతేనా.. భానుడు నిప్పుల వర్షం కురిస్తుంటే.. నేను కేవలం వాన కురిపిస్తే ఎలా అనుకున్నాడో ఏమో.. వడగండ్ల వానతో విరుచుకుపడ్డాడు వరుణుడు. ఇదే సమయంలో రాష్ట్రంలోని ఆయా ప్రాంతాల్లో భూప్రకంపనలు జనాలను మరింత భయాందోళనలకు గురి చేశాడు. భూప్రకంపనలతో ప్రజలు ప్రాణభయంతో పరుగులు తీశారుహైదరాబాద్ నగరంతో పాటు కరీంనగర్, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. ముఖ్యంగా కరీంనగర్ నగరంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో సుమారు 3 గంటల ప్రాంతంలో ఈదురుగాలులతో మొదలైన వర్షం.. మెల్లగా ఉరుములు మెరుపులతో కూడిన వడగండ్లుగా మారి బీభత్సం సృష్టించింది. గంటల తరబడి వర్షం కురుస్తూనే ఉండటంతో.. జనాలు తీవ్ర ఇబ్బంది పడ్డారు. వర్షానికి తోడు బలమైన ఈదురుగాలులు వీయటంతో గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఆగిపోయింది. అక్కడక్కడ పిడుగులు కూడా పడినట్టు సమాచారం. అటు వర్షం తగ్గక.. ఇటు కరెంట్ లేక.. జనాలు ఇక్కట్లు పడ్డారు. కుమురం భీం జిల్లా కేంద్రంలోనూ భారీ వర్షం కురిసింది. ఇక.. హైదరాబాద్‌లో వాతావరణం అనూహ్యంగా మారిపోయింది. మధ్యాహ్నం భగభగమండిన ఎండ ఒక్కసారిగా చల్లబడి, ఆకాశం నల్లగా కమ్ముకుంది. ఆ తర్వాత మిన్ను విరిగి మీద పడ్డట్టుగా భీకరమైన ఉరుములు, మెరుపులతో వర్షం మొదలైంది. సికింద్రాబాద్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అబిడ్స్, కోఠి, బషీర్ బాగ్, పంజాగుట్ట, ఎమ్మెల్యే కాలనీ, కృష్ణానగర్ తదితర ప్రాంతాల్లో వర్షం దంచికొట్టింది. కుండపోత వర్షం కురవడంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి.



సరిగ్గా ఆఫీసుల నుంచి ఉద్యోగులు ఇళ్లకు వెళ్లే సమయం కావటంతో.. తీవ్రంగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో కుండపోత వర్షంతో ఉక్కిరిబిక్కిరి కాగా.. ఇదే నగరంలో మరికొన్ని ప్రాంతాల్లో చినుకు కూడా రాలకపోవటం గమనార్హం. హైదరాబాద్‌లో ఉప్పల్ స్టేడియంలో సన్ రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్ జరుగుతుండగా.. ఆ మ్యాచ్‌కు వర్షం ఎలాంటి ఆటంకం కలిగించకపోవటం ఆశ్చర్యకరం. ఆ ప్రాంతంలో చినుకు కూడా పడకపోవటం విచిత్రమే. కాసేపటికి మళ్లీ అక్కడ కూడా వర్షం అందుకుందనుకోండి. అయితే.. వాతావరణం ఒక్కసారిగా చల్లబడి వర్షం కురుస్తుండగా.. ఉత్తర తెలంగాణలో మరో భయం వెంటాడింది. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో భూమి స్వల్పంగా కంపించింది. కరీంనగర్, వేములవాడ, సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి, సుల్తానాబాద్, మంచిర్యాల జిల్లాలతో పాటు నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్, కడెం మండలాల్లో దాదాపు 10 సెకన్ల పాటు భూమి కంపించడంతో ప్రజలు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 3.8గా నమోదైనట్లు తెలుస్తోంది. ఒక్కసారిగా భూప్రకంపనలు రావడంతో ప్రజలు తమ ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. స్థానికులు చెబుతున్న దాని ప్రకారం రెండుసార్లు భూమి కంపించిన అనుభూతి కలిగింది. వర్షం చల్లదనాన్నిస్తే, భూమి కంపించడంతో ప్రజల్లో భయం నెలకొంది. ఈ రెండు అనూహ్య పరిణామాలతో సోమవారం రాత్రి హైదరాబాద్, ఉత్తర తెలంగాణ ప్రాంతాల్లో విచిత్రమైన వాతావరణం నెలకొంది.

## మారిన ఆరు కులాల పేర్లు..

**హైదరాబాద్ :** తెలంగాణలోని బీసీ వర్గాల్లోని ఆరు కులాల పేర్లు త్వరలో మారనున్నాయి. కొన్నేళ్లుగా తమ కులాల పేర్లను దుర్వినియోగం చేస్తున్నారని, సినిమాల్లోనూ రాజకీయాల్లోనూ అభ్యంతరకరంగా వాడుతున్నారని ఆయా కులాల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారి డిమాండ్‌కు స్పందించిన తెలంగాణ బీసీ కమిషన్ పేరు మార్పునకు అంగీకరించింది. కొన్ని కులాల పేర్లను తిట్టు పదాలుగా వాడుతున్నారు. రాజకీయ నేతలు తమ ప్రసంగాల్లో, సినిమాల్లో అభ్యంతరకరరీతిలో ఉపయోగిస్తున్నారు. దీనిపై ఆయా కులాల వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ కులాలను అవమానిస్తున్నారని, ఆత్మాభిమానాన్ని దెబ్బతీస్తున్నారని మండిపడుతున్నారు. చులకన భావంతో తిట్లకు ఉపయోగిస్తున్న తమ కులాల పేర్లు మార్చాలని కోరుతూ కొన్ని కులాల ప్రతినిధులు ఏళ్లుగా పోరాడుతున్నారు. ఈ మేరకు వారు బీసీ కమిషన్‌కు విజ్ఞప్తులు కూడా చేశారు. ఈ నేపథ్యంలో బీసీ జాబితాలోని ఎనిమిది కులాల పేర్లు మార్చాలని, కొన్ని పర్యాయపదాలు జోడించాలని వచ్చిన ప్రతిపాదనలపై తెలంగాణ బీసీ కమిషన్ గతంలోనే ప్రజల నుండి అభ్యంతరాలు కోరింది. ఈ మేరకు ఒక నోటిఫికేషన్‌ను సైతం జారీ చేసింది. కొన్ని కులాల పేర్లను సమాజంలో చులకనగా ఉపయోగిస్తున్నారని.. వాటిని మార్చాలని బీసీ కమిషన్ నిర్వహించిన బహిరంగ విచారణలో తేలింది. పలువురు తమ అభ్యర్థనలను బీసీ కమిషన్ కార్యాలయంలో కూడా విన్నవించారు. కుల సంఘాల ప్రతినిధులతో బీసీ కమిషన్ ఇప్పటికే ప్రాథమిక చర్చలు జరిపింది. పేరు మార్పులపై ఎవరికైనా అభ్యంతరాలున్నా లేదా ఇతర పర్యాయపదాలు సూచించాలనుకున్నా తెలియజేయవచ్చని కమిషన్ కోరింది. దొమ్మర, పిచ్చగుంట్ల, తమ్మలి, రజక, బుడబుక్కల, కుమ్మర, చిప్పోళ్లు, వీరముష్ఠి కులాల మార్పు కోసం వినతులు వచ్చాయి. వచ్చిన అభ్యంతరాలు, సూచనల ఆధారంగా కులాల పేర్ల మార్పునకు చర్యలు తీసుకునేందుకు బీసీ కమిషన్ సిద్ధమైంది. ఆరు కులాల పేర్లు మార్చేందుకు సిద్ధమైంది. దొమ్మర, పిట్చిగుంట్ల, తమ్మాలి, బుడబుక్కల, ఆరె క్షత్రియ, వీరముష్ఠి కులాల పేర్లు మార్చనున్నారు. ఈ మేరకు బీసీ కమిషన్‌కు ప్రతిపాదన రాగా.. త్వరలోనే గెజిట్ నోఫిటికేషన్ విడుదల చేయనున్నారు. కులం పేరు- కొత్త పేరుదొమ్మర కులస్తులు గాంద వంశీయగా, పిచ్చగుంట్ల స్థానంలో వంశరాజ్, తమ్మాలి కులంలో బ్రాహ్మణేతరులు, శూద్రులు పదాల తొలగింపు, బుడబుక్కల స్థానంలో శివ క్షత్రియ ఆరె క్షత్రియ స్థానంలో క్షత్రియ జోషి, వీరముష్ఠి స్థానంలో వీరభద్రీయ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# సినిమాలను వదలని ట్రంప్

**న్యూయార్క్ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన నిర్ణయంతో వార్తల్లో నిలిచారు. విదేశాల్లో చిత్రీకరణ జరిగి అమెరికాలో విడుదలయ్యే సినిమాలపై 100 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ నిర్ణయం హాలీవుడ్ చిత్ర పరిశ్రమను పునరుద్ధరించడంతోపాటు, అమెరికా ఆర్థిక, జాతీయ భద్రతను కాపాడే లక్ష్యంతో తీసుకున్నట్లు ట్రంప్ తెలిపారు. అయితే, ఈ నిర్ణయం అమలు సాధ్యాసాధ్యాలు, హాలీవుడ్‌పై దీని ప్రభావం గురించి చర్చలు ఊపందుకున్నాయి. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫామ్‌లో "అమెరికన్ సినిమా పరిశ్రమ చాలా వేగంగా క్షీణిస్తోంది. ఇతర దేశాలు ఆకర్షణీయమైన పన్ను మినహాయింపులు, ఆర్థిక ప్రోత్సాహకాలతో అమెరికన్ స్టూడియోలను, నిర్మాతలను తమ దేశాలకు ఆకర్షిస్తున్నాయి. ఇది జాతీయ భద్రతకు ముప్పు" అని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, విదేశాల్లో చిత్రీకరణ జరిగిన సినిమాలపై 100 శాతం సుంకాలు విధించాలని యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ (యూఖీ మరియు వాణిజ్య శాఖకు ఆదేశాలు జారీ చేశారు.

ట్రంప్ లక్ష్యం స్పష్టం: అమెరికా గడ్డపై సినిమా చిత్రీకరణను ప్రోత్సహించడం, హాలీవుడ్‌ను మళ్లీ బలోపేతం చేయడం. ఆయన జనవరిలో మెల్ గిబ్సన్, సిల్వెస్టర్ స్టాలోన్, జాన్ వోయిట్‌లను హాలీవుడ్‌కు "స్పెషల్ అంబాసిడర్స్"గా నియమించి, పరిశ్రమను పునరుద్ధరించేందుకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారుకొన్నేళ్లుగా కెనడా, యూకే, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, హంగేరీ వంటి దేశాలు ఆకర్షణీయమైన పన్ను రాయితీలు, ఆర్థిక సహాయంతో అమెరికన్ చిత్ర నిర్మాణ సంస్థలను ఆకర్షిస్తున్నాయి. ఉదాహరణకు, "అవతార్", "మిషన్ ఇంపాసిబుల్", "జేమ్స్ బాండ్" వంటి హాలీవుడ్ ఫ్రాంచైజీలు విదేశాల్లో చిత్రీకరణ జరుపుకుంటున్నాయి. ఈ దేశాలు తక్కువ శ్రమ ఖర్చులు, ఆర్థిక ప్రోత్సాహకాలతో నిర్మాణ బడ్జెట్‌ను తగ్గించే అవకాశం కల్పిస్తున్నాయి. లాస్ ఏంజిల్స్‌లో సినిమా నిర్మాణం గత దశాబ్దంలో సుమారు 40% తగ్గిందని ఫిల్మ్‌ఎల్ఏ నివేదిక తెలిపింది. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు కాలిఫోర్నియా గవర్నర్ గావిన్ న్యూసమ్ భారీ పన్ను రాయితీల పథకాన్ని ప్రతిపాదించారు. అయినప్పటికీ, విదేశీ ప్రోత్సాహకాల ప్రభావం హాలీవుడ్‌ను విదేశాలకు ఆకర్షిస్తూనే ఉందిసినిమాలు భౌతిక వస్తువు లాగా కాకుండా, మేధో సంపత్తిగా గుర్తించబడే సేవలపై సుంకాలు విధించడం సాంకేతికంగా సంక్లిష్టమైన అంశం. ప్రస్తుతం సేవలపై సుంకాలు విధించే నియమం లేదు, మరియు 2026 వరకు డిజిటల్ వస్తువులపై వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ నిషేధం ఉంది. అంతేకాక, చాలా హాలీవుడ్ చిత్రాలు అమెరికాలో కొంత భాగం, విదేశాల్లో కొంత భాగం చిత్రీకరణ జరుపుకుంటాయి. ఈ పరిస్థితిలో ఏ సినిమాపై సుంకం విధించాలి, ఎలా అమలు చేయాలి అనే విషయంలో స్పష్టత లేదుఅంతేకాక, ఈ సుంకాలు విధించడం వల్ల ఇతర దేశాలు ప్రతీకార చర్యలకు దిగే అవకాశం ఉంది. ఉదాహరణకు, చైనా ఇప్పటికే హాలీవుడ్ చిత్రాల విడుదలపై పరిమితులు విధించింది. ఇతర దేశాలు కూడా అమెరికన్ చిత్రాలపై సుంకాలు విధిస్తే, అంతర్జాతీయ బాక్సాఫీస్ ఆదాయం తగ్గే ప్రమాదం ఉంది, ఇది హాలీవుడ్ స్టూడియోలకు పెద్ద దెబ్బ.ట్రంప్ నిర్ణయం హాలీవుడ్‌ను బలోపేతం చేయడానికి బదులు, నష్టం కలిగించే అవకాశం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. డిస్నీ, పారామౌంట్, వార్నర్ బ్రోస్ వంటి స్టూడియోలు కరోనా మహమ్మారి, 2023 హాలీవుడ్ సమ్మెల దెబ్బ నుంచి ఇంకా పూర్తిగా కోలుకోలేదు. అంతర్జాతీయ చిత్రీకరణ స్థలాలు తక్కువ ఖర్చుతో నాణ్యమైన నిర్మాణాన్ని అందిస్తాయి, ఇది స్టూడియోలకు ఆర్థికంగా లాభదాయకం. ఉదాహరణకు, "అవతార్: ఫైర్ అండ్ యాష్" న్యూజిలాండ్‌లో, "అవెంజర్స్: డూమ్స్‌డే" లండన్‌లో చిత్రీకరణ జరుపుకుంటున్నాయి. ఈ చిత్రాలపై సుంకాలు విధిస్తే, నిర్మాణ ఖర్చులు పెరిగి, టికెట్ ధరలు పెరిగే అవకాశం ఉంది, ఇది ప్రేక్షకులపై భారం పడుతుంది.

ట్రంప్ విదేశీ చిత్రాలను "ప్రచారం"గా, "జాతీయ భద్రతకు ముప్పు"గా పేర్కొనడం చర్చనీయాంశంగా మారింది. విదేశీ చిత్రాలు సాంస్కృతిక ప్రభావాన్ని చూపుతాయని, అమెరికన్ విలువలను బలహీనపరుస్తాయని ఆయన వాదిస్తున్నారు. అయితే, అమెరికన్ సినిమాలు ప్రపంచవ్యాప్తంగా సాంస్కృతిక ఆధిపత్యాన్ని కలిగి ఉన్నాయని, హాలీవుడ్ ప్రపంచ మార్కెట్‌లో ఆధిపత్యం వహిస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు. 2024లో హాలీవుడ్ స్టూడియోలు ప్రపంచవ్యాప్తంగా వి30 బిలియన్ల ఆదాయాన్ని ఆర్జించాయి. సెంటర్ ఫర్ స్ట్రాటెజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్‌కు చెందిన విలియం రీన్ష్, ఈ వాదనను "అసమంజసం"గా అభివర్ణించారు. సినిమాలను జాతీయ భద్రతతో ముడిపెట్టడం న్యాయపరంగా సమర్థించడం కష్టమని ఆయన అభిప్రాయపడ్డారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.

# పేదవారికి కడుపునిండా సన్న బియ్యంతో భోజనం...

**సన్నం బియ్యం లబ్ధిదారుల ఇంట్లో భోజనం...**
**ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**





కోరుట్ల మే 06 (ఉదయం ప్రతినిధి) రాష్ట్రంలోని ప్రతి నిరుపేదలు సన్న బియ్యంతో కడుపు నిండా అన్నం తినాలన్న లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన నేపథ్యంలో జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలోనీ సన్నం బియ్యం లబ్ధిదారులు గాదం అశోక్ - భార్గవి ఇంటిలో మంగళవారం వారి కుటుంబ సభ్యులతో కలిసి స్వయంగా సహపంక్తి భోజనం చేసి ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లబ్ధిదారుడి కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు సన్నబియ్యం ఎలా ఉన్నాయంటూ కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్న ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దొడ్డు బియ్యం పంపిణీ చేసినప్పుడు అసలు వాటిని తీసుకునేందుకే ఆసక్తి చూపేవాళ్లం కాదని ఇప్పుడు సన్నబియ్యం ఇవ్వడంతో కుటుంబానికి ఉపయోగంగా ఉంటుందని సంతోషం వ్యక్తం చేశారు ఈకార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో పాటు మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ రెడ్డి భీమావరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి పలువురు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బిజెపి పార్టీ పై అసభ్యకరంగా కామెంట్ చేసిన వ్యక్తి...

**అట్టి వ్యక్తిపై చర్యలు తీసుకోవాలంటూ కథలాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు...**
**భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి**
**భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపేల్లి గోపాల్ రెడ్డి**




కోరుట్ల మే 06 (ఉదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన కార్యక్రమం భారతదేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్ జాతీయులను వెంటనే దేశం నుండి పంపించాలని కోరుతూ మండల తహసిల్దార్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది కార్యక్రమం అనంతరం భారతీయ జనతా పార్టీ కార్యకర్త ఇట్టి విషయాన్ని ఫేస్ బుక్ లో పోస్ట్ చేయడం జరిగింది దీనికి కౌంటర్ పోస్టుగా కథలాపూర్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన వ్యక్తి భారతీయ జనతా పార్టీపై అసభ్యకరంగా కామెంట్ చేశారు ఇట్టి విషయమై మంగళవారం కథలాపూర్ పోలీస్ స్టేషన్లో ఆ వ్యక్తిపై ఫిర్యాదు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపేల్లి గోపాల్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు కంటే సత్యనారాయణ ఎడమల వినోద్ రెడ్డి గాంధారి శ్రీనివాస్ బద్రి సత్యం కాసోజు ప్రతాప్ జిల్లా కౌన్సిల్ సభ్యులు కథలాపూర్ మహేష్ యాటకర్ల అశోక్ జెడ్ మహేష్ జీవన్ రెడ్డి గంగాధర్ శ్రీకర్ మహేష్ ప్రమోద్ రాజేష్ మహేష్ మహేష్ భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువ మోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# తనిఖీలు.. జరిమానాలు

**కోరుట్ల మున్సిపాలిటీలో ప్లాస్టిక్ వాడితే చట్టపరంగా చర్యలు...**



కోరుట్ల మే 06 (ఉదయం ప్రతినిధి) కోరుట్ల మున్సిపల్ కమీషనర్ ఎ మారుతి ప్రసాద్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని కిరాణా షాపులు ప్లాస్టిక్ ఏజెన్సీ లలో నిషేధిత ప్లాస్టిక్ వాడకంపై మున్సిపల్ అధికారులు మంగళవారం తనిఖీ చేపట్టారు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడుతున్న ప్లాస్టిక్ ఏజెన్సీలు కిరాణా షాపులను అకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగల్ యూస్ ప్లాస్టిక్ ను స్వాధీనం పరుచుకొని సుమారుగా 4 వేల రూపాయలు జరిమానా విధించడంతో పాటు బట్ట సంచులు వాడాలని తెలిపారు అనంతరం మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తి స్థాయిలో పట్టణంలో నిషేదించాలని లేని యెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుందని ట్రేడ్ లైసెన్స్ లేని వారు తొందర తీసుకోవాలని తెలిపారు వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి పొడి హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు లేనిచో ఎస్ డబ్ల్యు ఎం-2019 చట్టం ప్రకారం జరిమానా విధించబడునన్నారు ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్ర ప్రసాద్ బాలే అశోక్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి మహేష్ మున్సిపల్ సిబ్బంది హేమంత్ రాజు జవాన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# పసుల వసంత కు ప్రభుత్వ రాయితీలు కల్పిస్తాం...

**జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**
**జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**
**జిల్లా కలెక్టర్ ఎస్పీ తో వసంత విషయాన్ని చర్చించిన జువ్వాడి నర్సింగరావు**



కోరుట్ల మే 06 (ఉదయం ప్రతినిధి) చత్తీస్గడ్ కంకెర్ జిల్లా బస్తార్ డివిజన్ ఏరియా కమిటీ మావోయిస్టు కార్యదర్శి గాంబల్ అలియాస్ మమత అలియాస్ వసంత అక్కడి సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ కళ్యాణ్ సమక్షంలో గత కొద్ది రోజుల క్రితం అక్కడి ప్రభుత్వ ప్రకటన మేరకు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిశారు అక్కడ తనకు ఎలాంటి సంబంధాలు కానీ ఇల్లు కూడా లేక పోవడంతో చత్తీస్గడ్ కంకెర్ జిల్లా జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ కళ్యాణ్ తన స్వస్థలం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ అంబేద్కర్ నగర్ లో నివాసం ఉంటున్న తన బంధువుల సమాచారం అందజేయగా వారు అక్కడి వెళ్లి ఎస్పీ తో మాట్లాడి కోరుట్ల తీసుకు రావడం జరిగింది ఇట్టి విషయాన్ని తన అక్క కుమారుడు పసుల కృష్ణ ప్రసాద్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగ్ రావు ను ఆశ్రయించగా మంగళవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ జిల్లా సుపరెండేంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ల వద్దకు వసంత ను తీసుకెళ్లి తన లొంగుబాటు గురించి వివరించి వసంత జీవనోపాధి తన కుమార్తె కు తగు ప్రభుత్వ ఉద్యోగం ఇందిరమ్మ ఇండ్లలో అవకాశం గురించి చర్చించి తప్పకుండా వసంత కు జీవనోపాధి తన కుమార్తె కు తగు ప్రభుత్వ ఉద్యోగం ఇందిరమ్మ ఇండ్లలో అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు ఈకార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనీల్ బలిజ రాజరెడ్డి పసుల కృష్ణ ప్రసాద్ పేట భాస్కర్ జిందం లక్ష్మీ నారాయణ జెట్టి లక్ష్మణ్ దర్శనాల రాజు వసంత కుటుంబ సభ్యులు వుయ్యాల నర్సయ్య శోభన్ పసుల హరీష్ తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ..

**ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



కోరుట్ల మే 06 (ఉదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం కోరుట్ల పట్టణానికి చెందిన 7 లక్షల 30 వేల రూపాయల విలువ గల 22 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులతో పాటు కోరుట్ల మండలానికి చెందిన 4 లక్షల 53 వేల రూపాయల విలువ గల 16 ముఖ్యమంత్రి సహా నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ కోరుట్ల మాజీ మండల పరిషత్ అధ్యక్షులు తోట నారాయణ పలువురు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన...
# ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



మేట్ పల్లి మే 06 (ఉదయం విలేఖరి) మెట్పల్లి మండలం వెల్లుల్ల గ్రామంలో గల వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం కోరుట్ల నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సందర్శించారు ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యేకు అక్కడే సమస్యలను విన్నవించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రాల్లో కన్నీసత్య కొరత తో పాటు లేబర్ సమస్య చాలా ఉందన్నారు ప్రభుత్వం అధికారులు రైతులకు సమస్యలు లేకుండా ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయాలని అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత డి సి ఓ మనోజ్ కి తెలిపారు ఈ కార్యక్రమంలో మెట్పల్లి మాజీ మండల పరిషత్ అధ్యక్షులు మారు సాయిరెడ్డి కోరుట్ల మండల భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు చీటీ వెంకట్రావు పలువురు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కలెక్టర్ ను కలిసిన మావోయిస్టు అగ్రనేత...
# జీవనోపాధి కోసం తగిన సహాయాన్ని అందించండి...

**విద్యా ప్రాతినిధ్యం ద్వారా తనకు కుమార్తెకు ప్రభుత్వ ఉద్యోగ అవకాశం కల్పించండి...**
**జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ కు విజ్ఞప్తి చేసిన వసంత**



జగిత్యాల మే 06 (ఉదయం ప్రతినిధి) చత్తీస్‌గఢ్ రాష్ట్రం కంకెర్ జిల్లా బస్తార్ డివిజన్ ఏరియాలో మావోయిస్టు కార్యదర్శిగా విధులు నిర్వహించిన గాంబల్ అలియాస్ మమత అలియాస్ వసంతక్క ఇటీవల మావోయిస్టు మార్గాన్ని విడిచిపెట్టి సామాన్య జీవితంలోకి తిరిగి వచ్చారు స్వస్థలమైన కోరుట్లకు వచ్చి జనజీవన స్రవంతిలో భాగమవాలని సంకల్పించడమే గాక కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగ్ రావుని ఆశ్రయించారు ఈ సందర్భంగా వసంతక్క జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ని కలిసి తాను జీవనోపాధి కోసం తగిన సహాయాన్ని అందించాలని అలాగే తన కుమార్తెకు విద్యా ప్రాతినిధ్యం ద్వారా తగిన ప్రభుత్వ ఉద్యోగ అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు అదేవిధంగా తనకు ఇందిరమ్మ ఇల్లు ద్వారా స్థిర నివాస సదుపాయం కల్పించాలని కూడా కోరారు

# కాటమయ్య రక్షా కిట్స్ పంపిణీ...

**ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



మేట్ పల్లి మే 06 (ఉదయం విలేఖరి) మెట్పల్లి మండలం ఆత్మకూరు గ్రామంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాటమయ్య రక్షణా కిట్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ సందర్భంగా 63 మంది శిక్షణ పొందిన కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్స్ ను పంపిణీ చేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యంత ప్రమాదకర ప్రాణాలను పణంగా పెట్టి కళ్ళు తీయడం గొప్ప విషయం అన్నారు ఈ రక్ష కవచాలను ప్రతి కల్లుగీత కార్మికుడు కచ్చితంగా ఉపయోగించుకోవాలని సూచించారు గీతా కార్మికుల భద్రత కోసం దేశ అత్యున్నత పరిశోధన కేంద్రంలో పరీక్షించిన తర్వాతే ఈ రక్షా కిట్స్ అందజేయడం జరుగుతుందన్నారు కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వినోద్ రాథోడ్ జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సునీత గౌడ సంఘాల అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు అధికారులు నాయకులు కార్యకర్తలు కల్లుగీతా కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# అగ్ని వీర్ ఎంపికైన జగిత్యాల జిల్లా వాసి మనోహర్

**ఎమ్మెల్యే సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మనోహర్**
**మనోహర్ ను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల మే 06 (ఉదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ మండలం హబ్సిపూర్ గ్రామానికి చెందిన రామడుగు గంగాధర్ కుమారుడు రామడుగు మనోహర్ ఇటీవల నిర్వహించిన ఆర్మీ ఉద్యోగం అగ్ని వీర్ కు ఎంపికై జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవగా మనోహర్ ను అభినందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తోపాటు మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు


# జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం...

**జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**



జగిత్యాల మే 06 (ఉదయం ప్రతినిధి) మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లాలోని చొప్పదండి వేములవాడ కోరుట్ల నియోజకవర్గంలో గల మండలాల యందు గ్రామాల వారిగా ఇందిరమ్మ గృహంలో అర్హత కలిగిన దరఖాస్తుదారులను గృహాల మంజూరి గురించి వెరిఫికేషన్ త్వరగా ఎంపిక చేయుటకు నియోజకవర్గ ప్రత్యేక అధికారులను సంబంధించి మండల అధికారులు సూచించారు ప్రభుత్వ నిబంధనల మేరకు గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలు సూచించిన అర్హులైన దరఖాస్తులు దారులను విచారించవలసిందిగా ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి అనర్హులకు తావు లేకుండా గుర్తించి ప్రతిపాదనలు పంపించాలని తెలిపారు ఈకార్యక్రమంలో మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ కోరుట్ల ఆర్డిఓ జివాకర్ రెడ్డి ప్రాజెక్ట్ డైరెక్టర్ హౌసింగ్ డిఇఇ మండల విచారణ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# దాడికి గురైన మాజీ సర్పంచ్ ను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



జగిత్యాల మే 06 (ఉదయం ప్రతినిధి) జగిత్యాల మండల సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ దమ్మని బాల ముకుందం మంగళవారం ఉదయం గుట్రజ్ పల్లి గ్రామంలో ప్రత్యర్థుల చేతిలో గాయపడి జగిత్యాల ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండగా వారిని పరామర్శించి దాడికి గల కారణాలు తెలుసుకొని ఆరోగ్య పరిస్థితిని సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకొన్న జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ పరామర్శలో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తో పాటు జగిత్యాల మండల కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు తాజా మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ...

**ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



మేట్ పల్లి మే 06 (ఉదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం మెట్పల్లి మండలానికి సంబంధించిన 6 లక్షల 77 వేల 500 రూపాయల విలువగల 23 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులతో పాటు మెట్పల్లి పట్టణానికి చెందిన 3 లక్షల 76 వేల 500 రూపాయల విలువగల 16 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు పలువురు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ కమిషనర్ సిబ్బందిని సన్మానించిన జువ్వాడి నర్సింగరావు



మెట్ పల్లి మే 06 (ఉదయం విలేఖరి) మెట్పల్లి పురపాలక సంఘ కార్యాలయానికి ఇంటి పన్ను వసూలులో రాష్ట్రస్థాయిలో అవార్డు వచ్చిన సంగతి తెలిసింది ఇట్టి విషయమై మంగళవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించేందుకు వెళ్లగా కమిషనర్ టీ మోహన్ జువ్వాడి నర్సింగరావు ను శాలువాతో సత్కరించి పూల బోకెను అందజేశారు అనంతరం ఇంటి పన్ను వసూలులో రాష్ట్రస్థాయిలో అవార్డు సాధించినందుకు మున్సిపల్ కమిషనర్ టి మోహన్ సిబ్బందిని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు శాలువాలతో సత్కరించి అభినందించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తో పాటు మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ జెట్టి లక్ష్మణ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు